PRAJA PRASHNA

# ప్రజాప్రశ్న

RNI : TELTEL/2021/80267

తెలుగు దినపత్రిక

సంపుటి: 6 సంచిక: 88, పేజీలు - 08

ఆదివారం, సెప్టెంబర్ 27, 2026 వెల: 5 రూ/.

హైదరాబాద్ | ప్రజల పక్షాన ప్రశ్నించే పత్రిక | HYDERABAD



**ప్రజలకు / పాఠకులకు ముఖ్య విజ్ఞప్తి**

"ప్రజాప్రశ్న" దినపత్రిక పేరు చెప్పుకొని ఎవరైనా డబ్బులు, విరాళాలు, ప్రకటనల పేరుతో నగదు లేదా ఇతర రూపంలో డిమాండ్ చేస్తే దయచేసి నమ్మవద్దు.

అలాంటి వ్యక్తుల వివరాలను వెంటనే మా దృష్టికి తీసుకురండి. ప్రజల ఫిర్యాదు అందిన వెంటనే సంబంధిత వ్యక్తులపై పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

- ప్రజాప్రశ్న యాజమాన్యం







# మన్మోహన్ సింగ్‌కు భారతరత్న ఇవ్వాలి

## - ప్రధాని మోదీకి సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి

- హైదరాబాద్ ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లో మన్మోహన్ సింగ్ విగ్రహావిష్కరణ
- పీవీ, మన్మోహన్ వల్లే దేశ ఆర్థిక వ్యవస్థ పటిష్టంగా ఉందని వ్యాఖ్య - మౌనాన్ని భాషగా మార్చి గొప్ప పాలన అందించారని ప్రశంస

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** భారతదేశం గర్వించదగ్గ జాతిరత్నం మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ అని, ఆయన స్ఫూర్తిని జెన్‌జీ సహా భావితరాలకు అందించాలన్న సంకల్పంతోనే విగ్రహాన్ని ఏర్పాటు చేశామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. శనివారం మన్మోహన్ సింగ్ జయంతి సందర్భంగా హైదరాబాద్ గచ్చిబౌలి ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లోని విప్రో సర్కిల్‌లో ఏర్పాటు చేసిన ఆయన కాంస్య విగ్రహాన్ని సీఎం ఆవిష్కరించి పుష్పాంజలి ఘటించారు. ముఖ్యమంత్రిగా ఈ విగ్రహాన్ని ఆవిష్కరించడం తనకు గర్వకారణమని చెప్పారు. మారుమూల గ్రామం నుంచి ఆక్స్‌ఫర్డ్ వర్సిటీ వరకు చదువుకున్న మన్మోహన్ సింగ్.. తన విజ్ఞానాన్ని దేశానికే అంకితం చేశారని కొనియాడారు. రిజర్వ్ బ్యాంక్ గవర్నర్‌గా, ఆర్థిక మంత్రిగా, ప్రధానిగా తాను చేపట్టిన అన్ని పదవులకు ఆయన వన్నె తెచ్చారని ప్రశంసించారు. 1991లో నాటి ప్రధాని పీవీ నరసింహారావు హయాంలో ఆర్థిక మంత్రిగా ఎన్నో సరళీకృత విధానాలు తీసుకొచ్చి దేశాన్ని సంక్షోభం నుంచి గట్టెక్కించారని గుర్తుచేశారు. లిబరలైజేషన్, ప్రైవేటైజేషన్, గ్లోబలైజేషన్ విధానాలు తెచ్చిన గొప్ప వ్యక్తి మన్మోహన్ సింగ్ అని, దేశ ఆర్థిక వ్యవస్థలో కీలకమైన సంస్థలు సేవలు అందిస్తున్న ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లో ఆయన విగ్రహం పెట్టడం ఎంతో



సముచితమని పేర్కొన్నారు.

హైదరాబాద్ సంస్థానాన్ని భారత్‌లో విలీనం చేసి స్వాతంత్ర్యం అందించిన ఘనత తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ, సర్దార్ వల్లభాయ్ పటేల్‌కు దక్కితే.. దశాబ్దాల తెలంగాణ కలను సాకారం చేసిన ఘనత సోనియా గాంధీ, నాటి ప్రధాని

2లో..

# మా మధ్య ఎలాంటి విభేదాలు లేవు

## - ప్రెస్ మీట్, గ్రూప్ ఫొటోతో చెక్ పెట్టిన ఈసీ

- ఈసీలో విభేదాల వార్తలను ఖండించిన పూర్తిస్థాయి కమిషన్
- నిర్ణయాలన్నీ ఏకగ్రీవమేనని స్పష్టం చేసిన ముగ్గురు కమిషనర్లు
- ఈసీఐనెట్ పోర్టల్‌పై సమీక్షకు ప్రత్యేక కమిటీ ఏర్పాటు




న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియకి సంబంధించిన నిర్ణయాలు, ఉత్తర్వులపై తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం చేశారంటూ వస్తున్న కథనాల నడుమ శనివారం 'నిర్వచన్ సదన్'లో ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్, ఎన్నికల కమిషనర్లు సుఖ్‌బీర్ సింగ్ సంధు, వివేక్ జోషి సమావేశమయ్యారు. ఈ భేటీ అనంతరం, ఎస్ఐఆర్ ప్రక్రియపై, కమిషన్ ఆంతరంగిక నిర్వహణపై ఎన్నికల కమిషన్ కొన్ని నిర్ణయాలను ప్రకటించింది. అలాగే క్యాబినెట్ కార్యదర్శికి సంధు, జోషి రాసిన లేఖపై తమ వైఖరిని స్పష్టం చేసింది.దేశవ్యాప్తంగా చేపట్టిన ఎస్ఐఆర్ సహా దీనికి సంబంధించిన అన్ని నిర్ణయాలూ ఏకగ్రీవంగా ఆమోదించినవేనని వెల్లడించింది. అలాగే, వ్యత్యాసాల

2లో..

# ఖైరతాబాద్ ఉప ఎన్నికలో పోటీ చేస్తాం

## కాంగ్రెస్‌పై కవిత సంచలన కామెంట్స్

- ఖైరతాబాద్ ఉప ఎన్నికలో తమ అభ్యర్థిని దింపుతామన్న కవిత
- రాష్ట్రంలో విద్య, వైద్య రంగాలు గాడితప్పుతున్నాయని విమర్శ
- తన ఆస్తులకు సంబంధించిన ప్రతి వివరం అఫిడవిట్లో క్లియర్ గా ఉందని వెల్లడి

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) ఖైరతాబాద్ ఉప ఎన్నికలో పోటీ చేస్తామని తెలంగాణ రక్షణసేన (టీఆర్ఎస్) అధ్యక్షురాలు కవిత తెలిపారు. కవిత శనివారం రోజున మీడియాతో మాట్లాడుతూ "100 శాతం పోటీ చేస్తాం. అభ్యర్థి ఎవరనేది రానున్న రోజుల్లో డిసైడ్ చేస్తాం. ఖైరతాబాద్‌లో కాంగ్రెస్‌కు ఓటు వేయడం అనేది ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమే అవుతుంది. ఒక పార్టీలో ఎమ్మెల్యేగా గెలిచిన వ్యక్తి మరో పార్టీ నుంచి ఎంపీగా పోటీ చేయడం అనేది డైరెక్ట్‌గా రాజ్యాంగ ఉల్లంఘనే. అటువంటి పార్టీలకు ప్రజలు మద్దతు ఇచ్చారంటే, మనకు రాజ్యాంగం అక్కర్లేదని ప్రజలే చెప్పినట్టు అవుతుంది" అని పేర్కొన్నారు. తెలంగాణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సర్కార్ కేవలం మాటల ప్రభుత్వమేనని,

2లో..



## పరవాడ కాలుష్యంపై డిప్యూటీ సీఎం యాక్షన్

- 95 ఫార్మా పరిశ్రమలకు షోకాజ్ నోటీసులు జారీ



అమరావతి (ప్రశ్న న్యూస్) సోషల్ మీడియాలో వచ్చిన ఒక ఫిర్యాదుపై రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తక్షణమే స్పందించారు. ఆయన ఆదేశాలతో అనకాపల్లి జిల్లా పరవాడ ఫార్మాసిటీలోని 95 పరిశ్రమలకు ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి (ఏపీపీసీబీ) షోకాజ్ నోటీసులు జారీ చేసింది.

2లో..

# మత్స్యకారులకు ఉచితంగా 50 కిలోల బియ్యం

## - భారీ వర్షాలు, వరద పరిస్థితిపై సీఎం చంద్రబాబు సమీక్ష

- ప్రకాశం బ్యారేజీకి ఎగువ, దిగువన కొత్త బ్యారేజీల నిర్మాణ ప్రతిపాదనలు
- తాజా వర్షాలతో రాష్ట్రంలోని జలాశయాల్లోకి 21 టీఎంసీల అదనపు నీరు
- రాష్ట్రంలో వర్షపాతం లోటు 50 శాతం నుంచి 31 శాతానికి తగ్గుదల

అమరావతి (ప్రశ్న న్యూస్) గత కొద్దిరోజులుగా రాష్ట్రవ్యాప్తంగా, ముఖ్యంగా ఉత్తరాంధ్రలో కురుస్తున్న భారీ వర్షాలు, వరద పరిస్థితిపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శనివారం ఉన్నతాధికారులతో టెలీకాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ముంపు ప్రాంతాల్లో సహాయక చర్యలను ముమ్మరం చేయాలని, వేటకు వెళ్లలేక ఇబ్బందులు పడుతున్న మత్స్యకార కుటుంబాలకు తక్షణ సాయంగా 50 కేజీల బియ్యం అందించాలని ఆదేశించారు. అదే సమయంలో కృష్ణా నదిపై రెండు కొత్త బ్యారేజీల నిర్మాణానికి సంబంధించిన ప్రతిపాదనలను వేగవంతం చేయాలని అధికారులకు కీలక సూచనలు చేశారు. శనివారం జరిగిన ఈ సమీక్షలో అధికారులు రాష్ట్రంలోని తాజా పరిస్థితిని సీఎంకు వివరించారు. ఉత్తరాంధ్రలో నదులు ఉద్ధృతంగా ప్రవహిస్తున్నాయని, పలుచోట్ల నివాస ప్రాంతాలు, పంట పొలాలు

2లో..



# గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలపై బీఆర్ఎస్ కసరత్తు

- పార్టీ నాయకులకు కేటీఆర్ కీలక ఆదేశాలు

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణలో రెండు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానాలకు త్వరలో ఎన్నికలు జరగనున్న సంగతి తెలిసిందే. మహబూబ్‌నగర్–రంగారెడ్డి–హైదరాబాద్, వరంగల్–ఖమ్మం–నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాల పదవీకాలం 2027 మార్చితో ముగియనుండటంతో ఆలోపే ఎన్నికలు నిర్వహించేందుకు ఎన్నికల సంఘం అడుగులు వేస్తోంది. ఈ క్రమంలోనే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలపై బీఆర్ఎస్ కసరత్తు ప్రారంభించింది. రాష్ట్రంలో జరగనున్న రెండు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానాలను ఆ పార్టీ ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. ఈ క్రమంలోనే బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ శనివారం తెలంగాణ భవన్‌లో పార్టీ నేతలతో వరుస సమావేశాలు నిర్వహించారు. వరంగల్, నల్లగొండ, ఖమ్మం జిల్లాల నేతలతో కేటీఆర్ విడివిడిగా భేటీ అయ్యారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహంపై వారికి దిశానిర్దేశం చేశారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటర్ల ఎన్‌రోల్‌మెంట్ అత్యంత కీలకమైన అంశమని కేటీఆర్ పేర్కొన్నారు. అర్హత కలిగిన ప్రతి గ్రాడ్యుయేట్ ఓటరుగా



నమోదు చేసుకునేలా పార్టీ శ్రేణులు పని చేయాలని సూచించారు. ఎన్‌రోల్‌మెంట్‌కు సంబంధించి పార్టీ పరంగా అనుసరించాల్సిన వ్యూహంపై నేతలకు పలు సూచనలు చేశారు.ఎన్నికల నోటిఫికేషన్ వచ్చే సమయానికి పార్టీ యంత్రాంగం పూర్తిస్థాయిలో సన్నద్ధంగా ఉండేలా ఇప్పటి నుంచే కార్యాచరణ

2లో..

## ప్రశాంతంగా ముగిసిన వినాయక నిమజ్జనం

- ఆనందంతో డ్యాన్స్ చేసిన సీపీ సజ్జనార్
- ట్యాంక్‌బండ్, అసెంబ్లీ వైపు ట్రాఫిక్ ఆంక్షల ఎత్తివేత



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) భాగ్యనగరంలో వినాయక నిమజ్జన ప్రక్రియ విజయవంతంగా ముగిసింది. ఎటువంటి ఆటంకాలు లేకుండా ప్రశాంతంగా ఈ కార్యక్రమం జరగడంతో పోలీసులు, అధికారులు సంబరాలు చేసుకున్నారు.

2లో..

# కబడ్డీలో భారత్ డబుల్ గోల్డ్

- ఆసియా క్రీడల్లో పురుషులు మహిళల జట్లకు పసిడి పతకాలు



న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) ఆసియా గేమ్స్ 2026 వేదికగా భారత కబడ్డీ జట్లు అద్భుతమైన డబుల్ ధమాకాతో సరికొత్త చరిత్రను లిఖించాయి. శనివారం నగోయాలో జరిగిన హోరాహోరీ ఫైనల్ పోరుల్లో పురుషులు, మహిళల జట్లు రెండూ బలమైన ప్రత్యర్థి ఇరాన్‌ను మట్టికరిపించి స్వర్ణ పతకాలను ముద్దాడాయి. తొలుత జరిగిన మహిళల ఫైనల్లో భారత్ 37–34 తేడాతో విజయం సాధించగా, ఆ తర్వాత జరిగిన పురుషుల ఫైనల్లో భారత జట్టు 40–34తో ఇరాన్‌పై చిరస్మరణీయ విజయాన్ని అందుకుంది.

2లో..

# నకిలీ ఆధార్‌లకు చెక్

## - డూప్లికేట్ ఆధార్లకు దేశీయ టెక్నాలజీ

న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) దేశంలో ఆధార్ వ్యవస్థను మరింత పటిష్ఠం చేసే దిశగా భారత పరిశోధకులు కీలక ముందడుగు వేశారు. నకిలీ ఆధార్ కార్డులను అత్యంత కచ్చితత్వంతో గుర్తించేందుకు 'భారత్ ఏబీఐఎస్' అనే సరికొత్త ఓపెన్ సోర్స్ బయోమెట్రిక్ వ్యవస్థను అభివృద్ధి చేశారు. యూఐడీఏఐతో సంబంధం ఉన్న పరిశోధకులు, ఐఐఐటీ హైదరాబాద్, మిచిగాన్ స్టేట్ యూనివర్సిటీ నిపుణుల బృందం సంయుక్తంగా ఈ టెక్నాలజీని రూపొందించింది. ఇది దేశవ్యాప్తంగా ఆధార్ డేటాబేస్‌లో డూప్లికేట్ ఎంట్రీలను ఏరివేయడంలో కీలకంగా మారనుంది.'భారత్ ఏబీఐఎస్' అనేది వేలిముద్రలు, కనుపాప (ఐరిస్), ముఖ కవళికలను కలిపి బయోమెట్రిక్స్‌ను విశ్లేషించే ఒక మల్టీ–మోడల్ వ్యవస్థ. ఈ మూడు డేటాలను కలిపి ప్రతి వ్యక్తికి కేవలం 13.5 కెబి పరిమాణంలో ఒక టెంప్లేట్‌ను ఇది సృష్టిస్తుంది. దేశంలోని మొత్తం 155 కోట్ల ఆధార్ ఎంట్రీల నుంచి నమూనాగా సేకరించిన 22 కోట్ల డీ–ఐడెంటిఫైడ్ రికార్డులపై ఈ వ్యవస్థను పరీక్షించారు.

2లో..




# కాళేశ్వరం ప్రాజెక్టు పునరుద్ధరణకు రంగం సిద్ధం

- నవంబర్ రెండో వారం నుంచి పనులు ప్రారంభం - 2027 వర్షాకాలం నాటికి పూర్తి చేయాలని లక్ష్యం
- అక్టోబర్ 5న సీడబ్ల్యూసీకి డిజైన్లు సమర్పించనున్న అధికారులు

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** కాళేశ్వరం బ్యారేజీల పునరుద్ధరణ పనులపై భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. నీటి పారుదల శాఖ అధికారులతో శనివారం నిర్వహించిన సమీక్షలో మంత్రి ఉత్తమ్ మాట్లాడారు. "2027 వర్షాకాలానికి ముందే మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజ్‌ల మరమ్మతు పనులు పూర్తి చేస్తాం. అక్టోబర్ 5న సెంట్రల్ వాటర్ కమిషన్ (సీడబ్ల్యూసీ) సాంకేతిక పర్యవేక్షణ కమిటీకి డిజైన్లు సమర్పిస్తాం కమిటీ అనుమతులు వచ్చిన వెంటనే పనులు మొదలుపెడతాం ప్రాజెక్ట్ భద్రత, నాణ్యత విషయంలో రాజీపడే ప్రసక్తే లేదు జాతీయ సాంకేతిక సంస్థల సూచనల మేరకే పునరుద్ధరణ పనులు చేపడతాం మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల భద్రతను పటిష్ఠం చేస్తాం. వాటి సామర్థ్యాన్ని

2లో..



# మన్మోహన్ సింగ్‌కు భారతరత్న ఇవ్వాలి

మన్మోహన్ సింగ్‌కే దక్కుతుందని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేస్తూ మన్మోహన్ సింగ్ చేసిన చారిత్రాత్మక సంతకాన్ని సైతం ఈ విగ్రహం వద్ద పొందుపరిచినట్లు వెల్లడించారు. మౌనమునిలా దేశ ఆర్థిక వ్యవస్థను ముందుకు తీసుకెళ్లిన మన్మోహన్ సింగ్ సోనియా గాంధీతో కలిసి విద్యా హక్కు చట్టం, జాతీయ ఉపాధి హామీ చట్టం, సమాచార హక్కు చట్టం, 2013 భూసేకరణ-పునరావాస చట్టం తీసుకొచ్చారని తెలిపారు. ముఖ్యంగా పునరావాస చట్టం ద్వారా భూమిలేని నిరుపేదలకు సైతం నష్టపరిహారం పొందే గొప్ప హక్కు కల్పించారని కొనియాడారు. అంతటి మహనీయుడి జ్ఞాపకం ఢిల్లీలో ఉండేలా కేంద్ర ప్రభుత్వం ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం దురదృష్టకరమని సీఎం ఆవేదన వ్యక్తం చేశారు. కొన్ని సమయాల్లో రాజకీయాలకు అతీతంగా నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేసి తమ ఆత్మగౌరవాన్ని నిలబెట్టిన మన్మోహన్ సింగ్‌కు వెంటనే 'భారతరత్న' పురస్కారం ఇవ్వాలని, ఆయన పేరుతో ఢిల్లీలో ఒక విజ్ఞాన కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని ప్రధాని నరేంద్ర మోదీని డిమాండ్ చేశారు. ఈ కీలక అంశాన్ని కేంద్రం దృష్టికి తీసుకెళ్లేలా లోక్‌సభలో గట్టిగా ప్రస్తావించాలని పార్టీ ఎంపీలకు సూచించారు. ఈ కార్యక్రమంలో సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణ, మంత్రులు శ్రీధర్ బాబు, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఎంపీలు వేం నరేందర్ రెడ్డి, అనిల్ కుమార్ యాదవ్, పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఉన్నతాధికారులు పాల్గొని మన్మోహన్ సింగ్ విగ్రహానికి ఘనంగా నివాళులర్పించారు.

# మా మధ్య ఎలాంటి విభేదాలు లేవు

వల్ల నోటీసులు అందుకున్న ఓటర్లకు ప్రక్రియను సులభతరం చేసేలా పలు కీలక నిర్ణయాలను ప్రకటించింది. "ఇటీవలి కాలంలో దేశవ్యాప్తంగా ఎస్ఐఆర్ నిర్వహణ సహా అనేక కీలక నిర్ణయాలను కమిషన్ తీసుకుంది. బిహార్, పశ్చిమ బెంగాల్ సహా ఇతర 30 రాష్ట్రాలు/ కేంద్రపాలిత ప్రాంతాల్లో ఎస్ఐఆర్ నిర్వహణకు సంబంధించి 2025 జూన్ 24న జారీ చేసిన ఆదేశాలన్నీ కమిషన్ ఏకగ్రీవ ఆమోదంతోనే విడుదలయ్యాయి. దీనిని సుప్రీంకోర్టు కూడా 2026 మే 27 నాటి తన ఉత్తర్వుల్లో సమర్థించింది. 12 రాష్ట్రాలకు 2025 అక్టోబర్ 27న, మరో 19 రాష్ట్రాలకు 2026 మే 14న ఎస్ఐఆర్ షెడ్యూళ్లను పూర్తి సమ్మతితోనే జారీ చేశాం. ఫేజ్-3లోని మిగిలిన 12 రాష్ట్రాలలో తుది ప్రచురణ తర్వాతే మొత్తం ఓటర్ల ఖచ్చితమైన సంఖ్య తెలుస్తుంది" అని ఈసీ స్పష్టం చేసింది. శనివారం జరిగిన సమావేశంలో ఓటర్లకు సంబంధించి ఈసీ కీలక నిర్ణయం తీసుకుంది. ఎస్ఐఆర్ ప్రక్రియలో సరైన వివరాలు లేకపోవడం లేదా వ్యత్యాసాల వల్ల నోటీసులు అందుకున్న ఓటర్లు సాధారణంగా ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ ముందు నేరుగా హాజరుకావాల్సిన అవసరం లేదు. బూత్ లెవెల్ అధికారులు స్వయంగా ఓటర్ల ఇళ్లకు వెళ్లి ధ్రువీకరణ పత్రాలను సేకరించి, ఈఆర్వో పరిశీలన కోసం అధికారిక వెబ్ సైట్ లో అప్‌లోడ్ చేస్తారు. అత్యంత అరుదైన కేసుల్లో మాత్రమే విచారణలు ఉంటాయి. వాటిని కూడా వీలైనంత వరకు ఆన్‌లైన్‌లోనే నిర్వహిస్తారు. ఒకవేళ ఓటరు అనుమతిస్తే, ఆయన తరఫున కుటుంబంలోని వయోజనుడు ఎవరైనా విచారణకు హాజరుకావచ్చు. ఆన్‌లైన్ ఎంక్వైరీ మరింత బలోపేతం చేయనున్నట్లు ఈసీ తెలిపింది. నైట్ షెల్టర్లలో ఉండే నిరాశ్రయులు, కార్మికులు, పేదల కోసం స్థానిక అవసరాలకు అనుగుణంగా ప్రత్యేక హెల్ప్ డెస్క్‌లు, క్యాంపులను ఏర్పాటు చేయాలని జిల్లా ఎన్నికల అధికారులను ఆదేశించింది. బిహార్, పశ్చిమ బెంగాల్‌లతో సహా 20 రాష్ట్రాలు/ కేంద్రపాలిత ప్రాంతాల్లో ఎస్ఐఆర్ పూర్తయినట్లు ఈసీ పేర్కొంది. ఈ ప్రక్రియలో పేర్లు విడిపోయిన వారు, యువకులు, కొత్త ఓటర్లు నిరంతర సవరణ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపింది. దీనికోసం ప్రత్యేక నమోదు డ్రైవ్‌ను ప్రారంభించాలని అధికారులు, ఈఆర్వోలకు ఆదేశాలు జారీ చేసింది. సెప్టెంబరు 26న ముగ్గురు సభ్యులు కలిసి ఉన్న ఫోటోతో కూడిన పత్రికా ప్రకటన ప్రధానంగా మూడు అంశాలను ప్రస్తావించింది. కొత్త ఓటర్ల నమోదు, ప్రస్తుతం జరుగుతున్న ఎస్ఐఆర్ గడువు పొడిగింపు, ఎన్నికల సంఘం చుట్టూ రాజకీయ, చట్టపరమైన తీవ్ర దుమారాన్ని రేపిన సెప్టెంబర్ 23 నాటి 'ది ఇండియన్ ఎక్స్‌ప్రెస్' కథనంలో లేవనెత్తిన అంశాలపై ఈసీ స్పష్టతనిచ్చింది.

# మత్స్యకారులకు ఉచితంగా 50 కిలోల బియ్యం

నీట మునిగాయని తెలిపారు. సహాయక చర్యలపై ఆరా తీసిన ముఖ్యమంత్రి, ఎక్కడా ప్రజలు ఇబ్బంది పడకుండా చూడాలని స్పష్టం చేశారు. ఐదు రోజులుగా సముద్రంలోకి వెళ్లలేని మత్స్యకారుల పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని వారికి అండగా నిలవాలని, తక్షణమే బియ్యం పంపిణీ చేయాలని ఆదేశించారు.

### కృష్ణాపై కొత్త బ్యారేజీలు.. నీటి భద్రతపై దృష్టి

ఈ సందర్భంగా స్థానికంగా కురుస్తున్న వర్షాల వల్ల ప్రకాశం బ్యారేజీకి వరద నీరు పెరుగుతోందని అధికారులు తెలపగా, ఆ నీటిని పూర్తిస్థాయిలో నిల్వ చేసుకునే మార్గాలపై దృష్టి పెట్టాలని సీఎం సూచించారు. భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని పులిచింతల-ప్రకాశం బ్యారేజీ మధ్య ఒకటి, ప్రకాశం బ్యారేజీకి దిగువన మరొకటి చొప్పున రెండు కొత్త బ్యారేజీల నిర్మాణం అవసరమని చంద్రబాబు పునరుద్ఘాటించారు. ఈ రెండు ప్రాజెక్టులకు సంబంధించి గతంలో రూపొందించిన ప్రతిపాదనలను ముందుకు తీసుకెళ్లి, కేంద్ర ప్రభుత్వానికి పంపాలని అధికారులను ఆదేశించారు. అలాగే, హిర మండలం లిఫ్ట్ ప్రాజెక్టుకు విద్యుత్ సౌకర్యం కల్పించి, వంశధార నీటిని రిజర్వాయర్‌లోకి తరలించే పనులను వేగవంతం చేయాలని ఇరిగేషన్, విద్యుత్ శాఖల అధికారులకు సూచించారు.

### నిండిన జలాశయాలు.. తగ్గిన వర్షపాతం లోటు

తాజా వర్షాల వల్ల రాష్ట్రంలోని 29 ప్రధాన రిజర్వాయర్లలోకి భారీగా నీరు వచ్చి చేరినట్లు ఇరిగేషన్ అధికారులు సీఎంకు వివరించారు. సెప్టెంబర్ 23 నాటికి 101 టీఎంసీలుగా ఉన్న నీటి నిల్వ, కేవలం మూడు రోజుల్లో 21 టీఎంసీలు పెరిగి 122 టీఎంసీలకు చేరిందని తెలిపారు. ఒక్క ఉత్తరాంధ్రలోని 11 ప్రాజెక్టుల్లోనే సుమారు 5 టీఎంసీల నీరు అదనంగా చేరిందని వివరించారు. ఈ వర్షాల వల్ల రాష్ట్రంలో వర్షపాతం లోటు 50 శాతం నుంచి 31 శాతానికి తగ్గిందని అధికారులు తెలిపారు. గోదావరిపై ధవళేశ్వరం బ్యారేజీ వద్ద ప్రవాహం 1.20 లక్షల క్యూసెక్కుల నుంచి 3.50 లక్షల క్యూసెక్కులకు పెరిగింది. వంశధారపై గొట్టా బ్యారేజీకి, నాగావళిపై నారాయణపురం ఆనకట్టకు కూడా ఇన్‌ఫ్లో రికార్డు స్థాయిలో పెరిగింది. పెరిగిన ప్రవాహాలను సద్వినియోగం చేసుకుని రిజర్వాయర్లతో పాటు చిన్న, మధ్య తరహా నీటి వనరులను కూడా నింపాలని సీఎం ఆదేశించారు. వరద తగ్గుముఖం పట్టినా, ముంపు ప్రాంతాల్లో సహాయక చర్యలు కొనసాగించాలని స్పష్టం చేశారు. ఈ సమీక్షలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సాయిప్రసాద్‌తో పాటు పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# పరవాడ కాలుష్యంపై డిప్యూటీ సీఎం యాక్షన్

శుద్ధి చేయని వ్యర్థాలను వర్షపు నీటి కాలువల్లోకి విడుదల చేస్తూ కాలుష్యానికి కారణమవుతున్నారన్న ఆరోపణలపై ఈ చర్యలు తీసుకుంది. వివరాల్లోకి వెళితే, పరవాడ ఫార్మాసిటీ సమీపంలోని డ్రెయిన్లలో నల్లటి రంగులో, దుర్వాసనతో కూడిన నీరు ప్రవహిస్తున్నట్లు శుక్రవారం ఇన్‌స్టాగ్రామ్‌లో ఒక వీడియో పోస్ట్ అయింది. ఈ వీడియో ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ దృష్టికి వెళ్లడంతో, వెంటనే క్షేత్రస్థాయిలో విచారణ జరిపి వాస్తవాలపై సమగ్ర నివేదిక ఇవ్వాలని ఆయన పీసీబీ అధికారులను ఆదేశించారు. డిప్యూటీ సీఎం ఆదేశాలతో రంగంలోకి దిగిన పీసీబీ అధికారులు, వీడియోలో కనిపించిన ప్రాంతాల్లో తనిఖీలు చేపట్టారు. నమూనాలను సేకరించి పరిశీలించగా, శుద్ధి చేయని వ్యర్థ జలాలు వర్షపు నీటి కాలువల్లోకి చేరుతున్నట్లు ప్రాథమికంగా గుర్తించారు. దీనికి బాధ్యులుగా ఫార్మాసిటీలోని మొత్తం 95 కంపెనీలకు షోకాజ్ నోటీసులు జారీ చేసి, ఏడు రోజుల్లోగా వివరణ ఇవ్వాలని ఆదేశించారు. కేవలం నోటీసులు ఇవ్వడమే కాకుండా, కాలుష్య నివారణకు పలు కఠినమైన దిద్దుబాటు చర్యలను కూడా పీసీబీ తప్పనిసరి చేసింది. పరిశ్రమల ప్రాంగణంలోనే వర్షపు నీటిని నిల్వ చేయాలని, కలుషిత నీటిని బయటకు వదలరాదని స్పష్టం చేసింది. వ్యర్థాల నిర్వహణను డిజిటలైజ్ చేయాలని, తేదీ, సమయంతో సహా రికార్డ్ చేసే సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేసి ఫుటేజీని ఆరు నెలల పాటు భద్రపరచాలని సూచించింది. ఆన్‌లైన్ మానిటరింగ్ వ్యవస్థతో కూడిన స్క్రబ్బర్లను వాడాలని, పర్యావరణ అనుమతుల నిబంధనలను కచ్చితంగా పాటించాలని ఆదేశాల్లో పేర్కొంది. నిర్ణీత సమయంలో సంతృప్తికరమైన సమాధానం ఇవ్వని, అక్రమంగా వ్యర్థాలను విడుదల చేస్తున్నట్లు తేలిన పరిశ్రమలపై పర్యావరణ పరిరక్షణ చట్టాల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని పీసీబీ హెచ్చరించింది. తీసుకున్న చర్యలపై ఒక సమగ్ర నివేదికను ఉప ముఖ్యమంత్రి కార్యాలయానికి పంపినట్లు అధికారులు తెలిపారు.

# ఇంటి స్థలాల లేఅవుట్‌ను పరిశీలించిన తహసీల్దార్ ఉమారాణి

**కొత్తపల్లి:** మండలంలోని పెద్ద గుమ్మడాపురం, ఎర్రమఠం, బట్టువారిపల్లె గ్రామాల పొలిమేరలో ఉన్న ఇంటి స్థలాల లేఅవుట్‌ను తహసీల్దార్ ఉమారాణి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. లేఅవుట్‌లో ప్రస్తుతం ఖాళీగా ఉన్న ప్లాట్లు, గతంలో లబ్ధిదారులకు కేటాయించిన ఇంటి స్థలాల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.

ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇంటి స్థలం లేని అర్హులైన వారు తమ గ్రామంలోని గ్రామ సచివాలయంలో దరఖాస్తు చేసుకోవాలని తహసీల్దార్ సూచించారు. అర్హులైన ప్రతి కుటుంబానికి నిబంధనల మేరకు గ్రామీణ ప్రాంతంలో మూడు సెంట్ల ఇంటి స్థలం కేటాయించేందుకు అవసరమైన భూమిని గుర్తించే ప్రక్రియలో భాగంగా క్షేత్రస్థాయిలో పరిశీలన చేపట్టినట్లు తెలిపారు.

# ఖైరతాబాద్ ఉప ఎన్నికలో పోటీ చేస్తాం

చేతలు శూన్యమని విమర్శించారు. ఆదిలాబాద్ రిమ్స్ ఘటన తర్వాత ఆర్టీఐ సమాచారం తీవ్రంగా కలచివేసిందని కవిత అన్నారు. 2024-25లో తెలంగాణ ప్రభుత్వ ఆసుపత్రుల్లో 3,853 మంది చిన్నారులు రకరకాల కారణాలతో మరణించారని ఇది ఒక్క జిల్లాకు సంబంధించిన సమస్య కాదు, రాష్ట్రంలోని ప్రతి జిల్లాలోనూ ఇదే దారుణ పరిస్థితి ఉందని ఆరోపించారు. వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి రిమ్స్ ఆసుపత్రిని సందర్శించి వెళ్లిన తర్వాత కూడా పరిస్థితుల్లో ఎలాంటి మార్పు కనిపించడం లేదని కవిత విమర్శించారు. రాష్ట్రంలోని ఏరియా ఆస్పత్రుల నుంచి చిన్న పిల్లలను మెరుగైన వైద్యం కోసం నిలోఫర్‌కు రిఫర్ చేస్తారని అక్కడ 200 శాతం బెడ్ ఆక్యూపెన్సీ ఉందని, దీంతో బెడ్‌లు దొరకని పరిస్థితి ఉందన్నారు. ప్రజలందరికీ అందుబాటులో వైద్యం ఉంటుంది అని చెప్పే నిమ్స్ ఆసుపత్రిలో ముఖ్యమంత్రి కార్యాలయం నుండి ఫోన్ వస్తే తప్ప బెడ్ దొరకని పరిస్థితి నెలకొందని కవిత ఆరోపించారు. వైద్య శాఖ మంత్రి చెప్పిన కూడా బెడ్ దొరికే పరిస్థితి లేదని ఆరోపణలు చేశారు. సామాన్యుడికి ఆక్సిజన్ బెడ్ అవసరమైతే 4 నుంచి 7 రోజులు వేచి చూడాల్సిన దుస్థితి ఏర్పడిందని అన్నారు. న్యూరోలాజీ, ఆర్థో విభాగాల్లో సర్జరీ కోసం 4 నుంచి 7 నెలలు వేచిచూడాల్సిన పరిస్థితి ఉందని విమర్శించారు. నెఫ్రాలజీ విభాగంలో అయితే వీల్ ఛైర్‌లో ఉంచి చికిత్స చేసే పరిస్థితి ఉందని అన్నారు. దీన్ని బట్టి ప్రభుత్వానికి ప్రజారోగ్యం పట్ల ఉన్న చిత్తశుద్ధి ఎంతమేర ఉందో స్పష్టమవుతోందని మండిపడ్డారు. వైద్య రంగానికి 10 శాతం బడ్జెట్ ఇస్తామని చెప్పి... కేవలం 5 శాతం మాత్రమే ఇస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తోందని కవిత ఆరోపించారు. కేటాయించిన కోట్లలో సగానికి పైగా ఖర్చు చేయకుండా వెనక్కి పంపుతున్నారని అన్నారు. 11 హెల్త్ స్కీమ్స్‌లో 7 పథకాలకు సున్నా బడ్జెట్ కేటాయించి, ఆరోగ్యశ్రీ బకాయిలు కూడా చెల్లించకపోవడంతో ఆసుపత్రుల్లో కనీసం మందులు, దూది, సూది కొనే దిక్కులేని దారుణమైన పరిస్థితి నెలకొందని కవిత విమర్శలు గుప్పించారు.

# గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలపై బీఆర్ఎస్ కసరత్తు

రూపొందించుకోవాలని కేటీఆర్ చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని విద్యార్థులు, నిరుద్యోగులు, గ్రాడ్యుయేట్లు ఆగ్రహంతో ఉన్నారని అన్నారు. చదువుకున్నవారు వారి సమస్యలతోపాటు వారి కుటుంబాలు, రైతులు, మహిళలు, యువత సహా రాష్ట్రంలోని అన్ని వర్గాల సమస్యలను గమనిస్తున్నారని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాలకు ద్రోహం చేసిందన్న విషయాన్ని ప్రజలు అర్థం చేసుకున్నారని కేటీఆర్ అన్నారు. ఈ నేపథ్యంలో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఓటమి తప్పదని వ్యాఖ్యానించారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వంపై వ్యతిరేకతను బీఆర్ఎస్‌కు అనుకూల ఓటుగా మారేలా ఇప్పటి నుంచే పక్కా ప్రణాళికతో ముందుకు సాగాల్సిన అవసరం ఉందని పార్టీ నాయకులకు కేటీఆర్ సూచన చేశారు. గత గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో వరంగల్, ఖమ్మం, నల్లగొండ పరిధిలో బీఆర్ఎస్ అభ్యర్థి స్వల్ప ఓట్ల తేడాతో ఓటమి పాలైన విషయాన్ని కేటీఆర్ గుర్తుచేశారు. ఈసారి పార్టీ ఎవరిని అభ్యర్థిగా నిలబెట్టినా విజయం సాధించేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. అభ్యర్థి ఎవరైనా ఎన్నిక పార్టీ గుర్తుపైనే జరుగుతుందని, నాయకులు, కార్యకర్తలు ఐకమత్యంతో పనిచేసి బీఆర్ఎస్ అభ్యర్థి విజయానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహాల్లో భాగంగా మరో రెండు రోజుల్లో మహబూబ్‌నగర్, రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాల నేతలతో కేటీఆర్ సమావేశం కానున్నారు. ఆయా జిల్లాల నేతలతో విడివిడిగా భేటీ అయి ఎన్నికల కార్యాచరణపై చర్చించనున్నారు. పార్టీ శ్రేణులు సమన్వయంతో పనిచేసేలా బాధ్యతలు, కార్యాచరణపై దిశానిర్దేశం చేయనున్నారు.

# ప్రశాంతంగా ముగిసిన వినాయక నిమజ్జనం

తెలంగాణ తల్లి ఫ్లైఓవర్ కింద పోలీసు సిబ్బందితో కలిసి హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సజ్జనార్ డ్యాన్స్ చేశారు. దీనికి సంబంధించిన వీడియో వైరల్ అవుతోంది. అనంతరం సజ్జనార్ మీడియాతో మాట్లాడుతూ నగరంలోని నాలుగు కమిషనరేట్‌లలో గణేశ్ శోభాయాత్రలు విజయవంతంగా ముగిశాయని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమానికి సహకరించిన అన్నిశాఖల అధికారులను ఆయన అభినందించారు. హోం గార్డ్ నుంచి ఐపీఎస్‌ల వరకు అందరికీ పేరు పేరున ధన్యవాదాలు తెలిపారు. హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలో ఎక్కువగా నిమజ్జనాలు జరిగాయని ఆయన వెల్లడించారు. హైదరాబాద్‌లో వినాయక నిమజ్జన బందోబస్తు కోసం ఇతర జిల్లాల నుంచి సిబ్బందిని రప్పించామని ఆయన పేర్కొన్నారు. ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేశామని ఆయన చెప్పారు. ఖైరతాబాద్, బాలాపూర్ గణేష్ విగ్రహాలను అనుకున్న సమయానికి నిమజ్జనం చేశామని సీపీ పేర్కొన్నారు. ఇందుకు సహకరించిన భాగ్యనగర్ ఉత్సవ సమితికి ధన్యవాదాలు తెలిపారు. ఈసారి గణేషుడి విగ్రహాలను దర్శించుకోడానికి భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చారని అన్నారు. ఖైరతాబాద్ గణపతిని 30 లక్షల మందికిపైగా, బాలాపూర్ గణపతిని15 లక్షల మంది దర్శించుకున్నారని వెల్లడించారు. శోభాయాత్రాల్లో కొన్ని కొన్ని లోపాలను గుర్తించామని, రాబోయే రోజుల్లో వీటిని సరిదిద్దుకుని, మరింత మెరుగైన సేవలను అందిస్తామని ఆయన స్పష్టం చేశారు. పోలీసు అధికారులు, సిబ్బంది 48 గంటల పాటు నిద్రాహారాలు లేకుండా బందోబస్తు నిర్వహించారని తెలిపారు. శోభాయాత్రలో కలర్ పేపర్ల వల్ల ఇబ్బంది అవుతోందని వచ్చే ఏడాది నుంచి వీటిని నిషేధించేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. అంతేకాదు, అన్నదానం చేసే ప్రాంతాల్లో ఇష్టానుసారంగా చెత్తను పడేస్తున్నారని, దీనివల్ల భక్తులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఆకతాయిలు, అల్లరి మూకలపై చర్యలు ఉంటాయని సీపీ హెచ్చరించారు. ఇక, నిమజ్జన ప్రక్రియ ముగియడంతో సెక్రటేరియట్ పరిసరాల్లో ట్రాఫిక్ ఆంక్షలను ఎత్తివేశారు. ట్యాంక్‌బండ్, లిబర్టీ, శాసనసభవైపు రాకపోకలను పునరుద్ధరించారు.

# కబడ్డీలో భారత్ డబుల్ గోల్డ్

దీంతో ఈ మెగా ఈవెంట్ కబడ్డీలో భారత్ పూర్తి ఆధిపత్యాన్ని చాటుతూ గోల్డెన్ డబుల్ సాధించింది. ఉత్కంఠభరితంగా సాగిన పురుషుల తుది సమరంలో ఒక దశలో ఇరు జట్లు 20-20తో సమంగా నిలిచాయి. అయితే ఆఖరి క్షణాల్లో భారత ఆటగాళ్లు సంయమనం పాటిస్తూ పక్కా వ్యూహంతో రైడింగ్, డిఫెన్స్‌లలో పాయింట్లు కొల్లగొట్టి మ్యాచ్‌ను చేతుల్లోకి తీసుకున్నారు.

### పురుషుల విభాగంలో తొమ్మిదో స్వర్ణం.. చరిత్రను తిరగరాసిన వైనం

ఆసియా క్రీడల కబడ్డీ చరిత్రలో భారత పురుషుల జట్టుకు ఇది తొమ్మిదో స్వర్ణ పతకం కావడం విశేషం. 1990 నుంచి వరుసగా ఏడుసార్లు పసిడి పతకాలను కొల్లగొట్టిన భారత జట్టుకు 2018 జకార్తా క్రీడల్లో బ్రేక్ పడింది. ఆ సమయంలో ఇరాన్ ఛాంపియన్‌గా నిలవగా, భారత్ కాంస్య పతకంతో సరిపెట్టుకుంది. అయితే 2023 హాంగ్జౌ క్రీడల్లో తిరిగి టైటిల్‌ను గెలుచుకున్న భారత పురుషుల జట్టు, ఇప్పుడు నగోయాలోనూ అదే జోరును కొనసాగించి తమ ఆధిపత్యాన్ని మరింత పటిష్టం చేసుకుంది.

### తొలి అర్ధభాగంలోనే లీడ్.. మహిళల జట్టు అద్భుత పోరాటం

అంతకుముందు జరిగిన మహిళల విభాగం ఫైనల్లో భారత అమ్మాయిలు అద్భుత ప్రదర్శనతో ఆకట్టుకున్నారు. తొలి అర్ధభాగం ముగిసే సమయానికి భారత్ 22-16తో స్పష్టమైన ఆధిక్యంలో నిలిచింది. అయితే రెండో అర్ధభాగంలో ఇరాన్ తీవ్రంగా పోరాడి 18-15తో పాయింట్లు రాబట్టి భారత్‌పై ఒత్తిడి తెచ్చింది. మొదటి అర్ధభాగంలో లభించిన పాయింట్ల కుషన్ భారత మహిళల జట్టును విజయతీరాలకు చేర్చింది. 2018 జకార్తా క్రీడల్లో రజతంతో సరిపెట్టుకున్న భారత మహిళల జట్టు, మిగిలిన అన్ని ఎడిషన్లలోనూ స్వర్ణ పతకాలను సొంతం చేసుకుని రికార్డు నెలకొల్పింది.

### మైదానంలో విక్టరీ ల్యాప్.. వందేమాతరం నినాదాలతో హోరెత్తిన స్టేడియం

ఈ చారిత్రక విజయాల అనంతరం భారత క్రీడాకారులు జాతీయ జెండాతో మైదానమంతా విక్టరీ ల్యాప్ కొడుతూ సంబరాలు చేసుకున్నారు. స్టేడియంలో వందేమాతరం అంటూ నినదిస్తూ భారత జట్టు సభ్యులు తమ దేశభక్తిని, క్రీడాస్ఫూర్తిని చాటుకున్నారు. ఒకే రోజు రెండు స్వర్ణాలు సాధించి భారత్ తన ఖండాంతర కబడ్డీ ఆధిపత్యాన్ని ప్రపంచానికి మరోసారి చాటిచెప్పింది.

# కాళేశ్వరం ప్రాజెక్టు పునరుద్ధరణకు రంగం సిద్ధం

పూర్తి స్థాయిలో పునరుద్ధరిస్తాం ఎన్‌డీఎస్ఏ, నిపుణుల కమిటీ అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకున్నాం" అని ఉత్తమ్ కుమార్ తెలిపారు. నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ వ్యక్తం చేసిన అభ్యంతరాలు వివిధ రంగాల నిపుణుల సూచనలను పరిగణనలోకి తీసుకుని డిజైన్లను రూపొందించినట్లు మంత్రి వివరించారు. టెక్నికల్ అనుమతులు లభించిన వెంటనే టెండర్ల ప్రక్రియ ప్రారంభించి, పనులు చేపడతామని, నవంబరు మధ్య నాటికి మొదలయ్యేలా చర్యలు తీసుకుంటున్నామని మంత్రి చెప్పారు. తాత్కాలిక మరమ్మతులకు ప్రాధాన్యత ఇవ్వకుండా భవిష్యత్‌లోనూ మూడు బ్యారేజీల భద్రతకు భరోసా కల్పించేలా శాశ్వత పరిష్కారాలను అమలు చేస్తామని ఉత్తమ్ తెలిపారు. గ్రౌటింగ్ ద్వారా మూడు బ్యారేజీల పునాదులను మరింత బలోపేతం చేయడంతో పాటు స్టిల్లింగ్ బేసిన్లను పొడిగింపు, అవసరమైన చోట కొత్త కటాఫ్ వాల్స్ నిర్మించడం వంటి కీలకమైన పనులు చేపట్టనున్నట్లు వివరించారు. అంతేకాదు, పునరుద్ధరణ పనులను నిపుణుల పర్యవేక్షణలోనే నిర్వహిస్తామని, నాణ్యత, సాంకేతిక ప్రమాణాలు, బ్యారేజీల భద్రత విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీపడబోమని తేల్చిచెప్పారు. అవసరమైన అన్ని సాంకేతిక పరీక్షలు, పరిశీలనలు పూర్తిచేసి సంబంధిత అనుమతులు వచ్చిన తర్వాతే తదుపరి చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. ముఖ్యంగా బ్యారేజీల నిర్వహణ, నీటి నిల్వ విషయాల్లో భద్రతా అనుమతులు వచ్చిన తర్వాతే నిర్ణయాలు తీసుకుంటామని మంత్రి చెప్పారు.

# నకిలీ ఆధార్‌లకు చెక్

ముఖ్యంగా 2 కోట్ల రికార్డుల సబ్‌సెట్‌పై జరిపిన పరీక్షల్లో ఇది అద్భుతమైన ఫలితాలను కనబరిచింది. తప్పుడు గుర్తింపుల రేటు (ఎఫ్‌పీఐఆర్) కేవలం 0.1 శాతంగా, అసలైన వాటిని గుర్తించడంలో వైఫల్యం రేటు (ఎఫ్ఎన్ఐఆర్) 0.05 శాతంగా నమోదైంది. ఈ ఫలితాలు యూఐడీఏఐ నిర్దేశించిన 0.5% ఎఫ్‌పీఐఆర్, 0.1% ఎఫ్ఎన్ఐఆర్ లక్ష్యాల కన్నా చాలా మెరుగ్గా ఉండటం గమనార్హం. ఎఫ్‌పీఐఆర్, ఈ వ్యవస్థ రూపకల్పనలో ఓపెన్ సోర్స్ భాగాలను వినియోగించడం వల్ల ఖర్చు గణనీయంగా తగ్గుతుంది. డేటా ప్రాసెసింగ్, నాణ్యత అంచనా, ఫేక్ బయోమెట్రిక్స్‌ను గుర్తించడం వంటి పనుల కోసం ఓపెన్ సోర్స్ టూల్స్‌నే వాడారు. భారీ డేటాబేస్‌లో శోధన ప్రక్రియ వేగంగా జరిగేందుకు సర్వర్లపై పనిభారాన్ని సమానంగా పంపిణీ చేసే ఒక ప్రత్యేక షెడ్యూలర్‌ను కూడా ఇందులో పొందుపరిచారు. వాణిజ్యపరంగా అందుబాటులో ఉన్న మూడు ప్రముఖ వ్యవస్థలతో పోల్చినప్పుడు 'భారత్ ఏబీఐఎస్' వాటికి సమానమైన లేదా అంతకంటే మెరుగైన కచ్చితత్వాన్ని చూపించింది. 8 ఎన్విడియా హెచ్100 జీపీయూలు, 2 టీబీ ర్యామ్‌తో కూడిన ఒక్క సర్వర్‌పై 4 కోట్ల రికార్డుల గ్యాలరీలో సెకనుకు 100 శోధనలు చేయగల సామర్థ్యం దీనికి ఉంది. దేశంలో డూప్లికేట్ ఆధార్ కార్డులు ఇప్పటికీ ఒక సవాలుగానే ఉన్నాయి. 2022లో ఎలక్ట్రానిక్స్, ఐటీ మంత్రిత్వ శాఖ దాదాపు 6 లక్షల నకిలీ ఆధార్ కార్డులను గుర్తించి రద్దు చేసినట్లు వెల్లడించింది. ఈ నేపథ్యంలో 'భారత్ ఏబీఐఎస్' ప్రాధాన్యం సంతరించుకుంది. ఇందులోని 'డీప్‌ప్రింట్' ఫింగర్‌ప్రింట్ మోడల్ వృద్ధులు, చేతివేలిముద్రలు అరిగిపోయిన శ్రామికుల బయోమెట్రిక్ ప్రామాణీకరణ వైఫల్యాలను సగానికి తగ్గించగలదని పరిశోధకులు తెలిపారు. అయితే, ఈ వ్యవస్థ అద్భుతమైన సామర్థ్యాన్ని ప్రదర్శిస్తున్నప్పటికీ, దేశంలోని పూర్తి ఆధార్ డేటాబేస్‌పై దీనిని ప్రయోగించడానికి ముందు మరిన్ని విస్తృత స్థాయి పరీక్షలు అవసరమని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. అదే సమయంలో 2 కోట్ల లోపు జనాభా ఉన్న దేశాలకు ఇది తక్కువ ఖర్చుతో కూడిన సమర్థవంతమైన ప్రత్యామ్నాయంగా ఉపయోగపడగలదని వారు పేర్కొన్నారు.

# డీఎంఎఫ్ నిధులతో నందిగామ లో రూ.4.78 కోట్ల రహదారి పనులకు పరిపాలనా అనుమతులు

**- ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య కృషి**

**- గనుల రవాణాతో దెబ్బతిన్న రహదారులకు మహర్దశ..**



**నందిగామ** శనివారం నాడు నందిగామ పట్టణం కాకాని నగర్లోని తన కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మాట్లాడుతూ నందిగామ నియోజకవర్గ అభివృద్ధికి మరో కీలక ముందడుగు పడిందని తెలిపారు. నందిగామ నియోజకవర్గంలోని గనుల కార్యకలాపాలు, ఖనిజ రవాణా వాహనాల రాకపోకల కారణంగా దెబ్బతిన్న రహదారుల అభివృద్ధికి జిల్లా మినరల్ ఫౌండేషన్ ట్రస్ట్ (ఆఓఈ) నిధుల నుంచి మొత్తం రూ. 4.78 కోట్ల అంచనా వ్యయంతో రహదారి పనులకు పరిపాలనా అనుమతులు మంజూరైనట్లు తెలిపారు. ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్, జిల్లా మేజిస్ట్రేట్ మరియు జిల్లా మినరల్ ఫౌండేషన్ ట్రస్ట్ చైర్మన్ గారు ప్రొసీడింగ్స్ నం. 157974/ఆఓఈ/ఔఖీ/2026, సెప్టెంబర్ 2026 ద్వారా ఈ పనులకు పరిపాలనా అనుమతులు జారీ చేసినట్లు ఎమ్మెల్యే రు వెల్లడించారు.

# వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహానికి నివాళులర్పించిన మంత్రులు

**సిద్దిపేట** చాకలి ఐలమ్మ విగ్రహానికి నివాళులర్పించిన మంత్రులు పొన్నం ప్రభాకర్,వాకిటి శ్రీహరి, జిల్లా కలెక్టర్ కె. హైమావతి, సిపి రష్మీ పెరుమాళ్, ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ,కార్పొరేషన్ చైర్మన్ లు సరితా తిరుపతయ్య యాదవ్, జ్ఞానేశ్వర్ ముదిరాజ్, చరణ్ కౌశిక్ యాదవ్ , ఇతర ముఖ్య నేతలు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూపోరాట యోధురాలు చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా ఘన నివాళులుచాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా మనమందరం వారికి ఘన నివాళులు అర్పిస్తూ,వారి పోరాట స్ఫూర్తిని మరోసారి జ్ఞాపకం చేసుకుని ముందుకు నడవాల్సిన రోజు. ఇలాంటి మహనీయుల విగ్రహాలను ఏర్పాటు చేసుకోవడం కేవలం గౌరవం కోసం మాత్రమే కాదువారి పోరాట స్ఫూర్తిని భవిష్యత్ తరాలకు తెలియజేయడం కోసం. సమాజంలో అన్యాయం, అసమానతలకు వ్యతిరేకంగా వారు ఏ విధంగా ఎదురొడ్డి నిలబడి పోరాడారో చరిత్రకు చాటి చెప్పడం కోసం. తెలంగాణ చరిత్రలో చాకలి ఐలమ్మ ఒక గొప్ప పోరాట యోధురాలిగా నిలిచారు. అదే విధంగా దొడ్డి కొమురయ్య, సర్వాయి పాపన్న, కొమురం భీమ్, రావి నారాయణరెడ్డి వంటి అనేక మంది యోధులు ప్రజల హక్కుల కోసం, ఆనాటి సామాజిక అన్యాయాలకు వ్యతిరేకంగా పోరాడారు. వారి పోరాటాల ఫలితంగానే నేడు మనం ప్రజాస్వామ్య హక్కులను అనుభవిస్తున్నాం. ఆ మహనీయులందరికీ ఈ సందర్భంగా హృదయపూర్వక నివాళులు అర్పిస్తున్నాను.

# హైదరాబాద్ రెస్టారెంట్లలో బొద్దింకలు, ఎలుకలు

**- 8 సంస్థల ఫుడ్ లైసెన్సులు సస్పెండ్**



**హైదరాబాద్** హైదరాబాద్‌లో సెప్టెంబర్ 24న టీజీ ౯ాంఈఇకు చెందిన 8 బృందాలు 15 రెస్టారెంట్లలో తనిఖీలు చేపట్టాయి. బొద్దింకలు, ఈగలు, ఎలుకలు, ఎలుకల విసర్జితాలతో పాటు తీవ్ర అపరిశుభ్రతను గుర్తించాయి. గడువు ముగిసిన ఆహార పదార్థాలు, కుళ్లిన కూరగాయలు, అపరిశుభ్రమైన పాత్రలు, సరిగా నిర్వహించని డ్రైనేజీలు, స్టోరేజ్-లేబులింగ్ లోపాలను అధికారులు గుర్తించారు. కల్తీ అనుమానంతో 16 నమూనాలను సేకరించారు. ప్రజారోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని నిబంధనలు ఉల్లంఘించిన 8 సంస్థల ఈూాంఎ లైసెన్సులను సస్పెండ్ చేసి, వ్యాపార కార్యకలాపాలను వెంటనే నిలిపివేయాలని ఆదేశించారు. మరో 5 సంస్థలకు లోపాల సవరణ కోసం ఇంప్రూవ్‌మెంట్ నోటీసులు జారీ చేయనున్నారు. బాచుపల్లిలోని లక్కీ రెస్టారెంట్‌లో భారీగా బొద్దింకలు, అపరిశుభ్ర పరిస్థితులతో పాటు ఈూాంఎ లైసెన్స్ లేకుండా నిర్వహిస్తున్నట్లు గుర్తించి మూసివేశారు. తనిఖీల్లో గడువు ముగిసిన ఆహార పదార్థాలను అధికారులు పారబోశారు.

## మెదక్ పట్టణంలోని చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన

**బిజెపి పార్టీ మెదక్ జిల్లా మాజీ అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్**



మెదక్ ప్రతినిధి( ప్రశ్న న్యూస్ ) మెదక్ పట్టణంలోని ఓ బి సి మోర్చా ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించిన మెదక్ జిల్లా బిజెపి పార్టీ మాజీ అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో హక్కుల కోసం ధైర్యంగా పోరాడిన వీరనారి చాకలి ఐలమ్మ స్ఫూర్తి దాయకం భూస్వాముల పెత్తందారి వ్యవస్థకు ఎదురు నిలిచి తన హక్కుల కోసం పోరాడిన ఆమె ధైర్యం తెలంగాణ చరిత్ర ప్రత్యేక స్థానం సంపాదించుకుందని మెదక్ జిల్లా బిజెపి పార్టీ మాజీ జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్ తెలిపారు ఈ కార్యక్రమంలో ఓబిసి మోర్చా రాష్ట్ర నాయకులు గడ్డం కాశీనాథ్, నాయిని ప్రసాద్, బెండ వీణ, ఎం ఎల్ ఎన్ రెడ్డి, పబ్బా లక్ష్మణ్, సంగీత, శివ, భాను, తదితరులు పాల్గొన్నారు.

# మెదక్ టూరిజం అభివృద్ధిలో కలెక్టర్ ప్రతిమాసింగ్ దక్కిన అరుదైన గౌరవం

**మెదక్ టూరిజం అభివృద్ధికి విశేష కృషి చేసిన మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ ను అభినందించిన ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క**

మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్ ) హైదరాబాద్ శిల్పారామం లో ఉప ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రతిష్టాత్మక అవార్డు. కలెక్టర్‌కు అభినందనలు తెలిపిన ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, టూరిజం శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, టూరిజం సెక్రటరీ వాణి ప్రసాద్, జిల్లా అధికారులుప్రపంచ పర్యాటక దినోత్సవం (వరల్డ్ టూరిజం డే) పురస్కరించుకుని హైదరాబాద్ శిల్పారామం లోని రాష్ట్ర పర్యాటక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో జిల్లా కలెక్టర్‌కు ప్రతిష్టాత్మక "ఉత్తమ పర్యాటక ప్రతిభ అవార్డు" లభించింది. రాష్ట్ర రాజధానిలో ఘనంగా జరిగిన ఈ కార్యక్రమంలో గౌరవ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి గారు ముఖ్య అతిథిగా విచ్చేసి, జిల్లా కలెక్టర్‌కు ఈ అవార్డును అందజేసి ఘనంగా సత్కరించారు.జిల్లాలో పర్యాటక రంగ అభివృద్ధికి, చారిత్రక కట్టడాల సంరక్షణకు, పర్యాటకులకు కల్పించిన మెరుగైన వసతుల విషయంలో జిల్లా యంత్రాంగం చూపిన అద్భుత ప్రతిభకు గానూ ఈ పురస్కారం దక్కింది.ఈ సందర్భంగా గౌరవ ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ:రాష్ట్రంలో పర్యాటక రంగాన్ని అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. జిల్లాలో పర్యాటక ప్రాంతాలను గుర్తించి, వాటిని పర్యాటక హబ్‌లుగా తీర్చిదిద్దడంలో జిల్లా మెదక్ కలెక్టర్ తీసుకున్న చొరవను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. రాబోయే రోజుల్లో మరిన్ని వినూత్న కార్యక్రమాలతో పర్యాటక రంగాన్ని మరింత ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.

**అవార్డు గ్రహీత, జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ.**




ఈ ప్రతిష్టాత్మక అవార్డును అందుకోవడం పట్ల కలెక్టర్ హర్షం వ్యక్తం చేశారు. గౌరవ ఉప ముఖ్యమంత్రి చేతుల మీదుగా ఈ పురస్కారం అందుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ అవార్డు రావడం వెనుక జిల్లా పర్యాటక శాఖ అధికారులు, సిబ్బంది మీడియా,ప్రజల సహకారం ఎంతో ఉందన్నారు.ఈ పురస్కారం తమపై బాధ్యతను మరింత పెంచిందని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి తో పాటు, వివిధ శాఖల ఉన్నతాధికారులు, పర్యాటక రంగ ప్రముఖులు మరియు ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## విజ్ఞానగిరిలో తవ్వకాలపై ఆగ్రహం

**యంత్రాలను సీజ్ చేసి. కేసులు నమోదు చేయాలి**

**మధుసూదన్‌రెడ్డి**



శ్రీ కాళహస్తి ( ప్రశ్న న్యూస్ ) శ్రీకాళహస్తి: విజ్ఞానగిరి కుమారస్వామి తిప్పపై ఉన్న శ్రీ సుబ్రహ్మణ్యస్వామి కొండలో జరుగుతున్నట్లు ఆరోపణలు వస్తున్న తవ్వకాలపై వైయస్సార్ సీనియర్ నాయకుడు, మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం తవ్వకాలు జరిగిన ప్రాంతాన్ని ఆయన పరిశీలించారు. దేవస్థాన భూముల్లో అక్రమ తవ్వకాలు, ఆక్రమణలకు పాల్పడుతున్న వారిపై కేసులు నమోదు చేసి, తవ్వకాలకు ఉపయోగించిన యంత్రాలు, ట్రాక్టర్లను సీజ్ చేయాలని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేల ఏళ్ల చరిత్ర కలిగిన శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో దేవుడి కొండనే తవ్వుతున్నా అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. కుమారస్వామి కొండను ఆక్రమించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు. ఆలయ సిబ్బంది అక్రమ నిర్మాణాలను అడ్డుకున్నప్పటికీ తవ్వకాలకు ఉపయోగించిన యంత్రాలను సీజ్ చేయకుండా వెనక్కి పంపడంపై అనుమానాలు వ్యక్తం చేశారు. దీనిపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు.సనాతన ధర్మం, హిందూత్వం గురించి మాట్లాడే ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ శ్రీకాళహస్తిలో జరుగుతున్న పరిణామాలపై స్పందించాలని మధుసూదన్‌రెడ్డి డిమాండ్ చేశారు. దేవుడి ఆస్తుల పరిరక్షణకు చర్యలు తీసుకోవాలని కోరారు గతంలో ఆరు ఇళ్లను ఖాళీ చేయించి వినాయకుడి మండపం, పిల్లర్ల నిర్మాణాలు పూర్తి చేసి దేవుడి ఆస్తిని కాపాడామని తెలిపారు. ప్రస్తుతం ఎలాంటి అనుమతులు లేకుండా చారిత్రక ప్రాధాన్యం ఉన్న ప్రాంతంలో తవ్వకాలు చేస్తున్నారని ఆరోపించారు.తక్షణమే విచారణ జరిపి బాధ్యులపై కేసులు నమోదు చేయకపోతే జిల్లా నాయకులతో కలిసి పెద్దఎత్తున ధర్నాలు, ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో దేవస్థానం మాజీ చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు, ఉత్తరాజీ శరవణకుమార్, కంఠా ఉదయ్‌కుమార్, మున్నా రాయల్, బుల్లెట్ జైశ్యామ్ రాయల్, శ్రీవారి సురేష్, తిరుమల చౌదరి, పి.ఎం.చంద్ర, ముని కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచంలో అత్యంత అరుదైన పథకం సీఎం బ్రేక్ ఫాస్ట్ పథకం

**మంత్రి వివేక్ వెంకటస్వామి**





మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్ ) శనివారం మెదక్ పట్టణంలోనీ మార్కెట్ యార్డ్ లో నూతనంగా నిర్మించిన కేంద్రీకృత కిచెన్ ను మంత్రి వివేక్ వెంకటస్వామి, శాసన సభ్యులు మైనంపల్లి రోహిత్ రావు,జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ తో కలిసి ప్రారంభించారు. కేంద్రీకృత కిచెన్ యంత్రాలకు పరిశీలించి వాటి సామర్థ్యం ను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మెదక్ పట్టణంలోని ఒక ప్రైవేట్ ఫంక్షనల్ లో ప్రభుత్వ విద్యార్థులకు అల్పాహారం వడ్డించి , విద్యార్థులతో పాటు కలిసి అల్పారాన్ని తిన్నారు. అల్పాహారం ఎలా ఉందని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ.. ఎన్నికల్లో హామీ ఇచ్చి ముఖ్యమంత్రి అల్పాహారం పథకం అమలు చేస్తున్నామన్నారు. నాణ్యమైన, పౌష్టికరమైన అల్పాహారం అందించడమే ముఖ్య ఉద్దేశం అన్నారు.హరికృష్ణ మూమెంట్ టీంకు ధన్యవాదాలు తెలిపారు. విద్యార్థులు క్రమశిక్షణతో ఉండి చదువుకోవాలన్నారు. పాఠశాలలకుమార్నింగ్ 8:30 కి టిఫిన్ వస్తుందనీ,రాష్ట్రవ్యాప్తంగా 36 కిచన్ లు ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు. ముఖ్యమంత్రి అల్పాహార పథకం ద్వారా పాఠశాలలో విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరుగుతుందన్నారు. ఇప్పటికే 10 వేల టీచర్స్ భర్తీ చేశాం అని,మెదక్ లో యంగ్ ఇండియా స్కూల్ ను 2,500 మంది విద్యార్థులకు వచ్చే సంవత్సరం నుండి ప్రారంభిస్తామన్నారు. మెదక్ కు100 కోట్ల తో పబ్లిక్స్ స్కూల్ కూడా వచ్చిందని, తెలంగాణలో 12 తరగతి విద్యార్థుల వరకు అల్పాహార పథకాన్ని అందిస్తామన్నారు. అల్పాహార పథకం రాష్ట్రవ్యాప్తంగా 20 లక్షల మంది విద్యార్థుల కు ఇస్తున్నాం అని, టెక్నాలజీ కోసం నూతనంగా చౌషె సెంటర్ ప్రారంభించామని, అందులో శిక్షణ పొందిన వారికిఉద్యోగాలు కల్పిస్తామన్నారు.మెదక్ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి అల్పాహార పథకం ద్వారా నాణ్యమైన , పౌష్టికాహారం అందించి,విద్య వైద్యం పై దృష్టి సారిస్తున్నామన్నారు.మెదక్ లో యంగ్ ఇండియా స్కూల్ ప్రారంభించి మెదక్ విద్యార్థుల యొక్క భవిష్యత్ ను ఉన్నతంగా తీర్చిదిద్దామన్నారు.

**చారిటబుల్ ట్రస్ట్ ఆంధ్రప్రదేశ్ తెలంగాణ అధ్యక్షులు**

హరే కృష్ణ మూవ్‌మెంట్ ఛారిటబుల్ ఫౌండేషన్ (హెచ్‌కెఎంసిఎఫ్) అధ్యక్షుడు, అక్షయ పాత్ర ఫౌండేషన్ (టిజి & ఆంధ్రప్రదేశ్) ప్రాంతీయ అధ్యక్షుడు హిస్ గ్రేస్ శ్రీ సత్య గౌర చంద్ర దాస (ఎం.టెక్., ఐఐటి మద్రాస్), మాట్లాడుతూ... జిల్లాలో 30 వేల మంది విద్యార్థులకు బ్రేక్ ఫాస్ట్ అందిస్తున్నామన్నారు. తెలంగాణ ప్రభుత్వాన్ని ఆదర్శంగా తీసుకుని ఈ బృహత్తర కార్యక్రమం నిర్వహిస్తున్నామని, కేంద్రీకృత కిచెన్ ను మొదట కొడంగల్ లో ప్రారంభించామన్నారు. కొడంగల్ లో ఆదర్శంగా తీసుకుని రాష్ట్రవ్యాప్తంగా విస్తరిస్తున్నామని తెలిపారు. ఈ పథకం ద్వారా కొడంగల్ పరిసర పాఠశాలలో 20% విద్యార్థులు అదనంగా పాఠశాలలో చేరుతున్నారన్నారు.కిచెన్ షెడ్ ను 40 రోజుల్లో పూర్తి చేశామన్నారు. జిల్లా ప్రజలందరూ సహకారంతో ముందుకెళ్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో డిఆర్ఓ అంబదాస్ రాజేశ్వర్, తాసిల్దార్ లక్ష్మణ్ బాబు, జిల్లా విద్యాశాఖ అధికారి రాజు, జజుూ ఎఖవీజఖీ శ్రీ కౌంతేయదాస ప్రభుజి, పిఆర్ ఇన్చార్జి శ్రీ రవిలోచన దాస ప్రభువుజి ,మున్సిపల్ చైర్మన్ రాధిక భూపతి రాజు, వైస్ చైర్మన్ దొంతి నరేష్ గౌడ్, డిసిసి అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మ్యడం బాలకృష్ణ, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తితోనే తెలంగాణ ఐలమ్మ జయంతి

**వర్ధంతి వేడుకలను అధికారికంగా నిర్వహించిన ఘనత కేసీఆర్‌దే: మాజీ మంత్రి హరీశ్‌రావు**



గజ్వేల్ ( ప్రశ్న న్యూస్ ) భూమి కోసం, భుక్తి కోసం, ఆత్మగౌరవం కోసం పోరాడిన వీరనారి చాకలి ఐలమ్మ తెలంగాణ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. అణచివేతకు వ్యతిరేకంగా ఆమె సాగించిన పోరాటం మహిళా శక్తికి, ఆత్మగౌరవానికి, సామాజిక చైతన్యానికి ప్రతీకగా నిలిచిందన్నారు.గజ్వేల్ పట్టణంలో చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ఎమ్మెల్సీ యాదవ రెడ్డి, గజ్వేల్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఇన్‌చార్జి వంటేరు ప్రతాప్‌రెడ్డితో కలిసి హరీశ్‌రావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఐలమ్మ పోరాట చరిత్రను ఆయన గుర్తు చేశారు. నిజాం కాలంలో భూస్వామ్య దోపిడీ, వెట్టి చాకిరీ వంటి అణచివేతలకు వ్యతిరేకంగా సాగిన తెలంగాణ రైతాంగ పోరాటంలో ఐలమ్మ కీలక పాత్ర పోషించారని తెలిపారు. తన భూమి, పంటను కాపాడుకోవడంతో పాటు అణగారిన వర్గాల ఆత్మగౌరవం కోసం ఆమె ధైర్యంగా పోరాడారని, ఆమె జీవితం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు."చాకలి ఐలమ్మ అంటే ఒక పేరు కాదు.. ఒక పోరాట స్ఫూర్తి" అని హరీశ్‌రావు అన్నారు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఐలమ్మ జయంతి, వర్ధంతి వేడుకలను అధికారికంగా నిర్వహించడంతో పాటు ఆమె పేరును చిరస్థాయిగా నిలిపే కార్యక్రమాలకు ప్రత్యేక శ్రద్ధ చూపారని తెలిపారు. గజ్వేల్‌లో ఐలమ్మ భవన్ నిర్మాణానికి రూ.కోటి నిధులు కేటాయించి భవనాన్ని నిర్మించారని పేర్కొన్నారు. ఈ భవనం ఐలమ్మ పోరాట స్ఫూర్తికి ప్రతీకగా నిలుస్తోందన్నారు.అలాగే పాండవుల చెరువును సుందరీకరించి ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చామని, కొండపోచమ్మ, మల్లన్నసాగర్ ప్రాజెక్టుల ద్వారా గజ్వేల్ నియోజకవర్గంలో సాగునీటి సమస్యను పరిష్కరించేందుకు కేసీఆర్ కృషి చేశారని హరీశ్‌రావు అన్నారు.ప్రస్తుత ప్రభుత్వంపై విమర్శలు చేస్తూ.. గత ప్రభుత్వ హయాంలో నిర్మించిన రోడ్లు, ఆసుపత్రులు, ఇతర అభివృద్ధి పనుల నిర్వహణపై తగిన శ్రద్ధ చూపడం లేదని ఆరోపించారు. పేదలకు మెరుగైన వైద్యం అందించేలా నిర్మించిన ప్రభుత్వ ఆసుపత్రుల్లో సిబ్బంది, మందుల కొరత ఉందని విమర్శించారు.చాకలి ఐలమ్మ వంటి ధైర్యశాలి మహిళల పోరాట చరిత్రను ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని, వారి స్ఫూర్తితో యువత ముందుకు సాగాలని ఎమ్మెల్సీ యాదవ రెడ్డి, వంటేరు ప్రతాప్‌రెడ్డి పిలుపునిచ్చారు.కార్యక్రమంలో నాయకులు, రజక సంఘం ప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కంటోన్మెంట్ అధికారుల పై సీరియస్:ఈటెల రాజేందర్

కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్) మల్కాజిగిరి పార్లమెంట్ పరిధిలోని సికింద్రాబాద్ కంటోన్మెంట్ ప్రాంతంలో పేద ప్రజలపై జరుగుతున్న అన్యాయాలు,వేధింపులపై ఎంపి.ఈటల రాజేందర్ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు.కంటోన్మెంట్‌లో బడాబాబుల బంగ్లాలకు, 99 సంవత్సరాల లీజుల పేరుతో కోట్ల సంపాదన గడిస్తున్న వారికి ఎలాంటి నోటీసులు ఇవ్వని అధికారులు.. 30 నుంచి 50 గజాలలో 90-100 ఏళ్లుగా రేకుల షెడ్లలో నివసించే నిరుపేదలను మాత్రం నిత్యం వేధిస్తున్నారని మండిపడ్డారు.పేదల ఇళ్లను కూల్చివేస్తూ వారి పొట్ట కొడుతున్న అధికారుల తీరుపై బాధితులను,స్థానిక నాయకులతో కలిసి పరామర్శించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ:మల్కాజిగిరి పార్లమెంటు సభ్యుడిగా బాధ్యతలు చేపట్టి రెండేళ్ల నాలుగు నెలలు గడిచినా, సికింద్రాబాద్ కంటోన్మెంట్ లో మాత్రం పేదల బతుకులు ఇంకా విషవలయాలుగానే మారాయని,ఎక్కడ చూసినా కన్నీళ్లే తప్ప సుఖం కనిపించడం లేదని ఎంపీ ఈటల రాజేందర్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.కంటోన్మెంట్ లో పేదల ఇళ్ల కూల్చివేతలు,జరుగుతున్న వేధింపులు,అలాగే వివాదాస్పద సర్వే నెంబర్ 157/1 భూముల అన్యాక్రాంతంపై ఆయన బాధితులు,స్థానిక నాయకులను (నర్మద మల్లికార్జున్,పరశురామ్, బి.ఎన్. శ్రీనివాస్) కలిసి పరామర్శించారు.అప్పట్లో బ్రిటిష్ సైన్యం ఇక్కడ ఉన్నప్పుడు,ఆర్మీ సిబ్బందికి సేవలు అందించేందుకు (ధోభీ ఘాట్లు,కటింగ్ పనులు,ఇళ్ల పనులు, వాచ్‌మెన్‌లుగా) వచ్చిన పేద ప్రజలకు 90, 100 ఏళ్ల కిందటే 40 నుంచి 60 గజాల స్థలాల్లో ఇళ్లు కట్టించిచ్చారని ఈటల గుర్తుచేశారు.కానీ నేడు అదే కంటోన్మెంట్‌లో పేదలు బతక కుండా నిత్యం నోటీసులు ఇస్తూ,ఇళ్లను కూల్చివేస్తూ హింసిస్తున్నారని మండిపడ్డారు."కంటోన్మెంట్‌లో బడా బంగ్లాలు 99 సంవత్సరాల లీజు పేరుతో ఉన్నా వాటికి ఒక్క నోటీస్ రాదు,ఎటువంటి ఇబ్బంది పెట్టరు.కానీ 20 నుంచి 50 గజాల్లో 90-100 ఏళ్లుగా చిన్న చిన్న రేకుల షెడ్లలో బతికే పేదలకు మాత్రం వరుసగా నోటీసులు వస్తున్నాయి" అని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.అధికారుల ఈ పిచ్చి పనులను వెంటనే బంద్ చేయాలని డిమాండ్ చేశారు.ఒకప్పుడు హైదరాబాద్‌తో పోలిస్తే ఎంతో సుఖవంతంగా, మంచి టౌన్‌లా ఉన్న కంటోన్మెంట్... ఈరోజు అధికారుల మిలిటరీ రూల్ కారణంగా ప్రజలకు శాపంగా మారిందని ధ్వజమెత్తారు.అంబేద్కర్ నగర్,పికెట్,బొల్లారం,మర్ద్ ఫోర్ట్,అన్నానగర్, సాయిబాబా నగర్ వంటి ప్రాంతాల్లో పేదల పై అధికారులు చేస్తున్న ప్రతాపాన్ని తీవ్రంగా ఖండించారు.ఈ కష్టాలపై ఇప్పటికే కేంద్ర రక్షణ శాఖ మంత్రికి వివరించినట్లు ఈటల తెలిపారు.స్థానిక నాయకులతో కలిసి తొలుత కోర్టు ద్వారా స్టే తెచ్చి పేదలను కాపాడుతామని స్పష్టం చేశారు.అవసరమైతే తానే నేరుగా కేంద్రం దగ్గరకు వెళ్లి,కంటోన్మెంట్ అధికారులు పెట్టే హింస భరించలేకపోతున్నామని, ఇక తామే యుద్ధం చేయాల్సి వస్తుందని పెద్దలకు వివరిస్తామని అన్నారు.అవసరమైతే వేలాది మంది పేదలతో కలిసి కంటోన్మెంట్ ఆఫీస్‌ను ముట్టడించి,సంగతి తేలుస్తామని అధికారులను హెచ్చరిస్తున్నా" అని ఆయన స్పష్టం చేశారు.

**మీడియా ప్రతినిధుల ప్రశ్నలకు ఎంపీ ఈటల సమాధానం:**

పేదలకు ఒక న్యాయం.. బడా బాబులకు మరో న్యాయమా?కంటోన్మెంట్‌లో కోట్ల రూపాయలు సంపాదిస్తూ ఫంక్షన్ హాల్స్ నడుపుకుంటున్న బంగ్లాల యజమానులతో అధికారులు కుమ్మక్కై అయిపోతారు,వారికి ఒక్క నోటీస్ రాదు.కోర్టు మెట్లు ఎక్కే స్తోమత,అడ్వకేట్లను పెట్టుకునే శక్తి,లక్షలాది రూపాయలు లంచాలు ఇచ్చే సామర్థ్యం లేని పేదవాడే లక్ష్యంగా ఈ దాడులు సాగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. లంచాలు ఇవ్వలేని, కోర్టులకు వెళ్లలేని పేదలు పడుతున్న వేదన వర్ణనాతీతమన్నారు.

పేదలకు అన్యాయం జరిగితే ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నా తాము పట్టించుకోమని, వారి పక్షాన కచ్చితంగా కొట్లాడుతామని తేల్చిచెప్పారు.అలిగే తిరుమల గిరి మండలం పరిధిలో ఉన్న సర్వే నెంబర్ 157/1 భూముల వివాదంపై ప్రశ్నలు,విమర్శలు:సర్వే నెంబర్ 157/1 అనేది పూర్తిగా ప్రభుత్వ భూమి(పోరంబోగు) అని,అదే సర్వే నెంబర్‌లో నాలుగు వందల స్థలాన్ని "సునిల్ అండ్ బ్రదర్స్" భూమిని ప్రభుత్వం మార్కెట్ పక్కన వేలం వేసింది.కొనుగోలు కూడా చేసిన వ్యక్తుల పేర్లు కూడా ఈటల వెల్లడించారు. అలాంటి చోట 9 ఎకరాల భూమి ప్రైవేటు పరం ఎలా అవుతుందని ఆయన ప్రశ్నించారు.ప్రభుత్వమే సరైన పత్రాలు సమర్పించి కాపాడాల్సిన చోట,'కంచె చేను మేసినట్లు' ప్రభుత్వమే తప్పుడు ధ్రువపత్రాలు సృష్టించి ప్రైవేటు వ్యక్తులు కోర్టులో గెలిచేలా సహకరిస్తున్నారని మండిపడ్డారు.ఈ విషయంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల మధ్య పరస్పర ఆరోపణలు కొనసాగుతున్నాయని ఎత్తి చూపారు.హైదరాబాద్ లో పేద ప్రజలకు నిలువ నీడ లేకుండా పోతున్న ప్రస్తుత తరుణంలో,ప్రభుత్వం వెంటనే స్పందించి 157/1 సర్వే నెంబర్‌లోని 9-10 ఎకరాల భూమిని స్వాధీనం చేసుకొని,అక్కడ పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు కట్టించి ఇవ్వాలని మొదటి నుండి డిమాండ్ చేస్తున్నానని అన్నారు.ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఇళ్లు కూల్చే ప్రభుత్వంగా, ప్రభుత్వ భూములను ప్రైవేట్‌కు కట్టబెట్టే బ్రోకర్‌లా అవతారం ఎత్తిందని ఈటల విమర్శించారు.కంచె చేను మేస్తే ప్రజలే కాపాడుకోవాలి.చాకలి ఐలమ్మ భూస్వాముల దౌర్జన్యాన్ని రోకలిబండతో ఎలా ఎదిరించిందో, హైదరాబాద్ ప్రజలకు కూడా ఆ చైతన్యం ఉండాలి.తెలంగాణ సమాజం అన్యాయాలను చూస్తూ ఊరుకోదు. తెలంగాణకు ఏ అన్యాయం జరిగినా నిలువరించే శక్తి, సత్తా ఇక్కడి ప్రజలకు ఉంది.దొడ్డి కొమురయ్య, చాకలి ఐలమ్మ వారసులం మేము అని చెప్తారు ఎక్కడ పోయింది ఆ స్ఫూర్తి అని ఆయన ప్రశ్నించారు.హైడ్రా, 22ఏ,మూసీ ప్రక్షాళన పేరుతో పేదల ఇళ్లు కూల్చుతున్నప్పుడు కూడా తానే పోరాడానని గుర్తుచేశారు.కంటోన్మెంట్‌లో పెద్దలకు ఊడిగం చేస్తూ పేదోడి పొట్టకొట్టే ఏ ప్రయత్నాన్ని కూడా సహించేది లేదని,దీనిపై తన పోరాటం నిరంతరం కొనసాగుతుందని ఎంపీ ఈటల రాజేందర్ స్పష్టం చేశారు.



**కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు దేవేందర్ 157/1 సర్వే నెంబర్ పై ఎంపీ కి ఫిర్యాదు చేయడం చర్చనీయాంశం అయింది.**

సొంత పార్టీ సీనియర్ నాయకులే సర్కార్ పై మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ కి ఫిర్యాదు చేయడం అందరిలో ఆశ్చర్యాన్ని కలిగిస్తోంది.

తిరుమల గిరి మండలం పరిధిలో ఉన్న సర్వే నెంబర్ 157/1 భూమి సుమారు ఎనిమిది ఎకరాల స్థలం అస్మాదీయుల పాలైంది.అది గాక గతంలో స్థానిక ఎమ్మెల్యే శ్రీ గణేష్ ఇదే స్థలంలో "ఇందిరమ్మ ఇళ్లు"నిర్మాణం చేయాలని సంబంధిత రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కి విజ్ఞప్తి చేసిన కొన్ని నెలలకే ప్రైవేటు వ్యక్తుల చేతుల్లో వెళ్లి పోవడం ఆయన తప్పు పట్టారు.దయచేసి ఎంపిగా మీరైనా ఈ విషయంపై ఆలోచించి పేదలకు న్యాయం చేయాలని పదే పదే విజ్ఞప్తి చేశారు దేవేందర్.

# జగిత్యాల పర్యాటక వైభవం

## ప్రకృతిని కాపాడుతూ ప్రయాణిద్దాం

**-చరిత్ర, ఆధ్యాత్మికత, ప్రకృతి సౌందర్యాల సమ్మేళనంగా జగిత్యాల జిల్లా**

**-తెలంగాణ పర్యాటక వైభవంలో జగిత్యాల జిల్లా ప్రత్యేక స్థానం**

**-ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా ప్రత్యేక కథనం**



జగిత్యాల జిల్లా కొత్త ప్రాంతాలను చూడాలనే ఆసక్తి, అక్కడి ప్రజల జీవన విధానం, ఆచార వ్యవహారాలు, సంస్కృతి, సంప్రదాయాలను తెలుసుకోవాలనే జిజ్ఞాస ప్రతి ఒక్కరిలోనూ ఉంటుంది. కుటుంబ సభ్యులు, స్నేహితులతో కలిసి చేసే ప్రయాణాలు మధురానుభూతులను మిగిల్చడం తో పాటు , రోజు వారి జీవన ప్రయాణంలో ఒత్తిడినితగ్గిస్తూ , మన పరిజ్ఞానాన్ని విస్తరింపజేస్తాయి. విభిన్న ప్రాంతాల సంస్కృతులను పరిచయం చేస్తాయి. ప్రకృతి అందాలను ఆస్వాదించే అవకాశం కల్పిస్తాయి. చరిత్రను తెలుసుకునే మార్గాన్ని చూపుతాయి.
అయితే పర్యాటకం తో పాటు బాధ్యత కూడా ఉండాలి. మన ప్రయాణం వల్ల ప్రకృతికి, చారిత్రక కట్టడాలకు, స్థానిక ప్రజల జీవన విధానానికి ఎలాంటి నష్టం కలగకుండా చూసుకోవాల్సిన బాధ్యత ప్రతి



పర్యాటకుడి పైనా ఉంది. పర్యావరణహిత, బాధ్యతాయుత పర్యాటకాన్ని ప్రోత్సహించడం ద్వారా భావితరాలకు మన సహజ, చారిత్రక, సాంస్కృతిక సంపదను అందించవచ్చు.ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా తెలంగాణ పర్యాటక వైభవాన్ని గుర్తుచేసుకోవడం సముచితం. తెలంగాణలో చారిత్రక, ఆధ్యాత్మిక, ప్రకృతి పర్యాటక ప్రాంతాలకు కొదవలేదు. వాటిలో జగిత్యాల జిల్లాకు ప్రత్యేకమైన స్థానం ఉంది.చరిత్ర, ఆధ్యాత్మికత, ప్రకృతి సౌందర్యం, గోదావరి నదీ సంస్కృతి, గ్రామీణ జీవన విధానం కలగలిసిన ప్రాంతంగా జగిత్యాల జిల్లా ప్రత్యేక గుర్తింపు పొందుతోంది. కొండలు, నదులు, దేవాలయాలు, కోటలు, పురాతన కట్టడాలు, పచ్చని పంట పొలాలు, గ్రామీణ వాతావరణం పర్యాటకులను ఆకట్టుకునే విశేష సంపదగా నిలుస్తున్నాయి.

### కొండగట్టు - జగిత్యాల పర్యాటకానికి మణిహారం

మల్యాల మండలం ముత్యంపేట గ్రామ పరిసరాల్లోని కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి క్షేత్రం జిల్లాలోనే కాకుండా తెలంగాణలో ప్రసిద్ధి చెందిన ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా నిలుస్తోంది. కొండల మధ్య ప్రకృతి ఒడిలో వెలసిన ఈ క్షేత్రానికి రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి భక్తులు తరలివస్తుంటారు.
కొండగట్టు ప్రత్యేకత కేవలం ఆలయానికే పరిమితం కాదు. ఆలయ పరిసరాల్లోని కొండలు, పచ్చని చెట్లు, వర్షాకాలంలో కనిపించే ప్రకృతి సోయగాలు సందర్శకులను విశేషంగా ఆకట్టుకుంటాయి. ఆధ్యాత్మికతతో పాటు ప్రకృతి అందాలను ఆస్వాదించగలిగే ప్రాంతంగా కొండగట్టు ప్రత్యేక గుర్తింపు పొందింది.
పర్యాటకుల రాక పెరుగుతున్న నేపథ్యంలో కొండగట్టు పరిసరాల్లో పరిశుభ్రత, పచ్చదనం, ప్లాస్టిక్ నియంత్రణ, వ్యర్థాల నిర్వహణకు ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం ఉంది.

### ధర్మపురి - గోదావరి తీరాన ఆధ్యాత్మిక వైభవం

గోదావరి నది తీరంలో వెలసిన ధర్మపురి జగిత్యాల జిల్లాలో మరో ప్రముఖ ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రం. శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయం ఇక్కడి ప్రధాన ఆకర్షణగా నిలుస్తోంది.
ఆలయ దర్శనంతో పాటు గోదావరి నదీ తీరంలోని ప్రకృతి అందాలు సందర్శకులను ఆకట్టుకుంటాయి. నదీ తీర ప్రాంతం భక్తులకు, పర్యాటకులకు ప్రశాంతమైన వాతావరణాన్ని అందిస్తుంది. ఆధ్యాత్మికత, నదీ సంస్కృతి, ప్రకృతి సౌందర్యం కలిసిన ప్రాంతంగా ధర్మపురి ప్రత్యేకతను సంతరించుకుంది.
గోదావరి నది జిల్లాలోని పలు ప్రాంతాలకు సహజసిద్ధమైన అందాన్ని అందిస్తోంది. నదితో ముడిపడిన స్థానిక సంస్కృతి, పండుగలు, సంప్రదాయాలు కూడా పర్యాటకులకు ఆసక్తిని కలిగిస్తాయి.

### జగిత్యాల కోట - చరిత్రకు సజీవ సాక్ష్యం

జగిత్యాల పట్టణంలోని చారిత్రక కోట జిల్లాకు గర్వకారణమైన వారసత్వ కట్టడాల్లో ఒకటి. నక్షత్రాకార నిర్మాణ శైలి, కోట చుట్టూ ఉన్న చారిత్రక నేపథ్యం పర్యాటకులను ఆకర్షించే అంశాలు.
చారిత్రక కట్టడాలు కేవలం రాళ్లు, గోడలు మాత్రమే కావు. అవి గత తరాల జీవన విధానం, నిర్మాణ నైపుణ్యం, పాలనా చరిత్రకు సజీవ సాక్ష్యాలు. అందువల్ల జగిత్యాల కోట వంటి వారసత్వ కట్టడాలను పరిరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత.




కొండగట్టు, ధర్మపురి, జగిత్యాల కోటలను అనుసంధానిస్తూ సమగ్ర పర్యాటక మార్గాలను అభివృద్ధి చేస్తే జిల్లాలో పర్యాటక అవకాశాలు మరింత విస్తరించే అవకాశం ఉంది.

### కోటిలింగాల - శాతవాహన చరిత్రకు నిలువెత్తు సాక్ష్యం

జగిత్యాల జిల్లా చారిత్రక వైభవాన్ని ప్రతిబింబించే అత్యంత ముఖ్యమైన ప్రాంతాల్లో కోటిలింగాల ఒకటి. గోదావరి, పెద్దవాగు సంగమ ప్రాంతంలో ఉన్న ఈ ప్రాంతానికి ప్రాచీన చరిత్రలో విశిష్ట స్థానం ఉంది.
ధర్మపురికి సుమారు 19 కిలోమీటర్లు, కరీంనగర్ కు సుమారు 55 కిలోమీటర్లు, హైదరాబాద్ కు సుమారు 218 కిలోమీటర్ల దూరంలో ఉన్న కోటిలింగాల ప్రస్తుతం గ్రామీణ వాతావరణంలో ఉన్నప్పటికీ, గతంలో అత్యంత ప్రాధాన్యం కలిగిన చారిత్రక ప్రాంతంగా వెలుగొందింది.
శాతవాహనుల కాలానికి సంబంధించిన నాణేలు, పురావస్తు అవశేషాలు ఈ ప్రాంత ప్రాచీనతను చాటుతున్నాయి. శాతవాహనుల తొలి రాజధానిగా కోటిలింగాల కు చారిత్రక ప్రాధాన్యం ఉంది. పురావస్తు తవ్వకాలలో లభించిన నాణేలు, మట్టి పాత్రలు, ఇతర అవశేషాలు అప్పటి



నాగరికత, వాణిజ్య కార్యకలాపాలపై విలువైన సమాచారాన్ని అందిస్తున్నాయి.గోదావరి తీరంలో ఉన్న కోటిలింగాల చారిత్రక ప్రాధాన్యం తో పాటు ప్రకృతి సౌందర్యానికి కూడా నిలయంగా ఉంది. శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు పరిసరాలు, గోదావరి బ్యాక్‌వాటర్ ప్రాంతం పర్యాటక అభివృద్ధికి అవకాశాలను కల్పిస్తున్నాయి. పర్యాటక శాఖ ఆధ్వర్యంలో బోటింగ్ వంటి సదుపాయాలు కూడా పర్యాటక ఆకర్షణను పెంచుతున్నాయి.కోటిలింగాల ను చరిత్ర, పురావస్తు, ఆధ్యాత్మికత, ప్రకృతి పర్యాటకాల ను కలిపిన ప్రత్యేక పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేసే అవకాశం ఉంది.

### వాల్గొండ - గోదావరి తీరాన త్రికూటాలయ వైభవం

జగిత్యాల జిల్లాలోని మల్లాపూర్ మండలంలోని వాల్గొండ గోదావరి నదీ తీరాన ఉన్న మరో చారిత్రక, ఆధ్యాత్మిక ప్రదేశం. గోదావరి ఒడ్డున కొండ ప్రాంతం వైపు వాలుగా ఉన్న భౌగోళిక స్వరూపం కారణంగా ఈ ప్రాంతానికి వాల్గొండ అనే పేరు ఏర్పడినట్లు స్థానిక చరిత్రలో పేర్కొంటారు.
గోదావరి తీరంలోని గుట్టపై ఉన్న త్రికూటాలయం ఈ ప్రాంతానికి ప్రత్యేక ఆకర్షణ. చాళుక్యుల కళా రీతులను ప్రతిబింబించే నిర్మాణ శైలి ఈ ఆలయానికి చారిత్రక ప్రాధాన్యాన్ని కల్పిస్తోంది. రాయికల్ ప్రాంతంలోని త్రికూటాలయ నిర్మాణ శైలిని పోలిన శిల్పకళా లక్షణాలు ఇక్కడ కనిపిస్తాయి.
వాల్గొండ చుట్టూ పచ్చని పంట పొలాలు, గుట్టలు, గోదావరి నదీ ప్రవాహం, ప్రకృతి సిద్ధమైన అందాలు పర్యాటకులను ఆకర్షిస్తాయి. పక్షుల సందడి, పంట పొలాల మధ్య గ్రామీణ వాతావరణం ఈ ప్రాంతానికి మరింత రమణీయతను అందిస్తున్నాయి.
ప్రకృతి అందాలతో పాటు చారిత్రక, ఆధ్యాత్మిక ప్రాధాన్యం ఉన్న వాల్గొండ ను పర్యాటక పటంలో మరింతగా పరిచయం చేయాల్సిన అవసరం ఉంది.

### రాయికల్, మెట్‌పల్లి ప్రాంతాలు - గ్రామీణ పర్యాటకానికి అవకాశాలు

జిల్లాలోని రాయికల్, మెట్‌పల్లి ప్రాంతాలు గ్రామీణ జీవన విధానం, వ్యవసాయ సంస్కృతి, స్థానిక ఆహార సంప్రదాయాలు, జానపద కళలను పరిచయం చేసే అవకాశాలను కలిగి ఉన్నాయి.
గ్రామీణ పర్యాటకాన్ని ప్రోత్సహించడం ద్వారా స్థానిక ప్రజలకు అదనపు ఆదాయ మార్గాలు ఏర్పడవచ్చు. స్థానికంగా తయారయ్యే ఆహార పదార్థాలు, హస్తకళలు, వ్యవసాయ ఉత్పత్తులకు మార్కెట్ లభించవచ్చు. స్థానిక యువతకు టూరిస్ట్ గైడ్లు, హోమ్‌స్టేలు, రవాణా, ఆతిథ్య రంగాల్లో ఉపాధి అవకాశాలు కల్పించవచ్చు.

### గోదావరి - జగిత్యాల పర్యాటకానికి సహజ వరం

గోదావరి నది జగిత్యాల జిల్లాకు ప్రకృతి ప్రసాదించిన గొప్ప వరం. గోదావరి తీర ప్రాంతాల్లోని పచ్చని పొలాలు, గుట్టలు, నదీ ప్రవాహం, గ్రామీణ వాతావరణం పర్యాటకులను ఆకట్టుకునే సహజ వనరులు.
కోటిలింగాల, వాల్గొండ, ధర్మపురి తదితర గోదావరి పరివాహక ప్రాంతాలను అనుసంధానం చేస్తూ పర్యావరణహిత పర్యాటక మార్గాలను అభివృద్ధి చేయవచ్చు. అయితే నదీ పర్యాటక అభివృద్ధి పేరుతో గోదావరి నదిని, నదీ పరిసరాలను కలుషితం చేయకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలి.

### పర్యాటక ప్రాంతాల్లో పరిశుభ్రతే ప్రధాన బాధ్యత

పర్యాటక ప్రాంతాల అందాన్ని కాపాడటంలో పరిశుభ్రత కీలకం. కొండగట్టు, ధర్మపురి, కోటిలింగాల, వాల్గొండ తదితర ప్రాంతాల్లో ప్లాస్టిక్ వ్యర్థాలు పేరుకుపోకుండా చర్యలు తీసుకోవాలి.
ప్రతి పర్యాటకుడు చెత్తను నిర్దేశిత ప్రదేశాల్లోని చెత్త కుండీల్లోనే వేయాలి. సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను తగ్గించాలి. పునర్వినియోగ సీసాలు, సంచులను వినియోగించాలి. గోదావరి నదిలో చెత్త, ప్లాస్టిక్, పూజా సామగ్రిని పడవేయకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలి.

### స్థానికులకు ప్రయోజనం కలిగేలా పర్యాటక అభివృద్ధి

పర్యాటకం అభివృద్ధి చెందితే దాని ప్రయోజనం స్థానిక ప్రజలకు చేరాలి. స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పెరగాలి. మహిళా సంఘాలు తయారు చేసే ఉత్పత్తులకు మార్కెట్ లభించాలి. స్థానిక కళాకారులు, హస్తకళాకారులను ప్రోత్సహించాలి.
స్థానిక ఆహార పదార్థాలు, జానపద కళలు, గ్రామీణ జీవన విధానాన్ని పర్యాటకులకు పరిచయం చేయడం ద్వారా జగిత్యాల ప్రత్యేకతను మరింతగా చాటవచ్చు.

### విద్యార్థుల్లో పర్యావరణ స్పృహ పెంపొందించాలి

పర్యాటక ప్రాంతాల పరిరక్షణపై విద్యార్థుల్లో చిన్ననాటి నుంచే అవగాహన కల్పించాలి. స్థానిక చరిత్ర, వారసత్వ కట్టడాలు, ప్రకృతి వనరుల ప్రాధాన్యాన్ని వారికి వివరించాలి.
కొండగట్టు , ధర్మపురి ఆలయాల చరిత్ర, ఆధ్యాత్మిక విశిష్టత, సాంస్కృతిక ప్రాధాన్యం మరియు జగిత్యాల కోట ప్రత్యేకత, కోటిలింగాల శాతవాహన చరిత్ర, వాల్గొండ త్రికూటాలయ విశిష్టతలను విద్యార్థులకు పరిచయం





చేయాలి. పర్యాటక ప్రాంతాల్లో పరిశుభ్రత, మొక్కల సంరక్షణ కార్యక్రమాల్లో విద్యార్థులను భాగస్వాములను చేయాలి.

### అభివృద్ధి పేరుతో ప్రకృతికి నష్టం చేయొద్దు

పర్యాటక రంగం అభివృద్ధి చెందాల్సిందే. అయితే అభివృద్ధి పేరుతో ప్రకృతిని దెబ్బతీయకూడదు. పర్యాటక ప్రాంతాలను అనవసరమైన



కాంక్రీట్ నిర్మాణాలతో నింపకుండా, స్థానిక పర్యావరణ పరిస్థితులకు అనుగుణంగా మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయాలి.
కొండలు, నదులు, చెట్లు, పక్షులు, వన్యప్రాణులు, చారిత్రక కట్టడాలు పర్యాటకానికి మూలసంపద. వాటిని సంరక్షిస్తూ అభివృద్ధి చేయడమే సుస్థిర పర్యాటకానికి నిజమైన అర్థం.

### జగిత్యాల పర్యాటక వైభవాన్ని ప్రపంచానికి చాటుదాం

కొండగట్టు ఆధ్యాత్మికతకు ప్రతీకగా నిలిస్తే.. ధర్మపురి గోదావరి తీర ఆధ్యాత్మిక వైభవానికి ప్రతీకగా నిలుస్తోంది. జగిత్యాల కోట చారిత్రక వారసత్వానికి గుర్తుగా నిలుస్తోంది. కోటిలింగాల శాతవాహనుల ప్రాచీన చరిత్రను గుర్తుచేస్తోంది. వాల్గొండ చాళుక్యుల కాలపు త్రికూటాలయ నిర్మాణ కళకు, గోదావరి తీర ప్రకృతి సౌందర్యానికి ప్రతీకగా నిలుస్తోంది. ఈ వైవిధ్యాన్ని సమర్థంగా ప్రచారం చేస్తూ, పర్యాటక ప్రాంతాలను పరస్పరం అనుసంధానం చేస్తే జగిత్యాల జిల్లాలో పర్యాటక రంగానికి మరింత విస్తృత అవకాశాలు ఏర్పడతాయి. అదే సమయంలో స్థానికులకు ఉపాధి, వ్యాపార అవకాశాలు పెరగడంతో జిల్లా ఆర్థికాభివృద్ధికి కూడా పర్యాటకం దోహదపడుతుంది.

### బాధ్యతాయుత పర్యాటకమే భవిష్యత్ మార్గం

పర్యాటకం మన ఆనందం కోసం మాత్రమే కాదు. మన చరిత్రను తెలుసుకోవడానికి, సంస్కృతిని అర్థం చేసుకోవడానికి, ప్రకృతిని ఆస్వాదించడానికి ఒక గొప్ప అవకాశం.
కొండగట్టుకు వెళ్తే కొండల పరిశుభ్రతను కాపాడాలి.
ధర్మపురికి వెళ్తే గోదావరిని కలుషితం చేయకూడదు.
జగిత్యాల కోటను సందర్శిస్తే చారిత్రక కట్టడాన్ని గౌరవించాలి.



వంగరి శ్రీధర్
జిల్లా పౌర సంబంధాల అధికారి








కోటిలింగాల కు వెళ్తే పురావస్తు అవశేషాలను సంరక్షించాలి.
వాల్గొండను సందర్శిస్తే ఆలయ వైభవంతో పాటు ప్రకృతి సౌందర్యాన్ని కాపాడాలి.
గ్రామీణ ప్రాంతాలను సందర్శిస్తే స్థానిక ప్రజల జీవన విధానాన్ని గౌరవించాలి.
ప్రకృతిని ఆస్వాదిద్దాం.. కానీ ప్రకృతిని నాశనం చేయకూడదు.
చరిత్రను తెలుసుకుందాం.. కానీ చారిత్రక కట్టడాలను దెబ్బతీయకూడదు.
స్థానిక సంస్కృతిని తెలుసుకుందాం.. కానీ స్థానికుల మనోభావాలను గౌరవించాలి.
జగిత్యాల పర్యాటక సంపదను ప్రపంచానికి పరిచయం చేయాల్సిన అవసరం ఎంత ఉందో, దానిని భావితరాల కోసం సంరక్షించాల్సిన బాధ్యత కూడా అంతే ఉంది.
పర్యాటకం స్థానికులకు ఉపాధి ఇవ్వాలి.
పర్యాటకం ప్రకృతిని రక్షించాలి.
పర్యాటకం చరిత్రను కాపాడాలి.
పర్యాటకం భావితరాలకు సంపదను అందించాలి.
"ప్రకృతిని కాపాడుతూ.. పర్యావరణ సమతుల్యతను పరిరక్షిస్తూ.. భావి తరాలకు మన జగిత్యాల సహజ, చారిత్రక, సాంస్కృతిక వారసత్వాన్ని అందించడం మనందరి బాధ్యత. జగిత్యాల జిల్లా పర్యాటక వైభవాన్ని ప్రపంచానికి చాటుతూ, ప్రకృతితో మమేకమైన బాధ్యతాయుత పర్యాటకాన్ని ప్రోత్సహిద్దాం."

## సాహసం చేయాలంటే..

# పారమ్మకొండకు రండి

- మన్యం పర్యాటక వైభవానికి కొత్త చిరునామా
- ప్రపంచ పర్యాటక దినోత్సవ వేడుకల్లో : మంత్రి సంధ్యారాణి, కలెక్టర్ ప్రభాకరరెడ్డి



**పార్వతీపురం(ప్రశ్న న్యూస్)** కొండలు.. లోయలు.. జలపాతాలు.. పచ్చని ప్రకృతి.. ఆధ్యాత్మిక వైభవం.. సాహస యాత్ర.. ఆరోగ్యానికి మేలు చేసే నడక.. అన్నీ ఒకేచోట కలగలిసిన పారమ్మకొండ ఇక రాష్ట్ర పర్యాటక పటంలో ప్రత్యేక ఆకర్షణగా నిలవనుంది.

**"సాహసం చేయాలంటే పారమ్మకొండకు రండి"** అంటూ జిల్లా యంత్రాంగం పర్యాటకులను ఆహ్వానిస్తోంది. ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం పాచిపెంట మండలంలోని పారమ్మకొండ వద్ద పర్యాటక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలు ఘనంగా జరిగాయి.రాష్ట్ర స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి, జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకరరెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ముందుగా పారమ్మతల్లిని దర్శించుకున్న అనంతరం ఆలయ అధికారులు వారికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. డప్పు వాయిద్యాలు, దింసా నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

**అరకు.. ఊటీ తరహాలో మన్యం** ప్రపంచ పర్యాటక దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన మంత్రి సంధ్యారాణి.. అరకు, ఊటీ తరహాలో పార్వతీపురం మన్యం జిల్లాలోనూ అద్భుతమైన ప్రకృతి అందాలు ఉన్నాయని అన్నారు. కొండలు, లోయలు, జలపాతాలు, గిరిజన సంస్కృతి, ఆధ్యాత్మిక ప్రాంతాలతో జిల్లాను పర్యాటక హబ్‌గా తీర్చిదిద్దే అవకాశం ఉందని పేర్కొన్నారు.పారమ్మకొండకు రహదారి నిర్మాణం కోసం ఎమ్మెల్యేగా గెలిచి మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం చేసిన తొలి సంతకం ఫైల్‌పైనే పెట్టినట్లు ఆమె గుర్తుచేశారు. ప్రస్తుతం రహదారి నిర్మాణం పూర్తయిందని తెలిపారు.

**16వ శతాబ్దపు ఆలయం** పారమ్మకొండ వద్ద ఉన్న ఆలయానికి చారిత్రక ప్రాధాన్యం ఉందని మంత్రి తెలిపారు. 16వ శతాబ్దానికి చెందిన పారమ్మతల్లి ఆలయం ప్రత్యేకతను వివరించారు. 36 చేతులతో ఉన్న అమ్మవారి విగ్రహాన్ని దర్శించుకునేందుకు కొండపైకి కాలినడకన వెళ్లాల్సి ఉంటుందని.. తిరిగి కూడా నడిచే రావాల్సి ఉంటుందని చెప్పారు.కొండపై స్వచ్ఛమైన నీటి సెలయేరు, ద్వాపర యుగంలో పాండవులు కొంతకాలం బస చేసినట్లు చెబుతున్న పాండవుల గుహ ఉన్నాయని తెలిపారు. సుమారు 10 నుంచి 15 రోజుల పాటు పాండవులు ఇక్కడ బస చేసినట్లు స్థానికంగా విశ్వాసాలు ఉన్నాయని పేర్కొన్నారు.

శివరాత్రి, కార్తీక మాసాల్లో సుమారు రెండు లక్షల మంది భక్తులు వస్తుంటారని మంత్రి తెలిపారు. ఆలయ అభివృద్ధి పర్యవేక్షణకు పాచిపెంట, సాలూరు ప్రజలు, అధికారులతో కమిటీ ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు.

**పర్యాటక నిధులతో ఆలయ అభివృద్ధి**(పి-4 విధానం ద్వారా పర్యాటక రంగం నుంచి కూడా నిధులు సమీకరించి పారమ్మకొండ ఆలయాన్ని అభివృద్ధి చేయడానికి చర్యలు తీసుకుంటామని మంత్రి తెలిపారు. ఏడు కొండలు వరుసగా ఉండటం ఈ ప్రాంత ప్రత్యేకతగా పేర్కొన్నారు. పారమ్మకొండ ప్రాంతాన్ని గతంలో తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) అధికారులు సందర్శించి కళ్యాణ మండపం నిర్మాణానికి అనువైన ప్రాంతంగా పరిశీలించినట్లు మంత్రి తెలిపారు.

# పదవి ఉన్నా.. లేకున్నా.. నాయకులే

- ప్రజలకు మేలు చేయడమే అసలైన గుర్తింపు: ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి
- కోవూరు నియోజకవర్గ జడ్పీటీసీ, ఎంపీటీసీలకు ఆత్మీయ వీడ్కోలు



**నెల్లూరు(ప్రశ్న న్యూస్)** పదవి ముగిసినా ప్రజలకు సేవ చేయాలనే తపన ఉన్నంతకాలం ప్రజాప్రతినిధులుగా కొనసాగుతూనే ఉంటారని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అన్నారు. ప్రజలకు మంచి చేశామనే ఆత్మసంతృప్తే ప్రతి ప్రజాప్రతినిధికి అసలైన గుర్తింపు అని పేర్కొన్నారు. ఐదేళ్ల పదవీకాలాన్ని పూర్తి చేసుకున్న కోవూరు నియోజకవర్గానికి చెందిన ఇద్దరు జడ్పీటీసీలు, 17 మంది ఎంపీటీసీలకు శనివారం నెల్లూరులోని వీపీఆర్ కార్యాలయంలో ఆమె ఆత్మీయ వీడ్కోలు పలికి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రజలు నమ్మి ఓట్లు వేసి గెలిపించిన తర్వాత వారి కోసం పనిచేయడం ప్రజాప్రతినిధుల బాధ్యత అన్నారు. చేసిన అభివృద్ధి పనులను ఎవరైనా ప్రత్యేకంగా ప్రశంసించాల్సిన అవసరం లేదని, ప్రజలకు ఉపయోగపడే పనులు చేశామన్న తృప్తి ఉంటే అదే గొప్ప గుర్తింపు అని చెప్పారుపదవిలో ఉన్నప్పుడే ప్రజలకు సేవ చేయాలనే భావన ఉండకూడదని, పదవి ముగిసిన తర్వాత కూడా ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ప్రశాంతి రెడ్డి సూచించారు. పదవి ఉన్నా లేకున్నా ప్రజలకు మేలు చేసేవారే అసలైన నాయకులని పేర్కొన్నారు.గత ఐదేళ్ల పదవీకాలంలో ముఖ్యంగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత స్థానిక ప్రజాప్రతినిధులకు తమ ప్రాంతాల అభివృద్ధి కోసం పనిచేసే అవకాశం మరింత లభించిందని ఎమ్మెల్యే తెలిపారు. గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం ప్రాధాన్యం ఇచ్చిందన్నారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కోవూరు నియోజకవర్గ పరిధిలోని అన్ని ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాల్లో కూటమి అభ్యర్థులను గెలిపించేందుకు సమష్టిగా పనిచేయాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. అధిష్ఠానం ఎవరికి అవకాశం ఇచ్చినా వ్యక్తిగత విభేదాలకు తావివ్వకుండా అందరూ కలిసి పనిచేసి కూటమి అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని సూచించారు.సన్మాన కార్యక్రమంలో పదవీకాలం పూర్తి చేసుకున్న జడ్పీటీసీలు, ఎంపీటీసీలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైలు లైను.. రైతుల గుండెల్లో గుబులు

- భూములు పోతున్నాయ్.. - బతుకులు రోడ్డున పడొద్దు
- అమరావతి రైల్వే లైన్ బాధిత రైతుల ఆవేదన
- అభ్యంతరాలు పరిశీలించాలి.. ప్రత్యామ్నాయ మార్గాలపై అధ్యయనం చేయాలి
- న్యాయమైన పరిహారం, పునరావాసం కల్పించిన తర్వాతే ముందుకు వెళ్లాలి



**అమరావతి(ప్రశ్న న్యూస్)**దేశ ప్రగతికి, మౌలిక వసతుల అభివృద్ధికి తాము వ్యతిరేకం కాదని.. అయితే తమ జీవనాధారమైన భూములను కోల్పోతున్న రైతుల ప్రయోజనాలను కూడా ప్రభుత్వం పరిగణనలోకి తీసుకోవాలని అమరావతి నూతన రైల్వే లైన్ బాధిత రైతులు కోరుతున్నారు. ప్రాజెక్టు నిర్మాణానికి ముందు తమ అభ్యంతరాలు, ఆందోళనలు, ప్రత్యామ్నాయ సూచనలను సమగ్రంగా పరిశీలించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. "రైల్వే లైన్ రావాలి.. కానీ రైతుల బతుకులు బలికాకూడదు" అని స్పష్టం చేస్తున్నారు.ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని పరిటాల, కొత్తపేట, చిలుకూరు, దాములూరు తదితర గ్రామాలకు చెందిన రైతులు, ప్రజాప్రతినిధులు తమ సమస్యల పరిష్కారం కోసం ఉన్నతాధికారులను ఆశ్రయించారు. తమ భూములు రైల్వే లైన్ నిర్మాణంలో భాగంగా కోల్పోయే పరిస్థితి ఏర్పడటంతో జీవనోపాధిపై తీవ్ర ప్రభావం పడుతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### అభివృద్ధికి వ్యతిరేకం కాదు

రైల్వే వంటి మౌలిక వసతుల ప్రాజెక్టులు రాష్ట్ర, దేశ అభివృద్ధికి అవసరమని రైతులు పేర్కొంటున్నారు. అయితే అభివృద్ధి పేరుతో భూములు కోల్పోయే రైతుల ప్రయోజనాలను కూడా సమానంగా పరిగణనలోకి తీసుకోవాలని కోరుతున్నారు.శాస్త్రీయ ప్రణాళిక, పారదర్శకత, మానవతా దృక్పథంతో భూసేకరణ ప్రక్రియ చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు. రైతుల అభ్యంతరాలను కేవలం ప్రక్రియలో భాగంగా కాకుండా వాస్తవ సమస్యలుగా పరిగణించి పరిష్కార మార్గాలను అన్వేషించాలని కోరుతున్నారు.

### రైతుల గోడు వినేదెవరు.?

పరిటాల, కొత్తపేట, చిలుకూరు, దాములూరు గ్రామాలకు చెందిన రైతులు తమ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు పలుమార్లు ప్రయత్నిస్తున్నప్పటికీ.. ఇప్పటికీ ప్రధాన అంశాలు పరిష్కారం కాలేదని చెబుతున్నారు.రైతుల తరఫున ప్రత్తిపాటి కృష్ణారావు, ప్రత్తిపాటి పూర్ణచంద్రరావు, కాటేపల్లి సుబ్బారావు, ప్రత్తిపాటి వంశీకృష్ణ, ఎర్రగుంట్ల నరేష్, బత్తుల సుజాత, నల్లూరి పెద్ద అప్పారావు, ప్రత్తిపాటి వెంకటేశ్వరరావు, పాటిబండ్ల నరసింహారావు, ఎర్రగుంట్ల నరసమ్మ, ఎర్రగుంట్ల సుబ్బారావు, అబ్బూరి శ్రీనివాసరావు, సుంకర భాస్కరరావు, గద్దె రవి, కొనకంచి నరసింహారావు, గోంది సురేష్‌బాబు, ఎర్రగుంట్ల కోటయ్య, పెనుగొండ అశోక్ తదితరులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

### "రైల్వే లైన్ వద్దనడం లేదు.. రైతుల న్యాయం కావాలి"

అభివృద్ధి ప్రాజెక్టు వల్ల తమ జీవనాధారం దెబ్బతినకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు. ప్రాజెక్టును వ్యతిరేకించడం తమ ఉద్దేశం కాదని.. అయితే ప్రాజెక్టు కోసం భూములు కోల్పోతున్న రైతుల హక్కులు, ప్రయోజనాలను రక్షించాలని స్పష్టం చేస్తున్నారు.భూములు తీసుకునే ముందు ప్రతి రైతు అభ్యంతరాన్ని పరిశీలించి, సాధ్యమైన ప్రత్యామ్నాయాలను పరిశీలించి, చట్టబద్ధమైన పరిహారం, పునరావాసం కల్పించాలని కోరుతున్నారు.

## 33% లేడీస్ రిజర్వేషన్ అంటూ ఓ మహిళ ఆవేదన




సిరిసిల్ల(ప్రశ్న న్యూస్) ముదిరాజ్ సింహగర్జన లో ముదిరాజ్ లను బీసీ ఏ లో చేర్చాలని సిరిసిల్ల జిల్లా పెద్దమ్మ తల్లి ముదిరాజ్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ముదిరాజ్ సింహ గర్జన పేరుతో సభ ఏర్పాటు చేయడం జరిగింది. ముందుగా అంబేద్కర్ చౌరస్తా నుండి ప్రభుత్వ కళాశాల మైదానంకి వేల మందితో ర్యాలీగా వెళ్లడం జరిగింది. ఈ కార్యక్రమానికి చొక్కాల రాము ముదిరాజ్ అధ్యక్షత వహించగా వాకిటి శ్రీహరి ముదిరాజ్,మంత్రి పొన్నం ప్రభాకర్,బండ ప్రకాష్ ముదిరాజ్, బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్, ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ లు ముఖ్య అతిథులుగా విచ్చేశారు. ఈ సమావేశంలో నాయకులు ఒక్కొక్కరిగా మాట్లాడుతూ ఉండగా కోట్ల పుష్పలత ముదిరాజ్ కు మాట్లాడడానికి అవకాశం ఇవ్వకపోవడంతో 33 శాతం లేడీస్ రిజర్వేషన్ కదా కనీసం మాట్లాడడానికి అవకాశం ఇవ్వడం లేదంటూ ఆవేదన వ్యక్తం చేస్తూ మాట్లాడడం ప్రారంభించారు. ముదిరాజ్ లను బీసీ ఏ లోకి మార్చడానికి ప్రభుత్వం జీవో ఎం ఎస్ 15 ను అమలు చేయాలని, కామారెడ్డి డిక్లరేషన్ ను అమలు చేయాలని , బీసీ ఏ లోకి మార్చాలని లేని పక్షంలో సిరిసిల్లలో మొదలైన ఉద్యమం రాష్ట్రం అంతా రాజుకుంటుందని అన్నారు. రాష్ట్ర జనాభా పరంగా మేము ఎంతో మాకు అంత వాట విద్య ఉద్యోగ, రాజకీయాల్లో ఇవ్వాలని, రాజ్యాధికారం ఉన్నప్పుడే పలితాలు ఆశాజనకంగా ఉంటాయని అన్నారు

# పోక్సో బాధితులకు సత్వర సేవలు అందించాలి

- జడ్జి జయప్రసాద్




**గజ్వేల్ ( ప్రశ్న న్యూస్ )** పోక్సో, లైంగిక అత్యాచారాల బాధితులకు సత్వర సేవలు అందేలా సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఫస్ట్ అడిషనల్ డిస్ట్రిక్ట్ జడ్జి శ్రీ జయప్రసాద్ సూచించారు. బాధితులకు న్యాయ సహాయంతో పాటు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు, పునరావాసం, మానసిక ఆరోగ్య సేవలు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.సిద్దిపేట జిల్లా కోర్టు సముదాయంలో శనివారం పోక్సో, లైంగిక అత్యాచారాల బాధితుల సంక్షేమం కోసం పనిచేస్తున్న వివిధ శాఖల అధికారులు, సంబంధిత సిబ్బందితో జడ్జి జయప్రసాద్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బాధితులకు ప్రస్తుతం అందుతున్న సేవలు, వారి అవసరాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు, న్యాయ సహాయం, పునరావాసం, మానసిక ఆరోగ్య సేవలపై విస్తృతంగా చర్చించారు.పోక్సో కేసుల్లో బాధిత పిల్లల అవసరాలను ప్రత్యేకంగా పరిగణనలోకి తీసుకోవాలని జడ్జి సూచించారు. కేసుల విచారణకు సంబంధించిన న్యాయ సహాయంతో పాటు బాధితులకు భద్రత, పునరావాసం, మానసికంగా కోలుకునేందుకు అవసరమైన సహకారం అందించాలని అన్నారు. బాధితులకు అందాల్సిన సేవల్లో జాప్యం లేకుండా సంబంధిత శాఖలు పరస్పరం సమన్వయంతో పనిచేయాలని సూచించారు.అనంతరం బాలల సంక్షేమ కమిటీ ( సిడబ్ల్యుసి ) ప్రతినిధులు ఫస్ట్ అడిషనల్ డిస్ట్రిక్ట్ జడ్జి శ్రీ జయప్రసాద్‌ను మర్యాదపూర్వకంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ సాదుల ఆత్మారాములు, జిల్లా బాలల సంరక్షణ అధికారి ( డి సి పి ఓ) డా. రాము, బాలల సంక్షేమ కమిటీ సభ్యులు డి. నరసింహులు, బాలచంద్రం, భరోసా సెంటర్ లీగల్ ఆఫీసర్ సౌమ్యతో పాటు సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## సంగాపూర్ రింగ్‌రోడ్డు పనులు వేగవంతం చేయాలి

## ఆర్డీఓ చంద్రకళకు నాయకుల వినతి

- త్వరితగతిన ప్రక్రియ పూర్తి చేస్తామని హామీ



**గజ్వేల్ (ప్రశ్న న్యూస్)** సంగాపూర్ రోడ్డుకు గల రింగ్‌రోడ్డు పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఆర్డీవో చంద్రకళను నాయకులు కోరారు. రింగ్‌రోడ్డు పనులు ఆలస్యం కావడంతో ప్రమాదాలు జరుగుతున్నాయని, వాహనాల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆర్డీఓ దృష్టికి తీసుకెళ్లారు.వారి విజ్ఞప్తిపై ఆర్డీఓచంద్రకళ సానుకూలంగా స్పందిస్తూ.. సంబంధిత ప్రక్రియను వేగవంతం చేసి పనులు త్వరితగతిన పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఎఎంసీ డైరెక్టర్ అబ్దుల్ వహీద్, 14వ వార్డు కౌన్సిలర్ గుంటుకు లక్ష్మీ శ్రీనివాస్, మసీదు కమిటీ సదర్ మథిన్, జహీర్, షకీల్ బాయ్, జహంగీర్, బి. నరేందర్ రెడ్డి, జలాల్ తదితరులు పాల్గొన్నారు.

# దోమల నివారణకు గంబూషియా చేపలు

- దోమల నివారణకు గంబూషియా చేపలు

**ఆత్మకూరు :** నంద్యాల జిల్లా మలేరియా అధికారి చంద్రశేఖరరావు, ఆత్మకూరు సబ్‌యూనిట్ ఆఫీసర్ కృష్ణారెడ్డి ఆదేశాల మేరకు బైర్లూటి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని వెంకటాపురం గ్రామంలో బావుల్లో గంబూషియా చేపలను వదిలారు.ఈ సందర్భంగా ఆరోగ్య కార్యకర్త ఈసీ భాస్కరరావు మాట్లాడుతూ గంబూషియా చేపలు దోమల లార్వాలను తినడం ద్వారా దోమల వ్యాప్తిని నియంత్రించడంలో సహాయపడతాయని తెలిపారు. మలేరియా, డెంగ్యూ, చికున్‌గున్యా వంటి వ్యాధుల నివారణకు ప్రజలు సహకరించాలని కోరారు.ఇళ్ల పరిసరాల్లోని గచ్చులు, నీటి తొట్టెలను పరిశీలించి దోమల లార్వా పెరగకుండా చూడాలని, దోమతెరలు వినియోగించి దోమ కాటుకు దూరంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్తలు ఈసీ భాస్కరరావు, పద్మావతమ్మ, ఆశా కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## బస్ స్టేషన్ ప్రాంగణంలో బాబా సాహెబ్ డా. భీంరావు రాంజీ అంబేద్కర్ విగ్రహావిష్కరణ చేసిన మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి

**కరీంనగర్** ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు కవ్వంపల్లి సత్యనారాయణ, మేడిపల్లి సత్యం, జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా, మాజీ ఎమ్మెల్యే ఆరేపల్లి మోహన్, కార్పొరేషన్ చైర్మన్ లు బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి,సరితా తిరుపతయ్య యాదవ్, జ్ఞానేశ్వర్ ముదిరాజ్, చరణ్ కౌశిక్ యాదవ్, లైబ్రరీ చైర్మన్ సత్తు మల్లేష్, మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల నర్సయ్య,ఆర్టీఏ మెంబర్ పడాల రాహుల్, కార్పొరేటర్లు, ఇతర ముఖ్య నేతలు.మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూభారత రాజ్యాంగ స్ఫూర్తి ప్రదాత బి ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని కరీంనగర్ బస్ స్టేషన్ లో ఆవిష్కరించుకున్నాం.2013 లో నేను పార్లమెంట్ సభ్యుడిగా ఉన్నప్పుడు అంబేద్కర్ జయంతి రోజు కరీంనగర్ బస్ స్టేషన్ కి అంబేద్కర్ పేరు పెట్టుకున్నాం13 సంవత్సరాల తర్వాత బస్ స్టేషన్ లో ఆ మహనీయుడు అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించుకున్నాం.

అరెపల్లి మోహన్, దొంత రాజయ్య విగ్రహావిష్కరణ ఏర్పాటు కు ఎంతో కృషి చేశారుచాకలి ఐలమ్మ జయంతి భూమికోసం భక్తికోసం ఆనాడు తిరుగుబాటు చేసింది అందరిని ఐక్యం చేసింది. భవిష్యత్ రాజ్యాంగం సంక్షోభంలో ఉందని రాహుల్ గాంధీ చెప్పినట్టు రాజ్యాంగాన్ని కాపాడుకోవాలిఅంబేద్కర్ స్ఫూర్తి , జ్యోతి బాపులే సావిత్రి బాయ్ పూలే ఆశయాలు కొనసాగిస్తాం.ప్రజా పాలన ప్రభుత్వంలో ఆర్టీసీ కార్మికుల సంక్షేమం, సంస్థ పరిరక్షణ,ప్రయాణికుల భద్రత మూడు అంశాలతో ముందుకు పోతున్నాం.డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కేవలం రాజ్యాంగాన్ని రచించిన మహనీయుడు మాత్రమే కాదు. సమాజంలో సమానత్వం, స్వేచ్ఛ, సోదరభావం, సామాజిక న్యాయం కోసం జీవితాంతం పోరాడిన మహానేత.

# మహారాష్ట్రలో 74% కరవు...

- కరెంట్ బిల్లులు, ఫీజులు మాఫీ

వర్షాభావంతో మహారాష్ట్రలో తీవ్ర కరవు పరిస్థితులు నెలకొన్నాయి. ఆ రాష్ట్రంలో 358 తాలూకాలు ఉండగా, 265 తాలూకా(74%)ల్లో కరవు ఏర్పడినట్లు సీఎం ఫడణవీస్ ప్రకటించారు. ఔఆఖీఈ నామ్స్ ప్రకారం ఆయా ప్రాంతాల్లోని వ్యవసాయ మోటార్ల కరెంట్ బిల్లులు, విద్యార్థుల ఫీజులకు ప్రభుత్వం మినహాయింపు ఇచ్చింది.అగ్రికల్చర్ లోన్ల రికవరీని నిలిపేసింది. కరవు ప్రాంతాలకు తాగునీటి ట్యాంకర్లు, ఆహార ధాన్యాలు పంపాలని నిర్ణయించింది.

# అధికారులు సమన్వయంతో ఏర్పాట్లు చేయాలి

- సీఎం రేవంత్ రెడ్డి పర్యటన విజయవంతం చేయాలి
- వ్యవసాయ, చేనేత జౌళి శాఖ, సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



**సిరిసిల్ల(ప్రశ్న న్యూస్)** ఈ నెల 30వ తేదీన బుధవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పలు అభివృద్ధి పనుల శంకుస్థాపనకు రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రానికి రానున్న నేపథ్యంలో అధికారులు సమన్వయంతో ఏర్పాట్లు చేయాలని వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖ, సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశించారు. అంతకుముందు మంత్రులకు జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పుష్పగుచ్ఛాలు అందజేసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు.ఈ నెల 30వ తేదీన సీఎం రేవంత్ రెడ్డి పర్యటన నేపథ్యంలో జిల్లా ఇంచార్జి మంత్రి, వ్యవసాయ, చేనేత జౌళి శాఖ, సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, మంత్రులు శ్రీధర్ బాబు, ఎస్సీ, ఎస్టీ దివ్యాంగులు, వృద్ధుల సంక్షేమ శాఖ అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ సయ్యద్ అజ్మతుల్లా హుస్సేని, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితె, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, వివిధ శాఖల అధికారులతో కలిసి జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో శనివారం సమావేశం నిర్వహించారు. సీఎం రేవంత్ రెడ్డి వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసేందుకు, అలాగే సిరిసిల్ల రగుడు బై పాస్ రోడ్ వద్ద ఉన్న మైదానంలో పబ్లిక్ మీటింగ్ నిర్వహించనున్నారని తెలిపారు. ఆయా శాఖల అధికారులు సమన్వయంతో అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా పూర్తి చేయాలని ఆదేశించారు. పోలీస్ అధికారులు ట్రాఫిక్, బందోబస్తు, భద్రతా చర్యలు ప్రణాళిక ప్రకారం పూర్తి చేయాలని అన్నారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ జిల్లా అభివృద్ధిలో అధికారులు భాగస్వామ్యులు కావాలని సూచించారు. ప్రజలు చిరకాలం గుర్తు పెట్టుకునేలా తమ సేవలు అందించాలని ఆదేశించారు. జిల్లా సమగ్ర అభివృద్ధిలో పాలు పంచుకోవాలని పిలుపు నిచ్చారు. ప్రణాళిక ప్రకారం అన్ని ఏర్పాట్లు చేసి.. సీఎం రేవంత్ రెడ్డి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆదేశించారు. సమావేశంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, ఆయా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# 22-ఏ ప్రభుత్వం పై పోరాటం: ఆర్కే




కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్) సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు పరిధిలో ఉన్న "మహేంద్ర హిల్స్" 306 ఎకరాల భూమిని రాష్ట్ర ప్రభుత్వం నిషేధిత జాబితాలో చేర్చిన విషయం విదితమే!కంటోన్మెంట్ పరిధిలో ఉన్న ఈ మహేంద్ర హిల్స్ ఓ మణిహారం.సంపన్న వర్గాలు ఇక్కడ నివాసాలు ఏర్పాటు చేసుకున్నారు.అయితే ఇక్కడే అసలు విషయం చోటు చేసుకుంది.గతంలో 1997 లో హైదరాబాద్ జిల్లా కలెక్టర్ గా విధులు నిర్వహిస్తున్న బన్వర్ లాల్.ఆయన అప్పుడే ఈ "306"ఎకరాల స్థలం సర్కార్ దే నంటూ "22 ఏ" జాబితాలో చేర్చారు.అప్పటి నుంచి స్థానికులు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించారు.రెండున్నర దశాబ్దాల పాటు కోర్టు వివాదాస్పదంగా మారిన మహేంద్ర హిల్స్ వ్యవహారం సుమారు పది కాలనీల సమస్యలు విన్న తెలంగాణ రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం ప్రభుత్వానికి వ్యతిరేకంగా తీర్పు ఇవ్వడంతో,సర్కార్ కిపరువు ప్రతిష్టకు సంబంధించినందంటూగత మూడు నెలల క్రితం దేశ ఉన్నతన్యాయస్థానాన్ని ఆశ్రయించడంతో స్థానిక కాలనీ వాసుల్లో మరో సారి భయాందోళనలో ఉన్నారు.అలాగే ఈ నెల సెప్టెంబర్ 26: కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన సెక్షన్ 22-ఏ నిర్ణయం అనాలోచితమైనదని సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జే.రామకృష్ణ విమర్శించారు.నిన్నమధ్యాహ్నం ఈస్ట్ మారేడు పల్లి పరిధిలోని మహేంద్రహిల్స్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పలు అంశాలను వెల్లడించారు. గతంలో కేసీఆర్ ప్రభుత్వం "ధరణి పోర్టల్"ను తీసుకొచ్చి, దాని ద్వారా భూముల బదలాయింపులు, సెటిల్మెంట్లు చేసుకుని కోట్ల రూపాయలు కూడబెట్టుకున్నారని దానిని ఆదరంగా ప్రస్తుతం సిఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం "భూ భారతి" తీసుకొచ్చి కోట్లు కొల్లగొడుధాం అని కలగన్నప్పటికీ అది వారికి కలగానే మారిందని ఎందుకంటే అంతకుముందే మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఉన్నదంతా ఊడ్చేశాడని అన్నారు.కాంగ్రెస్ పార్టీకి,సిఎం రేవంత్ రెడ్డికి ఇక ఆదాయం లేక పోవడంతో ఢిల్లీకి సంచులు మోయడంలో విఫలం అవ్వడం ఢిల్లీ నుండి మొట్టికాయలు వేయడంతో కేవలం ప్రజలను ఇబ్బంది పెట్టీ డబ్బులు గుంజాలని ఏకైక లక్ష్యంతో ఈ 22-ఏ ను తీసుకొచ్చారని ఆయన ఎద్దేవ చేశారు.22-ఏ పేరుతో ప్రజలను ఇబ్బందులకు గురిచేసి, సెటిల్మెంట్లకు దారితీసే పరిస్థితులు ఏర్పడుతున్నాయని అన్నారు.ప్రజలకు మేలు చేయాలనే ఉద్దేశంతో కాకుండా,ఇతర ప్రయోజనాల కోసం ఈ నిర్ణయం తీసుకున్నట్లుగా కనిపిస్తోందని రామకృష్ణ ఆరోపించారు.

**మహేంద్రహిల్స్ ప్రజలకు శాపంగా మారిన 22-ఏ**

"2" రోజుల క్రితం ప్రభుత్వం రిజిస్ట్రేషన్లకు అనుమతులు ఇచ్చినప్పటికీ,అవి పలు షరతులతో కూడుకుని ఉండటం,అందులో కంటోన్మెంట్ ప్రాంతానికి స్పష్టమైన ప్రస్తావన లేకపోవడం వల్ల కంటోన్మెంట్ ప్రజలకు, ముఖ్యంగా మహేంద్రహిల్స్ వాసులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని జే. రామకృష్ణ విలేకరుల సమావేశంలో పేర్కొన్నారు. 22-ఏ కారణంగా ప్రజలు తమ భూములను అమ్ముకోవడం,కొనుగోలు చేయడం వంటి లావాదేవీలు చేసుకోలేకపోతున్నారని తెలిపారు.అత్యవసర వైద్య ఖర్చులు లేదా ఇతర అవసరాల కోసం తమ ఆస్తిని ఆధారంగా చేసుకుని రుణం పొందాలన్నా ఇబ్బందులు ఎదురవుతున్నాయని అన్నారు.ప్రభుత్వం వెంటనే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సెక్షన్ 22-ఏ సమస్యను పూర్తిగా పరిష్కరించాలని లేదా 22-ఏ ను ఎత్తివేయాలని ఆయన డిమాండ్ చేశారు. లేని పక్షంలో ప్రజలను సమీకరించి పెద్ద ఎత్తున ప్రజా ఉద్యమం చేపడతామని రామకృష్ణ హెచ్చరించారు.

**ప్రభుత్వంపై పోరాటం ఆపబోము**

సికింద్రాబాద్ కంటోన్మెంట్‌కు రావాల్సిన లిటీపీటీ నిధుల కోసం గతంలో ప్రభుత్వాన్ని కోర్టు బోనులో నిలబెట్టి నిధులు సాధించిన విషయాన్ని గుర్తు చేశారులి జే.రామకృష్ణ.అదేవిధంగా ఇప్పుడు కంటోన్మెంట్ ప్రజలను తీవ్రంగా ప్రభావితం చేస్తున్న 22-ఏ సమస్యపై కూడా ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తామని అన్నారు.ప్రజల భూముల హక్కులకు సంబంధించిన ఈ సమస్య పరిష్కారం అయ్యే వరకు ప్రభుత్వాన్ని వదిలిపెట్టే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు.ప్రజల హక్కుల కోసం అవసరమైతే ఎంతటి పోరాటానికైనా సిద్ధంగా ఉన్నామని,ప్రజల తరపున ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని జే. రామకృష్ణ ఈ సందర్భంగా తెలిపారు.

# మళ్లా రావాలి సార్ మీరే కేసీఆర్'పాట విడుదల

**- సిద్దిపేట క్యాంపు కార్యాలయంలో మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు చేతుల మీదుగా ఆవిష్కరణ**

**- బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు ఆదరించాలి : హరీశ్‌రావు.**




గజ్వేల్ ( ప్రశ్న న్యూస్ )'మళ్లా రావాలి సార్ మీరే కేసీఆర్' అనే పూర్తి పాటను మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు చేతుల మీదుగా శనివారం సిద్దిపేట ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఘనంగా విడుదల చేశారు. జొన్నోజి క్రియేషన్స్ బ్యానర్‌పై రూపొందించిన ఈ పాటకు జొన్నోజి నాగులు రచన అందించారు. పాటను రూపొందించి ప్రజల ముందుకు తీసుకురావడం పట్ల ఈ సందర్భంగా పలువురు అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా తన్నీరు హరీశ్‌రావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమం, రాష్ట్ర అభివృద్ధిలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పాత్రను గుర్తు చేసే విధంగా రూపొందించిన పాటను బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, రాష్ట్ర ప్రజలు ఆదరించాలని కోరారు. పాటను ఎక్కువ మందికి చేరేలా ప్రోత్సహించాలని సూచించారు. తెలంగాణ ప్రజల మనోభావాలు, రాజకీయ పరిణామాలను ప్రతిబింబించేలా పాటను రూపొందించిన రచయిత జొన్నోజి నాగులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు.జొన్నోజి క్రియేషన్స్ బ్యానర్‌పై ఈ పాటను రూపొందించి విడుదల చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. జొన్నోజి నాగులు రచించిన ఈ పాటను ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చినట్లు పేర్కొన్నారు. పాట విడుదల కార్యక్రమం సిద్దిపేటలోని హరీశ్‌రావు క్యాంపు కార్యాలయంలో నిర్వహించారు.'మళ్లా రావాలి సార్ మీరే కేసీఆర్' పాటను జోన్నోజీ క్రియేషన్స్ యూట్యూబ్ ఛానల్‌లో అందుబాటులో ఉంచినట్లు నిర్వాహకులు తెలిపారు. బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తెలంగాణ ప్రజలు పాటను వీక్షించి ఆదరించాలని కోరారు. సోషల్ మీడియా వేదికల ద్వారా పాటను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు.పాట విడుదల సందర్భంగా జొన్నోజి క్రియేషన్స్ ప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు అయ్యగల్ల రవి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# భవిష్యత్ మార్గదర్శకంగా సిరిసిల్ల ముదిరాజ్ సింహ గర్జన

**- ఎంతకైన తెగిస్తా రిజర్వేషన్ సాదిస్తా: మంత్రి వాకిటి శ్రీహరి ముదిరాజ్ - అసెంబ్లీ కి ఐదుగురినైన పంపాలి: పోన్నం ప్రభాకర్ బిసిశాఖ మంత్రి**

**- త్వరలో జరిగే సి ఎం సభలో ముదిరాజ్ ల అంశం చేర్చాలి, బండ ప్రకాష్ ముదిరాజ్, శాసన మండలి డిప్యూటీ ఛైర్మెన్**

**సిరిసిల్ల(ప్రశ్న న్యూస్)** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రానున్న సందర్భంగా బిసి డి నుండి ఏ విషయం పై స్పష్టత ఇవ్వాలని, ఎజెండా ఆంశంలో ముదిరాజ్ ల ఆంశం చేర్చాలని డిమాండ్ చేస్తు, రానున్న రోజులలో ముదిరాజ్ పిల్లల భవిషత్ కోసం రాజకీయ పార్టీలు బిసి ఏ రిజర్వేషన్ ఇవ్వకపోతే ఎంతకైన తెగిస్తానని శనివారం సిరిసిల్ల సింహ గర్జన కు హజరైన ముదిరాజ్ రాజకీయ నేతలు హమీ ఇచ్చారు. త్వరగా జరుగబోయే నియోజకవర్గాల పునర్విభజనవో 30 నుండి 40 పెరగనున్నాయి, జాతికి మంచి భవిష్యత్ ఆవకాశాలున్నాయని కాని రాజకీయంలో పాతాలనికి వేసే పాములే ఎక్కువ అని చాక చాక్యంగా కలిసి పని చేయాలని హితవు పలికారు.ముదిరాజ్ లను బిసి డి నుండి ఏ కు మార్చాలని, నేతన్నలు, గీతకార్మీకుల వలే 50 ఏళ్ళుదాటిన మత్స్య కారులకు ఫించన్, వెములవాడ దైవసన్నిదిలో ముదిరాజ్ సత్రం తదితర డిమాండ్ లతో ఏర్పాటు చేసిన సింహ గర్జనలో పోల్గోన్న నాయకులు ఇలా ప్రసంగించారు. డా. వాకిటి శ్రీహరి ముదిరాజ్, మత్స్యశాఖ మంత్రి మాట్లాడుతూ ముదిరాజ్ ల తోలి ఉద్యమం మలి ఊద్యమం గా సిరిసిల్ల గా నిలబడుతుందని సమిదల్లగా పోరాడుతు అలొచన చేసి బిసి సమిష్టి గా హక్కులు సాదించుకుందాం అన్నారు. మంత్రి అయితే రిజర్వేషన్ అంశం మరిచిపోతవా అని ఓ పెద్దాయన అడిగిన ప్రశ్న కు ఎంతకైన తెగిస్తా అవసరమైతే మంత్రి పదవి వదులుకుంటా అని సమాదానం చెప్పానన్నారు. సర్పంచ్ నుండి జడ్పీ ఛైర్మెన్ అయితున్నం కాని ఎమ్మెల్యే కావడం లేదు ఎందుకు. మాటకు కట్టుబడి ఉంటాం సేవచేసే గుణం, అదుకునే లక్షణం ఉంటాయి కాని ఎదుగలేం ఎందుకు. అని ఒక్కసారి ఆలోచన చేయాలన్నారు. అందరి సహకారం తో పెద్దోన్ని కోట్టి పెదోనికి పెట్టిన ఘనత పండగ సాయన్నకే దక్కిందన్నారు. మీరెంతో మీకంత వందేళ్ళ తరువాత రాహుల్ గాంధీ అన్నారో అది నేరవేరే సమయం బిసి కమీషన్ రూపంలో అడుగుతుందన్నారు. పండగ సాయన్న ఉత్సవం ప్రభుత్వం నిర్ణయం 60 ఏళ్ళ కానిది 6 రోజుల్లో పూర్తి చేసిందన్నారు. ప్రభుత్వం లో ఉంటు మన సమస్య లపై గట్టిగా పోరాటం చేస్తున్న. తనకు మరింత బలం చేకురాలంటే ఈగడ్డపై తెలంగాణ లోని ముదిరాజ్ కులబందువులు కోరుతున్న ఎమ్మెల్లేలు ఎక్కువ మందిని మీరు అసెంబ్లీ కి పంపాలన్నారు. కులగజ్జి ఉన్న మంత్రి ని బర్తరఫ్ చేయాలని అని కోన్ని పత్రికలలో రాస్తున్నారు నెను బయపడటం లేదు. కూరలో ఉప్పంత కులం ఉండాలి. అప్పుడే 60 ఏళ్ళ ముదిరాజ్ ల కళ సాకరం తప్పక జరుగుతుంది. కాని మన పిల్లలను విదేశాలు చూసేవిదంగా విద్య ను వారికి అందించాలి. మేదావుల సంఖ్య పెరగాలి. ఆగ్రగామిగా అన్ని అంశాలలో ఉండాలి. ఈ ప్రభుత్వం హయంలోనే రిజర్వేషన్ సాదిస్తాం. భవిష్యత్ లో మన పిల్లలకు రిజర్వేషన్ లు పలాలు తప్పక అందుతాయి.అనంతరం డా. బండ ప్రకాష్ ముదిరాజ్, శాసన మండలి వైఎస్ ఛైర్మెన్ మాట్లాడుతూ భారత దేశంలో స్వాత్రంత్రం వచ్చిన నాటి నుండి ముదిరాజ్ లకే మత్స్యశాఖ దక్కడం గోప్పవిషయం. పుట్టుస్వామి కమీషన్ కాలతీతం తరువాత కాంగ్రెస్ తిరిగి రిజర్వేషన్ అంశం తెరపైకి తెచ్చింది. 2009 లో బిసి డి నుండి ఏ 15 జివో వచ్చింది. ఆ జివోపై కోందరు కోర్టుకు వేళ్ళగా విషయం బిసి కమీషనర్ పరిదిలో ఉంది. బిసి కమీషన్ నోటిఫికేషన్ ఇస్తే ఏదైన అభ్యంతరాలు ఉంటే ఫిర్యాదు చేస్తారు. బిసి మంత్రి ని కోరుతున్నది బిసి కమీషన్ నిర్దిష్టమైన డాటా లేదు. జస్టిస్ సుదర్శన్ కమీషన్ లో 180 కులాలకంటే తక్కువగా ఉందని మీ శాఖనివేదిక చెబుతుంది. బిసిలో ఐదు కులాలు మన కంటే తక్కువ ఉన్నాయి. మిగతవన్ని ఎక్కువే. త్వరలో జరిగే సి ఎం బహిరంగ సమావేశం లో ముదిరాజ్ ల ది ఏజేండా అంశం గా చెర్చాలి. వెములవాడలో పది ఎకరాల స్థలం వివాదం ఉంది పరిష్కరించాలని ప్రభుత్వ విఫ్ నుకోరారు. . సిరిసిల్ల లో రెండు ఎకరాలు, కరీంనగర్ లో అసంపూర్థి భవనం నిదులు కేటాయించాలి. ఇంటికో 100 రూపాయలతో హైదరాబాద్ లో భవన నిర్మాణం చేసుకుంటాం. సంపూర్ణంగా బిసి ఎ సమస్య పరిష్కారం చేసుకుందాం పండగ సాయన్న, కేవల్ కిషన్, పోలిస్ కిష్టయ్య తోలి అమరుడిగా గుర్తించాలని ప్రభుత్వం ను కోరుతున్నం. అలాగే పోన్నం ప్రభాకర్, బిసి శాఖ మంత్రి మాట్లాడుతూ మంత్రి కావాల బిసి ఎ కావాల అని శ్రీహరి ని కోరగా బిసి ఎ కావలన్న పోరాట యోదుడు మా వాకిటి శ్రీహరి హరిఅన్న. ఆనాడు వైఎస్, ఈనాడు కాంగ్రెస్ అదే అలోచనతో పార్టీ కట్టుబడి ఉంది. ఏ సమస్యలు ఉన్న బడుగుల బలోపేతం కోసం నిరంతరం కృషి చెస్తా. త్వరలో మళ్ళి ముఖ్య మంత్రి కలుస్తాం. కామరెడ్డి డిక్లరేషన్ తప్పక అమలు చేస్తాం . శాసన సభలో తీర్మానం చేసినం కులాల లెక్క తెలింది. తెలంగాణ లో ఏ కులం ఎక్కువ తెలింది. అడిగే హక్కు ఖచ్చితంగా ఉంటది. దేశ వాప్తంగా జరిగే జనగణన లో కుల గణన జరుగాలి ప్రధాని అన్నారు. మాసం అంత బంగారం ఉన్న ఈసం అంత అధికారం కావాలి. వచ్చే ఎన్నికలలో ఐదు ఎమ్మెల్యే లు గెలువాలి. స్థానిక సంస్థల నుండి శాసన సభకు రావాలి. చదువు కావాలి ఒక పూట తిన్న తినక పోయిన మీ పిల్లలను చదివిపించాలి. రాజకీయఅధికారం కావాలి. గీతన్నలకు, నేతన్నలకు 50 ఏళ్ళకే ఫించన్ వస్తుంది. మత్స్య కారులకు ఇవ్వాలని సి ఎం ను కలుస్తాం. అన్ని కుల సంఘాలకు భవనాలకు నిధులు స్థలాలు ఇచ్చారు. అక్కడే హైదరాబాద్ లో పిల్లలకు చదువుకు 5 కోట్లు తో త్వరలో పనులు చేపట్టాలి. కులాల ఐక్యత కలిసి పోరాడుదం కూలాల వృత్తులు లకు సమస్యలు ను పరిష్కారం చేసుకుందాం. ఆది శ్రీను, ప్రభుత్వ వీఫ్






ఎమ్మెల్యే మాట్లాడుతూ ముదిరాజ్ బిడ్డల ఐక్యత ఇలాగే ఉండాలి, కులం ఓక బలం బలగం కుడా ప్రేమ అనురాగం ఐక్యత తో ఆవకాశాలు సాదించుకుందాం. మధ్య తరగతి భావజాలలున్న వారి చేతిలో అధికారం ఉంటే వారి సమస్యలు పరిష్కారం జరుగుతుంది. కుల గణనన తరువాత 56 శాతం బిసిలున్నారని తెలిసిన తరువాత 42 శాతం రిజర్వేషన్ దక్కడం ఖాయం. కులగణన తోనె రెవంత్ రెడ్డి సర్కార్ మీ జనాభ ఎంతో తెలిపింది. వెములవాడలో మీ భవనం నిర్మాణం కోసం పూర్తిగా సహకరిస్తా. జ్యోతి భా సావిత్రిబాయి పులే విగ్రహాలు ఏర్పాటు చేసుకున్నాం. మాదగ్గర రిజర్వాయర్ లలో చేపల ఉత్పత్తి కి మంత్రి మరింత చేయుత నివ్వాలి. ఈ కార్యక్రమం లో రాష్ట్ర హైకోర్టు బార్ అసోషియేషన్ ఉపాధ్యక్షులు డిఎల్ పాండు, కోట్ల పుష్పలత ముదిరాజ్, కెకె మహేందర్ రెడ్డి సభా అధ్యక్షులు చోక్కల రాము ముదిరాజ్, పిట్టల భుమేష్ ముదిరాజ్,రెడ్డవేణి గోపీ ముదిరాజ్, బిజెపి అధ్యక్షులు, లల్లు ముదిరాజ్, డా. అంజనేయులుముదిరాజ్,పులిదేవేందర్ ముదిరాజ్, మహేష్ ఎన్ ఎం ఆర్ ముదిరాజ్, డా. నిజ్జ రమేష్ ముదిరాజ్, గుండపల్లి శ్రీనివాస్ ముదిరాజ్, అనిత ముదిరాజ్కార్యక్రమానికి హజరైన ముదిరాజ్ రాష్ట్ర, జిల్లాల నాయకులు, జిల్లా ముదిరాజ్ సంఘం, కుల బందువులు తదితరులు పాల్గొన్నారు.

# చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన వెంకటేష్ గౌడ్



శేరిలింగంపల్లి(ప్రశ్న న్యూస్) తెలంగాణ సాయుధ పోరాటంతో తనదైన శైలిలో ధైర్యసాహసాలు ప్రదర్శించిన వీరనారి చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా శంషిగూడ డివిజన్ పరిధిలోని ఆశా నగర్ కాలనీ వాసుల ఆధ్వర్యంలో మరియు అంభీర్ చెరువు కట్ట ధోబీఘాట్ వద్ద శ్రీలక్ష్మీ గణపతి రజక సంఘం వారు నిర్వహించిన జయంతి వేడుకలకు ముఖ్యఅతిదిగా ఉమ్మడి ఆల్విన్ కాలనీ డివిజన్ మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ హాజరై ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాటి తెలంగాణ సాయుధ పోరాట కాలంలో చాకలి ఐలమ్మ ప్రదర్శించిన ధైర్య సాహసాలు, చైతన్యం నేటి తరానికీ ఎంతో స్ఫూర్తిదాయకమని అన్నారు. ఆ కాలంలోనే హక్కుల సాధన కోసం న్యాయస్థానాల్లో చట్టపరమైన పోరాటం చేసిన ప్రజాస్వామిక వాది ఐలమ్మ అని గుర్తుచేశారు. నాడు ఐలమ్మ ప్రదర్శిందిన స్ఫూర్తి, తెలంగాణ సాధనలోనూ, అనంతర ప్రగతి ప్రస్థానంలోనూ ఇమిడి ఉందని తెలియచేసారు. కార్యక్రమంలో సమ్మారెడ్డి, పోశెట్టిగౌడ్, కాశినాథ్ యాదవ్, ధాతి రమేష్, చౌదరి నరసింహ, సి హెచ్ అశోక్, సూరిబాబు, మహేష్, రవీందర్, మల్లేష్, శ్రీనివాస్, సిద్దయ్యా, జె శ్రీనివాస్, టీ బాలరాజు, హనుమంతు, దుర్గయ్య, నరేష్, వెంకటయ్య, తిరుపతి, సంపత్, ఎన్ వెంకటయ్య, గోవిందు తదితరులు పాల్గొన్నారు.

# రాఘవేంద్ర కాలనీలో ఘనంగా గణేష్ నవరాత్రి ఉత్సవాలు





శేరిలింగంపల్లి(ప్రశ్న న్యూస్) శేరిలింగంపల్లి పరిధిలోని రాఘవేంద్ర కాలనీ సి-బ్లాక్‌లో కేఆర్ఆర్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు, భక్తి కార్యక్రమాలు నిర్వహించి గణనాథుడికి భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు.

ఈ సందర్భంగా ఉత్సవ సమితి సభ్యులు మాట్లాడుతూ గణేష్ నవరాత్రి ఉత్సవాలు భక్తి, ఆధ్యాత్మికతతో పాటు ప్రజల్లో ఐక్యత, సోదరభావాన్ని పెంపొందించేందుకు దోహదపడతాయని తెలిపారు. ఉత్సవాల్లో కాలనీ వాసులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని గణనాథుడి ఆశీస్సులు పొందారు.ఉత్సవ సమితి సభ్యులు:కే. నిర్మల, కే. శశి, కే. కుమారి, ఏ. శిల్ప, సువర్ణ, బిక్షమయ్య, నారాయణ రెడ్డి, సుధ, ఎం. శ్రీనివాస్, సరస్వతి. ప్రముఖులు చాంద్ బాషా, జగదీశ్వర్ గౌడ్, మారబోయిన రవి యాదవ్, యాంకర్ ప్రదీప్, ఎంపీ ఈటల రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# పింఛన్లు నగదు బ్యాంకులో వేయడం విరమించుకోవాలి

**చిట్వేలి** రాష్ట్రంలో అన్నిరకాల పింఛన్లు నగదు బ్యాంకు లో వేయడం వల్ల దివ్యాంగులు, వృద్ధులు పెన్షన్ నగదు తీసుకొనేందుకు బ్యాంకు వద్దకు వెళ్లి వరుసలో నిలబడలేక ఇబ్బందులు పడతారని ఏపీ దివ్యాంగులు, పింఛన్‌దారుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు జె.యన్ ఆంధ్రయ్య ప్రభుత్వాన్ని కోరారు. చిట్వేలి కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ గతంలో లాగానే పింఛన్లు నగదు మొత్తం ఒకే సారి ఇంటి దగ్గరే ఇవ్వాలని కోరారు. పింఛన్లు నగదు రెండు భాగాలు చేసి కేంద్రం వాటా 200 రూపాయలు బ్యాంకులో వేయడం తగదన్నారు. కొత్త పింఛన్లు అర్హులైన దివ్యాంగులకు, వృద్ధులు, వితంతువులు ప్రతి ఒక్కరికి మంజూరు చేయాలన్నారు. రాజకీయ నాయకులు అనర్హులైన తమ అనుచరుల పేర్లు స్వర్ణ గ్రామ, వార్డు సచివాలయం లో పేర్లు నమోదు చేసినట్లు పిర్యాదులు వచ్చాయి కాని ప్రభుత్వం అనర్హులు పేర్లు తొలిగించి నిజమైన దివ్యాంగులు, వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, డయాలసిస్ బాధితులకు పింఛన్లు మంజూరు చేసి న్యాయం చేయాలన్నారు. ఈ సమావేశంలో సంఘం నాయకులు, దివ్యాంగులు, వృద్ధులు, పింఛన్‌దారులు పాల్గొన్నారు.



# పామ్ ఆయిల్ గెలల రవాణాలో అవరోధాలు సృష్టిస్తే సహించం



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) పామ్ ఆయిల్ గెలల రవాణాలో అవరోధాలు సృష్టిస్తు ఆయిల్ కంపెనీలకు, రైతులకు తీవ్రనష్టాలు కలిగించే చర్యలను సహించేది లేదని తెలంగాణ అయిల్‌పెడ్ జనరల్ మేనేజర్ టి. సుధాకర్ రెడ్డి హెచ్చరించారు. సత్తుపల్లికి చెందిన పామ్ ఆయిల్ గెలల రవాణా కాంట్రాక్టర్ చెలికాని సత్యంబాబు అలియాస్ సిహెచ్ సత్యంబాబు, ఇతర కలెక్షన్స్ సెంటర్ల నిర్వహణ పై అనేక మంది పామాయిల్ రైతుల పిర్యాదు మేరకు అతని సొంత పొలాలతో పాటు పామాయిల్ గెలల రవాణాలో అక్రమాలను గుర్తించి అతని కాంట్రాక్టును సత్వరమే రద్దు చేయడం జరిగింది సుధాకర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. కాంట్రాక్టర్ సత్యంబాబు పామాయిల్ గెలల రవాణా కాంట్రాక్టు కాలంలో రైతులకు సకాలంలో బాటా తూకం నిర్వహించకపోవడం, పదిహేను రోజులకు ఒకసారి కాంటా నిర్వహించి రవాణా చేయడం, కాంటా జరిగిన మొత్తం తూకం నుండి తరుగు తీయడం, సేకరించి పామ్ ఆయిల్ గెలలను రెండు నుంచి నాలుగు రోజులు నిల్వ ఉంచి ప్యాక్టరీలకు రవాణా చేయడం వల్ల పామాయిల్ లో ఎఫ్ఎఫ్ఏ పెరిగి ఆయిల్ ఫెద్కు, రైతులకు తీవ్ర ఆర్థిక నష్టం జరుగుతున్నందున అతని పై చర్యలు తీసుకున్నామని తెలిపారు. అలాగే పామాయిల్ గెలల రవాణా కాంట్రాక్టు కాల పరిమితి ముగిసినందున నూతన కఠిన నియమ నిబందనల ప్రకారం కొత్త టెండర్లను ఆహ్వానించడానికి నిర్ణయం తీసుకున్నట్లు టీజీ ఆయిల్ ఫెడ్ అధికారులు తెలిపారు. ప్రస్తుతం పామాయిల్ గెలల దిగుబడి ఎక్కువగా వచ్చే పీక్స్ సీజన్ అవ్వడం వలన మర్లపాడు చుట్టూ పక్కల గ్రామాలలో పామాయిల్ గెలల కోసం నెలలో రెండు రోజులు మాత్రమే కాంటా పెట్టడం వల్ల రైతులు పామ్ ఆయిల్ గెలలను సి సి సెంటరకు తీసుకువచ్చి గంటల తరబడి ఎదురుచూడడం వంటి నిర్లక్ష్య వైఖరిపై బీజీ ఆయిల్ ఫెడ్ యాజమాన్యం అనేక సార్లు కాంట్రాక్టర్ సత్యంబాబును హెచ్చరించాను అతనిలో ఎలాంటి మార్పు లేదని, అలాగే ఫామ్ ఆయిల్ రైతులకు సరిపడే కూలీలు, ట్రాక్టర్ /వాహనాలకు విపరీతమైన డిమాండ్ ఉండడం వలన అనేక ఇబ్బందులు ఎదుర్కొంటు పామాయిల్ గెలలను సి సి సెంటర్ కు తీసుకు వస్తున్న కూడా పామాయిల్ రవాణా కాంట్రాక్టు అనేక ఇబ్బందులు సృష్టిస్తుండడంతో టీజీఆయిల్ పెడ్ ఫామ్ ఆయిల్ రైతులు ఆర్థికంగా తీవ్రంగా నష్టపోతున్నారు. భవిష్యత్తులో రవాణా కాంట్రాక్టు పామ్ ఆయిల్ రైతుల పామాయిల్ గెలలను



రవాణాలో అవరోదాలు కల్పించినట్లు తమ దృష్టికి వస్తే అధికారులు, అనధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని టీజీ ఆయిల్ ఫెడ్ యాజమాన్యం హెచ్చరించింది. పామ్ ఆయిల్ రైతుల సంక్షేమమే ఆయిల్ ఫెడ్ ద్వేయంగా పనిచేస్తుందని పామాయిల్ గెలల రవాణా కాంట్రాక్టర్ విషయంలో ఎలాంటి వ్యక్తిగత కక్ష సాధింపు లేదా వివక్ష లేదని, కేవలం పామాయిల్ రైతుల నుండి అందిన ఫిర్యాదుల ఆధారంగా బీజీ ఆయిల్ ఫెడ్ నిబంధనల ప్రకారం తీసుకున్న చర్యలు పరిపాలన నిర్ణయం మాత్రమేనని అధికారులు స్పష్టం చేశారు. ఈ సమావేశం లో ఆయిల్ పెడ్ మేనేజర్ లు పి.తిరుమలేశ్వర్ రెడ్డి, జె సత్యనారాయణ, సంబంధిత టీజీ ఆయిల్ ఫెడ్ సిబ్బంది తదితరులు పాల్గోన్నారు.

## అన్నప్రసాద పథకానికి లక్ష విరాళం

**- దాతకు ఆలయ ఏఈఓ సత్కారం**



**శ్రీశైలం (ప్రశ్న న్యూస్)** శ్రీశైలం శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అన్నప్రసాద పథకానికి హైదరాబాద్‌కు చెందిన వెంకటేశ్వర రెడ్డి రూ.1,00,116 విరాళంగా అందజేశారు.

ఈ మొత్తాన్ని ఆలయ ఏఈఓ ఫణీంద్ర ప్రసాద్‌కు అందజేశారు. విరాళాన్ని స్వీకరించిన ఏఈఓ దాత వెంకటేశ్వర రెడ్డిని అభినందించి, ఆలయ మర్యాదలతో సత్కరించారు. అనంతరం దాతకు స్వామివారి ప్రసాదాలు, శేషవస్త్రాలు అందజేశారు. భక్తుల సహకారంతో అన్నప్రసాద పథకం నిరంతరం కొనసాగుతుండటంపై ఆలయ అధికారులు కృతజ్ఞతలు తెలిపారు. అన్నదాన కార్యక్రమానికి భక్తులు, దాతలు మరింతగా సహకరించాలని కోరారు.

# ఇంద్రకీలాద్రికి శాశ్వత రక్షణ

**- కొండచరియలు విరిగిన ప్రాంతంలో దేవాదాయ కమిషనర్ పరిశీలన**

**- దసరాకు ముందే ఘాట్‌రోడ్డుకు పటిష్ట భద్రత**

**- ఎన్ఐఆర్ఎంఎం నివేదిక ఆధారంగా రాక్ బోల్టింగ్.. షాట్‌క్రీటింగ్**

**- వర్షపు నీటితో కొండవాలు బలహీనపడకుండా ప్రత్యేక డ్రైనేజీ**



**విజయవాడ(ప్రశ్న న్యూస్)** భారీ వర్షాలతో ఇంద్రకీలాద్రి ఘాట్‌రోడ్డులో కొండచరియలు విరిగిపడిన ఘటన నేపథ్యంలో అధికారులు అప్రమత్తమయ్యారు. ఘటన జరిగిన ప్రాంతాన్ని దేవాదాయ శాఖ కమిషనర్ కె. రామచంద్ర మోహన్ శనివారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. కొండవాలు, రక్షణ గోడలు, కొండచరియలు విరిగిన ప్రాంతాన్ని నిశితంగా పరిశీలించి భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా శాశ్వత రక్షణ చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు సమీపిస్తున్న నేపథ్యంలో ఘాట్‌రోడ్డులో భక్తుల రాకపోకలకు ఎలాంటి ప్రమాదం తలెత్తకుండా అన్ని ముందస్తు చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. రక్షణ పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని సూచించారు.

**ఎన్ ఐ ఆర్ ఎం నివేదికే ఆధారం** ఇంద్రకీలాద్రి కొండ స్థిరత్వంపై బెంగళూరుకు చెందిన నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రాక్ మెకానిక్స్ శాస్త్రవేత్తలు గతంలో నిర్వహించిన అధ్యయనం, సమర్పించిన సాంకేతిక నివేదిక ఆధారంగా శాశ్వత రక్షణ చర్యలను చేపట్టాలని నిర్ణయించారు.

ఘటనాస్థలిలోనే నిపుణులతో కమిషనర్ ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. కొండ నిర్మాణం, వర్షపు నీటి ప్రవాహం, వదులైన రాళ్ల తొలగింపు, రాక్‌ఫాల్ నియంత్రణ తదితర అంశాలపై చర్చించారు. ఎన్ఐఆర్ఎం శాస్త్రవేత్త జైన్, దేవాదాయ శాఖ సాంకేతిక సలహాదారు సుబ్బారావు, చీఫ్ ఇంజినీర్ శేఖర్, ఆలయ ఈవో వి.కె. శీనా నాయక్ తదితరులతో కలిసి కమిషనర్ రక్షణ చర్యలను పరిశీలించారు.

**వదులైన రాళ్లకు చెక్** వర్షపు నీరు ఊరడంతో పట్టు కోల్పోయిన వదులైన రాళ్లను శాస్త్రీయ పద్ధతిలో తొలగించాలని అధికారులు నిర్ణయించారు. కొండవాలును మరింత పటిష్టం చేసేందుకు అవసరమైన ప్రాంతాల్లో రాక్ బోల్టింగ్, షాట్‌క్రీటింగ్ వంటి సాంకేతిక రక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు.

కొండపై నుంచి రాళ్లు రోడ్డుపైకి జారిపడకుండా గతంలో ఏర్పాటు చేసిన హైటెన్షెల్ ఐరన్ ఫెన్సింగ్ నెట్లను కూడా పరిశీలించారు. అవసరమైన ప్రాంతాల్లో కొత్త రక్షణ నెట్లను ఏర్పాటు చేయాలని ఆదేశించారు.

**నీటి ప్రవాహానికి ప్రత్యేక మార్గం** కొండపై నుంచి వచ్చే వర్షపు నీరు కొండచరియల్లోకి ఇంకిపోవడం వల్ల మట్టి, రాళ్లపై ఒత్తిడి పెరిగే అవకాశం ఉన్న నేపథ్యంలో ప్రత్యేక డ్రైనేజీ వ్యవస్థపై దృష్టి సారించారు.వర్షపు నీరు కొండలోకి ఇంకకుండా ప్రత్యేక డ్రైనేజీ చానళ్ల ద్వారా నేరుగా దిగువకు వెళ్లేలా చర్యలు చేపట్టాలని ఎన్ఐఆర్ఎం నిపుణుల సూచనల మేరకు అధికారులు ఆదేశించారు. నీటి ప్రవాహాన్ని నియంత్రించడం ద్వారా కొండవాలు స్థిరత్వాన్ని కాపాడేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

**దసరాకు ముందే పనులు పూర్తి** ఇంద్రకీలాద్రిపై దసరా శరన్నవరాత్రి ఉత్సవాలకు దేశం నలుమూలల నుంచి భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని కమిషనర్ స్పష్టం చేశారు.ఘాట్‌రోడ్డులోని ప్రతి కీలక ప్రాంతాన్ని పరిశీలించి అవసరమైన సాంకేతిక, ఇంజినీరింగ్ చర్యలను సమన్వయంతో చేపట్టాలని ఆదేశించారు. దసరా మహోత్సవాల నాటికి ఘాట్‌రోడ్డు సురక్షితంగా ఉండేలా పనులను వేగవంతం చేయాలని సూచించారు.

**తాత్కాలిక చర్యలకు స్వస్తి?** ఇటీవలి భారీ వర్షాల సమయంలో కొండచరియలు విరిగిపడిన ఘటన నేపథ్యంలో కేవలం తాత్కాలిక చర్యలకే పరిమితం కాకుండా శాశ్వత పరిష్కారాలపై అధికారులు దృష్టి సారించడం ప్రాధాన్యం సంతరించుకుంది.కమిషనర్ పరిశీలనలో ఎన్ ఐ ఆర్ ఎం శాస్త్రవేత్త జైన్, దేవాదాయ శాఖ సాంకేతిక సలహాదారు సుబ్బారావు, చీఫ్ ఇంజినీర్ శేఖర్, ఆలయ ఈవో వి.కె. శీనా నాయక్, ఇతర ఇంజినీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

## దసరాకు దుర్గమ్మ సన్నిధిలో భద్రతా కవచం

**- ఇంద్రకీలాద్రిపై సీపీ రాజశేఖరబాబు క్షేత్రస్థాయి పరిశీలన**

**- క్యూలైన్లు.. బారికేడ్లు.. మహామండపంలో వేచి ఉండే ఏర్పాట్లపై దృష్టి**



**విజయవాడ(ప్రశ్న న్యూస్)** దసరా శరన్నవరాత్రి మహోత్సవాలకు ఇంద్రకీలాద్రి ముస్తాబవుతోంది. లక్షలాది మంది భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో భద్రత, ట్రాఫిక్ నిర్వహణపై పోలీసు యంత్రాంగం ప్రత్యేక దృష్టి సారించింది. భక్తుల రద్దీ పెరిగే ప్రాంతాలు, క్యూలైన్లు, బారికేడింగ్, పూజా ప్రాంగణాలు, వేచి ఉండే ప్రదేశాలను విజయవాడ నగర పోలీస్ కమిషనర్ ఎస్.వి. రాజశేఖరబాబు శనివారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఆలయ ఈవో వి.కె. శీనా నాయక్‌తో కలిసి కొండపై, పరిసర ప్రాంతాల్లో పర్యటించిన సీపీ.. దసరా ఉత్సవాల సమయంలో భక్తుల రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చేపట్టాల్సిన ఏర్పాట్లపై అధికారులకు సూచనలు చేశారు.

**క్యూలైన్లపై ప్రత్యేక దృష్టి** ఇంద్రకీలాద్రిపై ఏర్పాటు చేస్తున్న క్యూలైన్ల మార్గాలను సీపీ పరిశీలించారు. భక్తుల రద్దీ అధికంగా ఉన్న సమయంలో క్యూలైన్లలో ఒత్తిడి పెరగకుండా తీసుకోవాల్సిన చర్యలపై అధికారులతో చర్చించారు.బారికేడింగ్ పటిష్టతను పరిశీలించి, అవసరమైన చోట్ల అదనపు భద్రతా ఏర్పాట్లు చేయాలని సూచించారు. వివిధ పూజలు నిర్వహించే ప్రదేశాల్లో భక్తుల రాకపోకలకు ఎలాంటి అంతరాయం కలగకుండా మార్గాలను రూపొందించాలని సూచించారు.

**మహామండపంలో వేచి ఉండే అవకాశం** దసరా సమయంలో భక్తుల రద్దీ ఒక్కసారిగా పెరిగే అవకాశం ఉండటంతో మహామండపంలోని ఖాళీ ప్రదేశాలను కూడా సీపీ పరిశీలించారు. రద్దీ తీవ్రత ఎక్కువైన సమయంలో భక్తులను అక్కడ కొంతసేపు వేచి ఉంచే అవకాశం ఉందా? అక్కడ అవసరమైన సదుపాయాలు ఎలా కల్పించాలి? అనే అంశాలను పరిశీలించారు.భక్తులను క్రమపద్ధతిలో తరలించేలా పోలీసు, దేవస్థానం సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

**24 గంటల నిఘా..** సామాన్య భక్తులు ప్రశాంత వాతావరణంలో అమ్మవారిని దర్శించుకునేలా భద్రతా ఏర్పాట్లు చేస్తున్నామని సీపీ రాజశేఖరబాబు తెలిపారు. పోలీసు, దేవస్థానం అధికారులు సమన్వయంతో పనిచేస్తున్నారని పేర్కొన్నారు.ఈసారి ఉత్సవాల్లో అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని విస్తృతంగా వినియోగించనున్నట్లు తెలిపారు. సీసీటీవీ కెమెరాలు, ఏఐ ఆధారిత నిఘా వ్యవస్థ ద్వారా భక్తుల రద్దీ, కదలికలను 24 గంటలూ పర్యవేక్షించనున్నట్లు వెల్లడించారు.రద్దీ పెరిగే ప్రాంతాలను ముందుగానే గుర్తించి అవసరమైన చర్యలు తీసుకునేలా సాంకేతిక వ్యవస్థను వినియోగించనున్నట్లు తెలిపారు.క్షేత్రస్థాయి పరిశీలనలో పశ్చిమ ఏసీపీ దుర్గారావు, వన్‌టౌన్ సీఐ గుణరామ్, దేవస్థాన ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ ఎల్. రమ, ఆలయ వైదిక కమిటీ సభ్యుడు వి. శ్రీధర్‌శర్మ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ జిల్లాలో ఎంఎస్ఎంఈ పార్కు

**- భూమి కేటాయింపునకు సహకరిస్తా: ఎంపీ కేశినేని చిన్ని**




**విజయవాడ(ప్రశ్న న్యూస్)** ఎన్టీఆర్ జిల్లాలో చిన్న, మధ్యతరహా పరిశ్రమలకు ఊతమిచ్చే దిశగా ఎంఎస్ఎంఈ పార్కు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని పారిశ్రామిక వర్గాల నుంచి వచ్చిన ప్రతిపాదనకు ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) సానుకూలంగా స్పందించారు. పార్కు ఏర్పాటుకు అవసరమైన భూమి కేటాయింపునకు తనవంతు సహకారం అందిస్తానని తెలిపారు. ఎంఎస్ఎంఈ రంగం విస్తరిస్తే స్థానికంగా ఉపాధి అవకాశాలు పెరగడంతో పాటు యువతకు కొత్త అవకాశాలు అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు.ఏపీ చాంబర్స్ ఆధ్వర్యంలో విజయవాడలో నిర్వహించిన వార్షిక సర్వసభ్య సమావేశానికి ఎంపీ కేశినేని చిన్ని ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. చాంబర్ సభ్యులు, అనుబంధ సంఘాల ప్రతినిధులు, పారిశ్రామికవేత్తలు, వివిధ రంగాల ప్రతినిధులు సమావేశంలో పాల్గొన్నారు.పరిశ్రమలకు అనుకూల వాతావరణం అవసరంరాష్ట్రంలో పారిశ్రామిక, వాణిజ్య రంగాల అభివృద్ధికి ఏపీ చాంబర్స్ అందిస్తున్న సేవలు, చురుకైన పాత్ర అభినందనీయమని ఎంపీ పేర్కొన్నారు

## జీ9 బొగ్గుని ఏపీ, కర్ణాటక రాష్ట్రాలకు తరలిస్తున్న సీఎం రేవంత్


**హైదరాబాద్** సీఎం రేవంత్ రెడ్డి జీ9 బొగ్గుని ఏపీ, కర్ణాటక రాష్ట్రాలకు తరలిస్తున్నారు. నేను మాట్లాడేది అబద్ధమైతే.. నిరూపించమని రుజువు చేయాలని సవాల్ చేస్తున్నానని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి అన్నారు.

ఉత్పత్తి అవుతున్న బొగ్గుని రికార్డుల్లో చూపించకుండా దొంగతనంగా అమ్ముకుంటున్నారు. సీఎం ఆడుతున్న డ్రామాల వల్లే.. తెలంగాణలో విద్యుత్ ఉత్పత్తి తగ్గిపోయిందని అన్నారు.బొగ్గు గ్రేడ్ తక్కువగా ఉండటం వల్ల ప్లాంట్ నడవదు అనేది శుద్ధ అబద్ధం. 6 నుంచి 15 వరకు ఏ గ్రేడ్ బొగ్గు వచ్చినా.. అద్భుతంగా విద్యుత్ను ఉత్పత్తి చేసే సామర్థ్యం ఈ రాష్ట్రంలోని అన్ని ప్లాంట్లకు ఉంది. ఉత్పత్తిలో హెచ్చుతగ్గులు ఉండొచ్చేమో గానీ.. ప్లాంట్ నడవదు అనే సమస్య ఉండదు. ప్రజలను పక్కదారి పట్టించేందుకే.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అబద్ధాలు మాట్లాడుతున్నారు. సింగరేణిలో జీ9 బొగ్గు లేదని రేవంత్ రెడ్డి చెప్పిన మాట పచ్చి అబద్ధం. ఈరోజు కూడా 13 గనుల్లో జీ9 బొగ్గు ఉత్పత్తి జరుగుతోందని అన్నారు.కానీ.. 40 లక్షల మెట్రిక్ టన్నుల బొగ్గుని రికార్డుల్లో చూపించకుండా దొంగతనంగా అమ్ముకున్నారు కాంగ్రెస్సోళ్లు. జీ9 బొగ్గును గురువు చంద్రబాబు, ఫ్రెండ్ శివకుమార్లకు సప్లై చేస్తూ.. ఇక్కడ నాసిరకం బొగ్గు ఇస్తున్నారు సీఎం అని అన్నారు.

## వొట్టిగెడ్డకు వరద ముప్పు తప్పింది

**- 48 గంటలుగా వానల బీభత్సం.. పోటెత్తిన వరద**

**- స్పిల్‌వే గేట్లు ఎత్తి అదనపు నీటి విడుదల.. కాజ్‌వేపై మళ్లీ రాకపోకలు**



**పార్వతీపురం(ప్రశ్న న్యూస్)** ఒకవైపు ఎడతెరిపిలేని వర్షం.. మరోవైపు కొండలు, వాగులు, క్యాచ్‌మెంట్ ప్రాంతాల నుంచి ఉవ్వెత్తున వచ్చిపడుతున్న వరద.. దీంతో వొట్టిగెడ్డ రిజర్వాయర్‌పై ఒక్కసారిగా ఒత్తిడి పెరిగింది. నీటిమట్టం ప్రమాదకర స్థాయికి చేరువవుతుండటంతో అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. పరిస్థితి చేయిదాటకముందే ముందస్తు చర్యలు చేపట్టింది. 48 గంటలపాటు సాగిన నిరంతర పర్యవేక్షణ, సమన్వయంతో చివరకు వొట్టిగెడ్డకు పొంచి ఉన్న ముప్పు తప్పింది. అదనపు వరద నీటిని సురక్షితంగా దిగువకు విడుదల చేయడంతో జలాశయం ప్రస్తుతం సురక్షిత స్థాయికి చేరింది.భారీ వర్షాలు పార్వతీపురం మన్యం జిల్లాను అతలాకుతలం చేశాయి. ఎగువ ప్రాంతాల్లో కురిసిన వర్షాలకు క్యాచ్‌మెంట్ ప్రాంతాల నుంచి భారీగా వరద నీరు వొట్టిగెడ్డ రిజర్వాయర్‌లోకి చేరింది. గంటగంటకూ నీటిమట్టం పెరుగుతుండటంతో అధికారులు పరిస్థితిని అత్యంత జాగ్రత్తగా పరిశీలించారు. జలాశయం పరిసర ప్రాంతాల ప్రజల భద్రత, దిగువ ప్రాంతాల్లో వరద ప్రభావం వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుని చర్యలకు ఉపక్రమించారు.

**కలెక్టర్ కదిలారు యంత్రాంగం పరుగులు** పరిస్థితి తీవ్రతను గుర్తించిన జిల్లా కలెక్టర్ డా. ఎన్. ప్రభాకర రెడ్డి వెంటనే అధికారులను అప్రమత్తం చేశారు. క్షేత్రస్థాయిలో ఉన్న అధికారులు, ఇంజినీరింగ్ సిబ్బందితో నిరంతరం సంప్రదింపులు జరిపారు. టెలిఫోన్, జూమ్ కాన్ఫరెన్సుల ద్వారా పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షించారు.వరద ఉధృతి తగ్గడంతో ఇప్పుడు యంత్రాంగం తదుపరి పరిస్థితులపై దృష్టి సారించింది. వర్షాలు పూర్తిగా తగ్గే వరకు జలాశయం, కాజ్‌వే, దిగువ ప్రాంతాలపై పర్యవేక్షణ కొనసాగించనున్నట్లు అధికారులు స్పష్టం చేస్తున్నారు.

## ఐఎంఏ గజ్వేల్ అధ్యక్షుడు డాక్టర్ నాగమున్నయ్యకు ఘన సన్మానం

**- ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన నూతన అధ్యక్షుడు**



**గజ్వేల్( ప్రశ్న న్యూస్ )** గజ్వేల్ ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) అధ్యక్షుడిగా ఇటీవల ఏకగ్రీవంగా ఎన్నికైన ప్రముఖ వైద్యులు డాక్టర్ నాగమున్నయ్య శనివారం ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ యాదవరెడ్డి డాక్టర్ నాగమున్నయ్యకు శుభాకాంక్షలు తెలిపి శాలువాతో ఘనంగా సన్మానించారు. గజ్వేల్ ప్రాంతంలో వైద్య సేవలను మరింత బలోపేతం చేయడంతో పాటు, స్థానిక వైద్యుల సమస్యల పరిష్కారానికి, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఐఎంఏ తరఫున కృషి చేయాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో విజయ్ భాస్కర్‌తో పాటు ఐఎంఏ వైద్యుల బృందం తదితరులు పాల్గొన్నారు.

# పల్లెటూరు పలకరింపు..

# పట్నం వొస్తే కరువాయె

- ఉపాధి కోసం ఊరు వదిలితే.. పట్నం నాలుగు గోడల మధ్యే జీవితాలు
- పల్లెలో పేదరికం ఉన్నా.. పలకరించే మనుషుల కొదవ లేదు
- పట్నంలో సౌకర్యాలు పెరిగినా.. ఒంటరితనం మాత్రం వెంటాడుతోంది
- పక్కింట్లో ఎవరు ఉన్నారో తెలియని నగర జీవితం
- డబ్బు పెరిగింది.. కానీ మానవ సంబంధాలు తగ్గుతున్నాయా.?
- పల్లెలో కష్టం అందరిదీ.. నగరంలో కష్టం ఎవరిదో వారిదే
- అభివృద్ధి భవనాల్లోనే కాదు.. మనుషుల మధ్య బంధాల్లోనూ కనిపించాలి
- ఊరిని వదిలొచ్చినా.. పల్లె ఆప్యాయతను మాత్రం వదులుకోవద్దు
- పల్లె అందాలు వదిలేసి.. పట్నంలో ఒంటరి బతుకులు
- ఊర్లో బతుకు కష్టం అయిన... పలకరించే మనుషులు ఉంటారు
- నగరంలో సౌకర్యాలు ఎన్నున్నా.. పక్కనే మనిషి కనిపించడమే కష్టం



( ప్రజాప్రశ్న ప్రత్యేక కథనం- మేడ్చల్ ప్రతినిధి చిన్న)

ఉదయం లేవగానే కోడి కూత.. ఇంటి ముందు ముగ్గు.. పక్కింటి అత్తమ్మ పలకరింపు.. వీధిలో కనిపిస్తే "ఎలా ఉన్నావు.?" అని అడిగే మనుషులు.. ఎవరి ఇంట్లో ఏ కష్టం వచ్చినా "మేమున్నాం" అంటూ తోడుగా నిలిచే ఆప్యాయత

### ఇదే పల్లె జీవితం..

అక్కడ ఆస్తులు తక్కువైనా ఆప్యాయతలు ఎక్కువ. సంపాదన తక్కువైనా సంతృప్తిగా బతికే పరిస్థితి ఉండేది. పక్కింటి వాళ్లు కుటుంబ సభ్యుల్లా ఉండేవారు. ఇంట్లో వంట చేసినా పక్కింటికి పంపడం, పండుగ వచ్చినా అందరూ కలిసి జరుపుకోవడం, ఎవరికైనా కష్టం వస్తే ఊరంతా అండగా నిలవడం, పల్లె జీవనంలో భాగమే.కానీ పరిస్థితులు మారాయి.

### ఉద్యోగం కోసం... ఉపాధి కోసం నగరాల బాట

చదువు, ఉద్యోగం, వ్యాపారం, పిల్లల భవిష్యత్తు ఇలా ఎన్నో కారణాలతో గ్రామాలను వదిలి వేలాది కుటుంబాలు నగరాల బాట పడుతున్నాయి.నిన్నటి వరకు పొలంలో పనిచేసిన చేతులు నేడు అపార్ట్‌మెంట్‌లలో, కార్యాలయాల్లో, దుకాణాల్లో, నిర్మాణ రంగంలో జీవనం సాగిస్తున్నాయి.సొంత ఊరిని వదిలి నగరానికి వస్తే మంచి ఆదాయం వస్తుందని ఆశిస్తారు. కానీ ఆదాయం పెరిగినంత మాత్రాన జీవితం సంతోషంగా మారడం లేదు.

### నాలుగు గోడల మధ్య నాలుగు జీవితాలు..

నగరంలో ఒకే అపార్ట్‌మెంట్‌లో వందల కుటుంబాలు ఉంటాయి. కానీ ఒకరికి మరొకరు తెలియని పరిస్థితి.ఎదురింట్లో ఎవరు ఉంటున్నారు.? వారి పేరేంటి.? వారి కుటుంబ పరిస్థితి ఏంటి.? అనే విషయం కూడా తెలియని పరిస్థితి.ఉదయం ఉద్యోగానికి పరుగులు, సాయంత్రం ఇంటికి చేరేసరికి అలసట, వారాంతంలో ఇంటి పనులు, పిల్లల బాధ్యతలు ఇలా రోజులు గడిచిపోతున్నాయి.

### మనుషుల మధ్య నివసిస్తున్నా.. మనిషి మాత్రం ఒంటరిగా మారుతున్నాడు

ఊరికి వెళ్లాలంటే పాత బంధాలు దూరం.. నగరంలో ఉంటే కొత్త బంధాలు ఏర్పడవు,సొంత ఊరికి తిరిగి వెళ్లాలంటే అక్కడ ఉపాధి అవకాశాలు తక్కువ. పిల్లల చదువులు, ఉద్యోగం, కుటుంబ అవసరాలు అడ్డుగా నిలుస్తాయి.ఇక్కడ నగరంలో ఉండాలంటే అద్దెలు, ప్రయాణ ఖర్చులు, విద్యా ఖర్చులు, రోజువారీ జీవన వ్యయం భారంగా మారుతుంది. ఫలితంగా ఊరికి వెళ్లలేక, పట్నంలో పూర్తిగా ఇమడలేక మధ్యలోనే ఒక తరం చిక్కుకుపోయింది.

### పల్లె బతుకులో ఉన్నది.. పట్నంలో కనిపించనిది

పల్లెలో డబ్బు లేకపోయినా ఒకరి ఇంట్లో ఒకరు భోజనం చేసేవారు.నగరంలో మాత్రం డబ్బు ఉన్నా సమయం ఉండదు. పల్లెలో అనారోగ్యం వస్తే పక్కింటి వారు ఆసుపత్రికి తీసుకెళ్లేవారు.నగరంలో పక్కింటి వ్యక్తి అనారోగ్యంతో ఉన్నాడన్న విషయం కూడా కొన్నిసార్లు ఆలస్యంగానే తెలుస్తుంది.పల్లెలో సమస్య వ్యక్తిగతమైనా పరిష్కారం సామూహికం. నగరంలో సమస్యసామూహికమైనా ప్రతిఒక్కరూ తమ తమ గదుల్లోనే మిగిలిపోతున్నారు .

### అభివృద్ధి అంటే భవనాలు మాత్రమేనా..

ఎత్తైన భవనాలు, విశాలమైన రోడ్లు, మెరుగైన సౌకర్యాలు ఇవన్నీ నగర అభివృద్ధికి గుర్తులే.కానీ మనిషి పక్కన మనిషి నిలబడే సంస్కృతి తగ్గిపోతే ఆ అభివృద్ధి ఎంత వరకు సంపూర్ణం.?పల్లెను వదిలి నగరానికి వచ్చిన మనిషికి కావాల్సింది కేవలం ఉద్యోగం, జీతం, ఇల్లు మాత్రమే కాదు. ఒక పలకరింపు కావాలి, ఒక ఆప్యాయత కావాలి, కష్టంలో "నేనున్నాను" అనే ఒక్క మాట కావాలి.

### తిరిగి వస్తుందా ఆ పల్లె ఆప్యాయత..

గ్రామాలను ఆధునికంగా అభివృద్ధి చేస్తూనే అక్కడ ఉపాధి అవకాశాలు పెంచితే, విద్య, వైద్యం, రవాణా వంటి సౌకర్యాలు మెరుగుపడితే ఉపాధి కోసం తప్పనిసరిగా వలస వెళ్లాల్సిన పరిస్థితి కొంతైనా తగ్గే అవకాశం ఉంటుంది.అదే సమయంలో నగరాల్లోనూ అపార్ట్‌మెంట్‌లు, కాలనీలు కేవలం నివాస ప్రాంతాలుగా కాకుండా మానవ సంబంధాలు పెంచుకునే సమాజాలుగా మారాల్సిన అవసరం ఉంది. ఎందుకంటేపల్లెను వదిలి పట్నానికి వచ్చాంకానీ పల్లెలో ఉన్న మనసులను మాత్రం వదిలేయకూడదు, డబ్బు సంపాదించడానికి నగరం అవసరం కావచ్చు కానీ మనిషిగా బతకడానికి మాత్రం మనుషులే అవసరం.

# కుళాయిలో నీరా.. బురదా

## కొండపల్లిలో తాగునీటి కష్టాలు

- పాలకుల నిర్లక్ష్యంపై ప్రజల ఆగ్రహం
- లక్ష జనాభాకు ఇదేనా రక్షిత మంచినీరు.?
- ఫిల్టర్‌బెడ్ పనిచేస్తోందా.? నీటి నాణ్యతను పరీక్షిస్తున్నారా.?
- కొత్త పైపులైన్లు సరే, పాత నీటి సమస్యకు పరిష్కారమెప్పుడు.?

**కొండపల్లి(ప్రశ్న న్యూస్)** కుళాయి తిప్పితే గుక్కెడు మంచినీరు రావాలి.. కానీ కొండపల్లిలో కొన్ని ప్రాంతాల్లో కుళాయిల నుంచి వస్తున్న నీటిని చూసి ప్రజలు బెంబేలెత్తుతున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నీటిలో బురద, మట్టి కనిపిస్తోందని, రంగు మారిన నీరు వస్తోందని చెబుతున్నారు. ఇది తాగునీరా.? లేక మురుగునీటా.? అంటూ మున్సిపల్ పాలకవర్గం, అధికారులను నిలదీస్తున్నారు. దాదాపు లక్ష జనాభా ఉన్న పట్టణంలో ప్రజలకు స్వచ్ఛమైన రక్షిత తాగునీరు అందించలేని పరిస్థితి ఎందుకొచ్చిందని ప్రశ్నిస్తున్నారు.ఒకవైపు అభివృద్ధి పనులు, కొత్త పైపులైన్ల నిర్మాణం అంటూ ప్రచారం జరుగుతుండగా మరోవైపు ప్రజలు తాగునీటి కోసం ఇబ్బందులు పడటం ఏమిటని నిలదీస్తున్నారు. కొత్త పైపులైన్లు ఎన్ని వేసినా.. కుళాయిలోకి వచ్చేది బురద నీరైతే ఆ అభివృద్ధి ఎవరి కోసం? అని ప్రశ్నిస్తున్నారు.

### ఫిల్టర్‌బెడ్ ఉందా.. పనిచేస్తోందా.?

కొండపల్లి పట్టణానికి తాగునీటి సరఫరాలో కీలకమైన ఇబ్రహీంపట్నం ఫిల్టర్‌బెడ్ పనితీరుపై ప్రజల్లో అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. నీటి శుద్ధి ప్రక్రియ సక్రమంగా జరుగుతోందా.? ఫిల్టర్ల నిర్వహణ ఎలా ఉంది.? క్లోరినేషన్ నిబంధనల ప్రకారం జరుగుతోందా.? నీటి నాణ్యతను క్రమం తప్పకుండా పరీక్షిస్తున్నారా.? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఫిల్టర్‌బెడ్ పనితీరుపై అధికారులు బహిరంగంగా వివరాలు వెల్లడించాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు. తాగునీటిలో బురద కనిపిస్తోందని ఫిర్యాదులు వస్తున్నప్పుడు సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి కారణాలను వెల్లడించాల్సిన అవసరం ఉందంటున్నారు.

### నీటి పరీక్షల నివేదికలేవీ.?

ప్రజలకు సరఫరా చేస్తున్న నీటి నాణ్యతపై నిరంతరం పరీక్షలు నిర్వహించాల్సి ఉంది. నీటి నమూనాలు ఎక్కడ సేకరిస్తున్నారు.? ఎక్కడ పరీక్షిస్తున్నారు.? ఫలితాలు ఏమిటి.? అన్నది ప్రజలకు తెలియాలని స్థానికులు కోరుతున్నారు.ముఖ్యంగా వర్షాకాలంలో పైపులైన్ లీకేజీలు, మురుగునీటి కాలువల సమీపంలో ఉన్న సరఫరా లైన్లు, నిల్వ ట్యాంకుల నిర్వహణ వంటి అంశాలను అధికారులు తనిఖీ చేయాలని డిమాండ్ చేస్తున్నారు.నీరు సురక్షితమని అధికారులు చెబితే, పరీక్షల నివేదికలు ఎందుకు బయటపెట్టరు.? అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

### కొత్త పైపులైన్లు.. పాత సమస్యలే

పట్టణంలో కొత్త పైపులైన్ల నిర్మాణం జరుగుతోందని అధికారులు, పాలకులు చెబుతున్నప్పటికీ ప్రస్తుతం ఉన్న నీటి సరఫరా వ్యవస్థను ముందుగా సరిచేయాలని ప్రజలు కోరుతున్నారు. ఇళ్లకు వచ్చే నీటిని వినియోగించడానికి ముందు వడకట్టుకోవడం, మరిగించుకోవడం తప్ప మరో మార్గం లేకుండా పోతోందని కొందరు వాపోతున్నారు. నీటిని కొనుగోలు చేయలేని పేద, మధ్యతరగతి కుటుంబాలపై ఈ పరిస్థితి అదనపు ఆర్థిక భారాన్ని మోపుతోందని అంటున్నారు. పైపులైన్ మారుస్తున్నారా.? నీటి నాణ్యత మారుతుందా.? అనేదే ఇప్పుడు కొండపల్లి ప్రజల ప్రశ్న.

### నాడు ఆందోళనలు.. నేడు మౌనం.?

గతంలో తాగునీటి సమస్యలపై పలువురు రాజకీయ నాయకులు, ప్రజాప్రతినిధులు స్పందించిన విషయాన్ని స్థానికులు గుర్తుచేస్తున్నారు. ఫిల్టర్‌బెడ్ ప్రాంతాలను సందర్శించి సమస్యలపై గళమెత్తిన నాయకులు ఇప్పుడు అధికారంలో ఉన్నారని మరి అదే సమస్యపై ప్రస్తుతం ఎందుకు మౌనం వహిస్తున్నారని ప్రశ్నిస్తున్నారు.అధికారంలో ఉన్నవారు గతంలో చేసిన హామీలను గుర్తుచేసుకుని సమస్య పరిష్కారానికి చొరవ చూపాలని డిమాండ్ చేస్తున్నారు.

### ఎన్నికల హడావుడి, ప్రజా సమస్యలు గాలికేనా.?

స్థానిక సంస్థల ఎన్నికల వాతావరణం నెలకొంటున్న నేపథ్యంలో రాజకీయ కార్యక్రమాలు, అభివృద్ధి పనులపై దృష్టి పెరగడం సహజమే అయిన ప్రజల ప్రాథమిక సమస్యలు మాత్రం పక్కకు పోకూడదని స్థానికులు అంటున్నారు.ఓట్లు అడిగే ముందు ప్రజల కుళాయిలోకి ఏ నీరు వస్తోందో చూడాలని కోరుతున్నారు.తాగునీరు, పారిశుధ్యం, డ్రైనేజీ వంటి అంశాలు ఎన్నికల సమయంలో మాత్రమే గుర్తొచ్చే సమస్యలు కాదని రోజూ ప్రజల జీవితాలను ప్రభావితం చేసే అంశాలని చెబుతున్నారు.

### 'నాకెంత.. నీకెంత' చర్చలెందుకు.?

మున్సిపాలిటీలో చేపడుతున్న అభివృద్ధి పనులు, బిల్లుల చెల్లింపులపై స్థానికంగా పలు ఆరోపణలు, అనుమానాలు వ్యక్తమవుతున్నాయని ప్రజలు చెబుతున్నారు. పనుల నాణ్యత, ఖర్చులు, బిల్లుల చెల్లింపులపై పారదర్శకత ఉండాలని కోరుతున్నారు.ప్రజలకు నీరు ఇవ్వాల్సిన వ్యవస్థలోనే అవకతవకలు జరిగాయన్న అనుమానాలు ఉంటే.. వాటిని నివృత్తి చేయాల్సిన బాధ్యత అధికారులదేనని అంటున్నారు. అవసరమైతే పనులు, బిల్లులు, నీటి సరఫరా వ్యవస్థపై సమగ్ర తనిఖీ చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు.

### బురద నీరు.. ఆరోగ్య భయం

నీటి నాణ్యతపై అనుమానాలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో ప్రజల్లో ఆరోగ్య భయం నెలకొంది. ముఖ్యంగా పిల్లలు, వృద్ధులు, అనారోగ్యంతో ఉన్నవారు కలుషిత నీటికి గురికాకుండా అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. అయితే స్థానికంగా చెబుతున్న ఆరోగ్య సమస్యలకు తాగునీటి నాణ్యతే కారణమని నిర్ధారించాలంటే నీటి నమూనాలతోపాటు వైద్యపరమైన ఆధారాలు అవసరం. అందుకే అధికారులు నీటి నాణ్యత పరీక్షలు నిర్వహించి ఫలితాలను ప్రజల ముందుంచాలని స్థానికులు కోరుతున్నారు.

### కమిషనర్.. చైర్మన్ సమాధానం చెప్పాలి

కొండపల్లిలో తాగునీటి సమస్యపై మున్సిపల్ కమిషనర్, చైర్మన్ వెంటనే స్పందించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. సమస్య ఉన్న ప్రాంతాల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించి నీటి నమూనాలు సేకరించి ఫిల్టర్‌బెడ్, నీటి నిల్వ కేంద్రాలు, సరఫరా పైపులైన్లను పరిశీలించాలని కోరుతున్నారు.నీటి నాణ్యతలో లోపం ఉన్నట్లు తేలితే వెంటనే ప్రత్యామ్నాయ శుద్ధి నీటిని అందించాలని లోపాలను సరిచేసి శాశ్వత పరిష్కారం చూపాలని డిమాండ్ చేస్తున్నారు.



# సీఈసీ రాజీనామా చేయాల్సిందే

## - ఈసీ ప్రెస్ నోట్‌పై కాంగ్రెస్ ఫైర్

**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** భారత ఎన్నికల సంఘం తీరుపై కాంగ్రెస్ పార్టీ తీవ్ర స్థాయిలో విరుచుకుపడింది. ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని, ఆయనపై విచారణ జరపాలని డిమాండ్ చేసింది. ఓటర్ల జాబితా సవరణ పేరుతో దేశవ్యాప్తంగా కోట్లాది మంది ఓటర్ల పేర్లను తొలగించే భారీ కుట్ర జరుగుతోందని ఆరోపించింది. ఈ సవరణ ప్రక్రియను తక్షణమే నిలిపివేయాలని కాంగ్రెస్ పార్టీ శనివారం గట్టిగా పట్టుబట్టింది. ఎన్నికల సంఘంలో అంతర్గత విభేదాలు ఉన్నాయంటూ మీడియాలో వచ్చిన కథనాల నేపథ్యంలో, ఈసీఐ నేడు ఓ ప్రెస్ నోట్ విడుదల చేసింది. ఈ వివరణ కాంగ్రెస్ ఆగ్రహాన్ని మరింత పెంచింది. ఈసీఐ ఇప్పుడు ఆత్మరక్షణలో పడిందని కాంగ్రెస్ సీనియర్ నేత, ఎంపీ జైరాం రమేశ్ విమర్శించారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్' వేదికగా వరుస పోస్టులతో ఈసీఐని, సీఈసీని లక్ష్యంగా చేసుకుని పలు ప్రశ్నలు సంధించారు."మీడియా కథనాల్లో వచ్చిన ఆరోపణలను ఈసీఐ తన ప్రెస్ నోట్‌లో ఎక్కడా నేరుగా ఖండించలేదు. వాటి తీవ్రతను తగ్గించే ప్రయత్నం మాత్రమే చేసింది. గోవా విషయంలో తప్పు చేసి దొరికిపోయాక, తొలగించిన 97 మందిలో 81 మంది పేర్లను తిరిగి చేర్చామని సిగ్గులేకుండా చెబుతోంది. అంటే, మొదట ఓటర్ల హక్కును కాలరాసి, దొరికిపోయాక మళ్లీ వారి పేర్లను చేర్చుతున్నామని చెప్పడం ఎంతవరకు సమంజసం?" అని జైరాం రమేశ్ ప్రశ్నించారు. ఢిల్లీ, మహారాష్ట్రల్లో ఓటరు నమోదు గడువును పొడిగించిన ఈసీఐ కర్ణాటక, తెలంగాణ, బిహార్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల్లో అన్యాయంగా ఓటు హక్కు కోల్పోయిన వారి పరిస్థితి ఏంటని నిలదీశారు. కేవలం ఒక వ్యక్తి అవినీతి వల్ల ఓటు హక్కు కోల్పోయిన ఈ రాష్ట్రాల ప్రజలకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత ఈసీఐకి లేదా అని ఆయన అన్నారు.సాంకేతిక సమస్యలను పరిష్కరించేందుకు ఐఐటీ/ట్రిపుల్ ఐటీ నిపుణులతో ఈసీనెట్ పోర్టల్‌ను సమీక్షిస్తామని చెప్పడం, సమస్య ఉందని అంగీకరించడమేనని జైరాం రమేశ్ పేర్కొన్నారు. సీఈసీ ఏకపక్ష నిర్ణయాలు, ప్రతిపక్షాలపై ద్వేషం, అధికార పార్టీకి అనుకూలంగా వ్యవహరించడం, ముఖ్యంగా యువ ఓటర్లను (జెన్ జి) లక్ష్యంగా చేసుకోవడం వంటి అంశాలు ఆయన అవినీతిని బయటపెట్టాయని ఆరోపించారు. ఫారం 6లో పార్లమెంటు ఆమోదం లేకుండా మార్పులు చేసి, యువత ఓటు నమోదు చేసుకోకుండా అడ్డంకులు సృష్టిస్తున్నారని మండిపడ్డారు. సీఈసీ బ్యూరోక్రసీ ముసుగులో దాక్కోవాలని చూస్తున్నారని, కానీ ఆయన బండారం బట్టబయలైందని జైరాం రమేశ్ అన్నారు. దేశమంతా ఆయనను జవాబుదారీ చేయాలని చూస్తోందని, ఈ నేపథ్యంలో సీఈసీ రాజీనామా లేదా ఆయనపై విచారణ జరపడం మినహా మరో మార్గం లేదని స్పష్టం చేశారు.

# ఈఎంఐ పద్ధతిలో లంచం

## - ఏసీబీకి చిక్కిన మహిళా సీడీపీవో

## - రూ.63 వేల లంచం తీసుకుంటూ రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడిన పద్మ



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** అంగన్‌వాడీ కేంద్రాల తనిఖీలను అడ్డుపెట్టుకుని లంచం వసూలు చేస్తున్న మహిళా చైల్డ్ డెవలప్‌మెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ (సీడీపీవో) ఏసీబీకి చిక్కారు. జగిత్యాల జిల్లా మెట్‌పల్లిలో సీడీపీవోగా పనిచేస్తున్న దరోజు పద్మ రూ.63 వేల లంచం తీసుకుంటూ కరీంనగర్ ఏసీబీ అధికారులకు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడ్డారు.అధికారుల వివరాల ప్రకారం మెట్‌పల్లి పట్టణ పరిధిలోని 21 అంగన్‌వాడీ కేంద్రాలను తనిఖీ చేసే సమయంలో రికార్డుల్లో వ్యతిరేక రిమార్కులు నమోదు చేయకుండా ఉండేందుకు సీడీపీవో పద్మ లంచం డిమాండ్ చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఒక్కో అంగన్‌వాడీ కేంద్రం నుంచి నెలకు రూ.1,000 చొప్పున వసూలు చేయాలని, మూడు నెలలకు సంబంధించిన మొత్తాన్ని కలిపి రూ.63,000 ఇవ్వాలని ఆమె షరతు పెట్టినట్లు ఏసీబీకి ఫిర్యాదు అందింది.లంచాన్ని ఒకేసారి కాకుండా ఈఎంఐ పద్ధతిలో వసూలు చేసేందుకు ప్రయత్నించారనే ఆరోపణలు ప్రస్తుతం చర్చనీయాంశంగా మారాయి. అధికారుల తనిఖీల సమయంలో రికార్డుల్లో ఎలాంటి ప్రతికూల వ్యాఖ్యలు రాయకుండా ఉండేందుకు ఈ మొత్తాన్ని చెల్లించాలని ఒత్తిడి చేసినట్లు ఫిర్యాదులో పేర్కొన్నట్లు సమాచారం.ఫిర్యాదు అందుకున్న కరీంనగర్ ఏసీబీ అధికారులు పక్కా ప్రణాళికతో రంగంలోకి దిగారు. లంచం తీసుకునేందుకు అంగీకరించిన పద్మను కార్యాలయం వెలుపల రూ.63 వేల నగదును స్వీకరిస్తుండగా ఏసీబీ అధికారులు పట్టుకున్నట్లు తెలిపారు. అనంతరం ఆమెను అదుపులోకి తీసుకుని సంబంధిత ఆధారాలను స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు.అవినీతి నిరోధక చట్టం కింద కేసు నమోదు చేసి తదుపరి చర్యలు చేపట్టినట్లు ఏసీబీ అధికారులు తెలిపారు. నిందితురాలిని కరీంనగర్‌లోని ఏసీబీ ప్రత్యేక న్యాయస్థానంలో హాజరుపరచనున్నట్లు వెల్లడించారు. అంగన్‌వాడీ కేంద్రాల పర్యవేక్షణ బాధ్యతలు నిర్వహించాల్సిన అధికారి లంచం కేసులో పట్టుబడటం జగిత్యాల జిల్లాలో చర్చనీయాంశంగా మారింది.

# పాకిస్థాన్‌లో ఆత్మాహుతి దాడి

## - 11 మంది మృతి, 30 మందికి గాయాలు



**ఇస్లామాబాద్ (ప్రశ్న న్యూస్)** పాకిస్థాన్‌లో ఉగ్రవాదులు మరోసారి మారణహోమం సృష్టించారు. వాయవ్య పాకిస్థాన్‌లోని ఖైబర్ పఖ్తుంఖ్వా ప్రావిన్స్‌లో శనివారం చోటుచేసుకున్న ఆత్మాహుతి దాడిలో కనీసం 11 మంది ప్రాణాలు కోల్పోగా, మరో 30 మంది తీవ్రంగా గాయపడ్డారు. క్షతగాత్రుల్లో కొందరి పరిస్థితి విషమంగా ఉండటంతో మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు వెల్లడించారు. డేరా ఇస్మాయిల్ ఖాన్ జిల్లాలోని ఒక రహదారి పక్కన ఉన్న పోలీసు చెక్‌పోస్ట్‌ను లక్ష్యంగా చేసుకుని ఈ దాడి జరిగింది. పేలుడు పదార్థాలతో నింపిన వాహనంతో వచ్చిన ఆత్మాహుతి బాంబర్, చెక్‌పోస్ట్ సమీపంలోకి రాగానే తనను తాను పేల్చుకున్నాడు. ఈ పేలుడు ధాటికి ఆ ప్రాంతం ఒక్కసారిగా దద్దరిల్లింది. ఈ ఘటనలో భారీ స్థాయిలో ప్రాణ, ఆస్తి నష్టం సంభవించింది. ఈ ఘాతుకానికి తమదే బాధ్యతని పాకిస్థానీ తాలిబన్‌గా పిలిచే తెహ్రీక్-ఇ-తాలిబన్ పాకిస్థాన్ (టీటీపీ) ప్రకటించింది. ఇటీవలి కాలంలో పాకిస్థాన్‌లో ఉగ్రవాద కార్యకలాపాలు గణనీయంగా పెరిగాయి. ప్రధానంగా టీటీపీ, బలూచిస్థాన్ లిబరేషన్ ఆర్మీ (బీఎల్ఏ) వంటి వేర్పాటువాద సంస్థలు వరుస దాడులకు పాల్పడుతున్నాయి. ఈ తాజా ఘటనతో దేశంలోని భద్రతా వ్యవస్థలోని లోపాలపై మరోసారి తీవ్ర ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.no : 12-13-1282, Flat No : 407, Mehtab Arcade, Tarnaka Main Road, Opp.Ganesh Temple, Secunderabad - 500017, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588